ఆదివారం
గత వారంలోజుల పై విశ్లేషణ

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-12-2022 శుక్రవారం సంపుటి : 28 సంచిక : 316, పేజీలు : 10+4 వెల : 6.50



తెలంగాణలో వంటగది,
మహారాష్ట్రలో బెడ్‌రూమ్
'ఎన్ఐఏకి వ్యతిరేకంగా
మిలిటెంట్ పోరాటాలు'
3లో


## బిఆర్ఎస్ తొలి అజెండా

# రైతు పోరాటాలే

### భావ సారూప్య పార్టీలతో త్వరలోనే కీలక భేటీ

### ఢిల్లీలోనే సమావేశానికి ఏర్పాట్లు

### రెండో రోజు కెసిఆర్‌కు శుభాకాంక్షల వెల్లువ

### సిఎం కెసిఆర్‌ను కలిసిన అసదుద్దీన్ ఒవైసి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్15:** పార్టీ జాతీయ విధానమైన అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ దిశగా బిఆర్ఎస్ తొలి అడుగులు వేయనుంది. కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాన్నే తొలి అజెండగా తీసుకునేందుకు బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సన్నద్ధమవుతున్నారు. రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించేలా ఢిల్లీ నుంచి గల్లీవరకు రైతు ఉద్యమాన్ని నిర్మించే అంశంపై కీలక చర్చలు చేస్తున్నారు. బిఆర్ఎస్ ≫2



గురువారం న్యూఢిల్లీలో సిఎం కెసిఆర్‌తో భేటీ అయిన ఒవైసి



## అగ్ని-5 క్షిపణి

# సక్సెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** ఐదువేల కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలనుసైతం ధ్వంసంచేయగల అధునాతన అగ్ని-5 క్షిపణి పరీక్షలను ఒడిశా తీరంలో డిఆర్‌డిఓ శాస్త్రవేత్తల బృందం నిర్వహించింది. అగ్నివి అణుసామర్థ్య బాలిస్టిక్ క్షిపణిని ఒడిశా తీరంలో పరీక్షలునిర్వహించింది. రాత్రివేళల్లో పనితీరును పరీక్షించేందుకుగాను ఈ అత్యాధునిక క్షిపణిని ≫2





గురువారం కరీంనగర్‌లో జరిగిన ప్రజాసంగ్రామయాత్ర ముగింపు సభలో ప్రసంగిస్తున్న బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా || సభకు హాజరైన అశేష ప్రజానీకం

## కెసిఆర్‌కు ఇక

# ఇంటిదారి..

### అభివృద్ధిని కోరుకునేవారు బిజెపితో కలిసి రావాలి

### కరీంనగర్ సభలో జెపి నడ్డా

### ఐదో విడత ప్రజా సంగ్రామయాత్ర పూర్తి

**కరీంనగర్ బ్యూరో,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రజలఆకాంక్షలు నెరవేరాలంటే,రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలని బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా అన్నారు.గురువారం కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో నిర్వహించిన 5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు సభకు ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడారు.బిజెపి నిర్వహిస్తున్న ప్రజా సంగ్రామ యాత్రకు ప్రజల నుంచి ≫2

## కేంద్రం సెస్‌ను రద్దు చేస్తే...

# పెట్రోల్ రూ.70కే ఇస్తాం

### కేంద్ర మంత్రి హర్దీప్‌సింగ్‌కు మంత్రి కెటిఆర్ ట్వీట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్15:** పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురి చేసిన ట్వీట్‌పై రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ,మున్సిపల్ శాఖల మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించారు. కేంద్ర ప్రభుత్వంపై వ్యంగ్యాస్త్రాలు సంధిస్తూ ట్వీట్ చేశారు. 'తెలంగాణ,ఏపీ,తమిళనాడు,పశ్చిమబెంగాల్, కేరళ,జార్కండ్ రాష్ట్రాలు ఒకవేళ పెట్రోలు,డీజిల్ పై వ్యాట్(విలువ ఆధారిత పన్ను)ను తగ్గిస్తే... ఆయా రాష్ట్రాల్లో ఇంధన ధరలు తగ్గిపోతాయి' అంటూ కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి చేసిన ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ కెటిఆర్ పలు కామెంట్స్ చేశారు. ఎన్‌పిఏ ప్రభుత్వం(కేంద్రం) వల్లే దేశంలో ఇంధన ధరలు పెరుగుతున్నాయని మంత్రి కెటిఆర్ మండిపడ్డారు. 2014 సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఒక్కసారి మినహా ఎప్పుడూ తెలంగాణ ప్రభుత్వంపై పెట్రోలుపై వ్యాట్‌ను పెంచలేదని స్పష్టం చేశారు.' మేం వ్యాట్‌ను పెంచకున్నా... పెంచామని బురదజల్లే యత్నాన్ని కేంద్రం చేస్తోంది. ఇదేనా ప్రధాని మోడీజీ చెబుతున్న కోఆపరేటీవ్ ఫెడరలిజం? అని కెటిఆర్ ప్రశ్నించారు. ఎన్‌పిఏ ప్రభుత్వం విధించిన సెస్ కారణంగా తెలంగాణకు దక్కాల్సిన 41శాతం వాటా దక్కకుండా పోయిందని విమర్శించారు.' సెస్ రూపంలో కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.30లక్షల కోట్లకు పైగా వసూలు చేసింది. ఇది చాలదా? అని ఆయన ప్రశ్నించారు. కేంద్రం సెస్‌ను రద్దు చేస్తే... రాష్ట్రాలు లీటరు పెట్రోల్‌ను రూ.70కి,లీటరు డీజిల్‌ను రూ.60కి ప్రజలకు అందించగలవు.తద్వారా ప్రజలకు ఎంతో ఉపశమనం కలుగుతుంది' అని కెటిఆర్ కామెంట్ చేశారు.



# 'హస్త' వ్యస్తం!

### రాష్ట్ర కాంగ్రెస్‌లో ముదిరిన ముసలం

### నేడు ప్రధాని మోడీతో కోమటిరెడ్డి వెంకటరెడ్డి భేటీ?

### కొత్త కమిటీలపై సీనియర్ల గుర్రు, రేవంత్‌పై ఆగ్రహం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబర్15:** రాష్ట్ర కాంగ్రెస్‌లో ముసలం కొనసాగుతోంది. తెలంగాణ కాంగ్రెస్ కమిటీలు ప్రకటించినప్పటి నుంచి పరిస్థితి అదుపు తప్పింది. పీసీసీ,డీసీసీలకు కమిటీలతో పాటు రాష్ట్ర స్థాయిలో పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ,ఎగ్జిక్యూటీవ్ కమిటీ ఏర్పాటు చేస్తూ హైకమాండ్ ప్రకటన వచ్చినప్పటి నుంచీ టి.కాంగ్రెస్‌లో రచ్చ రచ్చ అవుతోంది. ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మరోవైపు కోవర్టుల సమస్య కూడా కొనసాగుతోంది. ఓరుగల్లులో మాజీమంత్రి కొండా సురేఖతో మొదలైన అసంతృప్త జ్వాలలు,ఖమ్మం మీదుగా,నల్లగొండ నుంచి మెదక్ జిల్లా ద్వారా గాంధీ భవన్‌ను వ్యాపించాయి. జిల్లా కమిటీలు వేసేటప్పుడు సంబంధిత జిల్లాలోని సీనియర్లకు చెప్పే పనిలేదా అంటూ సిఎల్పీనేత భట్టివిక్రమార్క నిలదీశారు. పార్టీలో పీసీసీకి ఉన్నంత విలువ సిఎల్పీకి కూడా ఉందని ఆయన స్పష్టం చేశారు. కొత్త కమిటీల్లో సీనియర్లకు ఘోర పరాభవం జరిగిందని మొత్తం మీద కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఏ స్థాయిలోనూ సీనియర్లను లెక్కలోకి తీసుకోలేదని హైకమాండ్‌ను,పీసీసీ చీఫ్‌ను దుమ్మెత్తి పోస్తున్నారు. సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సిఎం దామోదర రాజనరసింహ మరో అడుగు ముందుకేసి కాంగ్రెస్‌లో కోవర్టిజం రాజ్యమేలుతోందని ఆరోపించారు. పార్టీలోని కొందరు అధికార పార్టీ కోసం పనిచేస్తూ.. కాంగ్రెస్‌ను సర్వనాశనం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజాగా సీనియర్లంతా జట్లు జట్లుగా సమావేశాలు నిర్వహించారు. తమకు,తమవారికి జరిగిన అన్యాయం గురించి ఒకరినొకరు చెప్పుకుంటున్నారు. కోవర్టులను కాపాడేందుకే కొత్త ≫2



డంపింగ్ యార్డ్‌లో తనిఖీ చేస్తున్న డాగ్‌స్క్వాడ్

# చెత్తలో పేలుడు

### ఇరువురికి తీవ్రగాయాలు

**హైదరాబాద్ (ధర్నాచౌక్), డిసెంబర్ 15, ప్రభాతవార్త:** లోయర్ ట్యాంక్ బండ్‌లోని స్నోవరల్డ్ వద్దనున్న చెత్త డంపింగ్ యార్డ్‌లో గురువారం మధ్యాహ్నం పేలుడు సంభవించింది. గురువారం మధ్యాహ్నం కర్నూలు జిల్లా నాంచర్ల గ్రామానికి చెందిన చంద్రయ్య, ఆయన కుమారుడు సురేష్‌లు డంపింగ్ యార్డ్‌లో చెత్త కాగితాలు ఏరుకుంటూ ఉండగా ఒక్కసారిగా ≫2




SHOWROOMS: TELANGANA: HYDERABAD: RENAULT Attapur Mob: +91 9311340914, RENAULT AS Rao Nagar Mob: +91 9289208861,RENAULT Banjara Hills Mob: +91 7428892716, RENAULT Begumpet Mob: +91 9311733972, RENAULT Himayatnagar Mob: +91 8527234238, RENAULT Hitech City Mob: +91 9311733970,RENAULT Kompally Mob: +91 9667945858, RENAULT Kukatpally Mob: +91 7067322620, RENAULT LB Nagar Mob: +91 9311700671, RENAULT Malakpet Mob: +91 9667949393. SIDDIPET: RENAULT Siddipet Mob: +91 8527235114. VIKARABAD: RENAULT Vikarabad Mob: +91 9311733961. ZAHIRABAD: RENAULT Zahirabad Mob: +91 9311733977.



గురువారం న్యూఢిల్లీలో నీటివనరులపై జరిగిన సదస్సులో కేంద్రమంత్రి గజేంద్రసింగ్ షెకావత్ తదితరులు

# 'హస్త' వ్యస్తం!

కమిటీలు వేశారని, వారికే ప్రాధాన్యమిచ్చారని విమర్శిస్తున్నారు. పార్టీలోని కోవర్టుల గురించి హైకమాండుకు ఫిర్యాదు చేస్తున్నట్లు చెబుతున్నారు. పార్టీలో అసమ్మతులను అందలం ఎక్కిస్తున్నారని, అందుకు రోజురోజుకూ కాంగ్రెస్ పతనం అవుతోందని అసంతృప్త నాయకులు తీవ్ర వ్యాఖ్యలు చేస్తున్నారు. టీపీసీసీలో తలెత్తిన ఈ అసంతృప్త జ్వాలలు,ఆగ్రహ జ్వాలల్ని హైకామాండ్ అదుపులోకి తేలకపోతోంది.

ఇదిలా ఉంటే, ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోడీతో భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసేందుకు అపాయింట్‌మెంట్ తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం ఉదయం 11 గంటలకు రావాలని పీఎంవో నుంచి సమాచారం అందినట్లు తెలిసింది. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై భేటీలో చర్చించనున్నారు. మూసీ హైదరాబాద్‌లో ప్రారంభం అవుతున్నా నల్లగొండలో పరివాహక ప్రాంతాలకు ఇబ్బంది కలుగుతున్న దృష్ట్యా మూసీ ప్రక్షాళన కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రధానిని ఆయన కోరనున్నట్లు తెలిసింది. మెట్రో,ఎంఎంటీఎస్‌కు సంబంధించి పలు అంశాలపై ప్రధానితో కోమటిరెడ్డి చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలపై కూడా చర్చ జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్-విజయవాడ హైవే గురించి ప్రధాని దృష్టికి పలు అంశాలను వెంకటరెడ్డి తీసుకెళ్లనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేని బుధవారం కోమటిరెడ్డి కలిశారు. అనంతరం ఒక్క రోజు వ్యవధిలో ప్రధానిని కలవనుండటంతో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది.

కాంగ్రెస్ పై నుంచి కింది వరకు పార్టీ అజెండా కంటే పర్సనల్ అజెండాకే ప్రాముఖ్యమిస్తారనే విమర్శ ఎంతో కాలం నుంచి ఉంది, అందుకూ చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరుతున్నాయంటూ చాలా రోజుల క్రితమే ఆందోళన మొదలైంది. ఓ వర్గం నాయకులు పథకం ప్రకారం టీ.కాంగ్రెస్‌ను నిర్వీర్యం చేయడం కోసం ప్రయత్నిస్తున్నారని, అందుకే కాంగ్రెస్ గురించి తెలియనివారికి,కాంగ్రెస్ లక్షణాలు లేనివారికి, నిన్నా,మొన్నా వచ్చిన వారికే కీలక పదవులు అప్పగిస్తున్నారని సీనియర్లకు కనీస సమాచారం ఇవ్వకుండా కమిటీలు వేశారని మండిపడుతున్నారు. కొండా సురేఖ వంటి సీనియర్ నేతలు తమకు ప్రాధాన్యత ఇవ్వకుండా అవమానించారని ఆగ్రహంతో ఉన్నారు. ఇప్పటికే కొండా సురేఖ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యత్వ పదవికి రాజీనామా సమర్పించారు. ఈ విషయంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కూడా కలిశారు. బెల్లయ్య నాయక్‌కు కూడా తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కొత్త పీసీసీ కమిటీలో ఏ పోస్టు ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేరు లేదు. అంతకు ముందు ఆయన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌తో పాటు స్టార్ క్యాంపెయినర్ కూడా. ఆయన తీవ్ర అసంతృప్తితో బిజెపి వైపు దృష్టి సారించారని సమాచారం.

# క్షిపణి సక్సెస్

రాత్రిసమయం లోనే రక్షణరంగ శాస్త్రవేత్తలు పరీక్షలు నిర్వహించారు. ఈపరీక్షలతో అధునాతన సాంకేతికపరిజ్ఞానంతో అణుసామర్థ్యం కల ఈ క్షిపణి గతంలో తయారుచేసినవాటికంటే తేలికపాటిగాను మరింతగా లక్ష్యాన్ని ఛేదిస్తాయని తేలింది. ఈ క్షిపణి ప్రయోగంతో అగ్నివి క్షిపణుల తయారీలో భారత్‌సైతం సాంకేతిక సామర్థ్యం కలిగిన దేశంగా భాసిల్లుతుందని కేంద్ర శాస్త్రసాంకేతిక విజ్ఞాన శాఖ, రక్షణ మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి.

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:15/12/22

DAY - SINGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 532793
2nd Prize Rs.7000/- 45849
3rd Prize Rs.3500/-
00825 50400 57441 57585 64946
66962 70744 82666 90604 93323
4th Prize Rs.200/-
0525 0920 1027 1364 3502 4422 6233
7439 7788 8835
5th Prize Rs.100/-
1887 4240 4669 4849 5486 6239 7811
8574 8719 9903
6th Prize Rs.50/-
0122 1338 3411 5261 6521 7720 9199
0187 1339 3424 5263 6614 7748 9252
0275 1612 3486 5497 6739 7823 9430
0315 1734 3684 5616 6777 8014 9464
0566 1875 3840 5695 6832 8288 9582
0572 1906 4009 5881 6869 8364 9639
0632 1912 4058 5912 6893 8424 9644
0696 2046 4112 5937 6904 8437 9743
0787 2132 4195 6029 6958 8684 9826
0923 2321 4488 6047 7065 8826 9885
0946 2355 4489 6174 7275 8832
0975 2411 4608 6246 7395 8916
1028 2583 4697 6394 7450 8951
1057 2797 4917 6421 7596 9121
1100 2808 5225 6454 7691 9192

DAY - KUIL SERIES Dr No:165
1st Prize Rs.100000/- 761584
2nd Prize Rs.7000/- 39714
3rd Prize Rs.3500/-
08337 17167 22345 24974 25471
46333 48680 64783 65753 77488
4th Prize Rs.200/-
0731 1805 3797 4154 4864 5190 7989
8736 9079 9286
5th Prize Rs.100/-
0078 0613 1415 2795 3068 3615 4770
4851 5985 6820
6th Prize Rs.50/-
0044 2162 4359 5139 6043 7131 8548
0240 2231 4446 5235 6121 7155 8727
0434 2730 4488 5280 6176 7218 8860
0553 3061 4521 5364 6350 7348 9015
0612 3159 4589 5483 6444 7398 9038
0798 3571 4601 5553 6457 7429 9172
0838 3583 4672 5558 6490 7503 9203
0908 3649 4673 5565 6500 7718 9213
1088 3743 4676 5609 6642 7738 9665
1180 3849 4692 5612 6692 7755 9941
1417 3915 4791 5814 6698 7789
1534 3931 4973 5829 6738 7816
1613 3955 5011 5846 6855 7822
2021 4198 5049 5863 6865 8178
2071 4256 5084 5899 6958 8514

### ROSA DEER PLATINUM THURSDAY
DrawDate on:15/12/22

DAY - ROSA SERIES Dr No:165
1st Prize Rs.100000/- 398475
2nd Prize Rs.7000/- 66744
3rd Prize Rs.3500/-
01758 04668 32410 35570 40459
50772 64811 65625 73256 73894
4th Prize Rs.200/-
0598 1059 1630 2017 3972 6021 6124
6632 8643 9781
5th Prize Rs.100/-
0275 1893 2665 2847 4131 4174 4388
5844 9197 9544
6th Prize Rs.50/-
0121 1197 2696 4821 6359 7966 9270
0194 1243 2705 5114 6415 8082 9371
0238 1318 2856 5152 6611 8244 9405
0259 1465 3051 5235 6696 8256 9415
0271 1469 3084 5333 6711 8261 9571
0379 1552 3139 5413 6742 8374 9643
0469 1763 3275 5529 6892 8528 9787
0520 1897 3386 5618 6976 8569 9807
0625 1926 3514 5747 7014 8587 9912
0703 2104 3633 5840 7052 8697 9917
0966 2175 3637 5873 7246 8753
1115 2176 3847 6004 7270 8792
1125 2218 3904 6081 7665 8818
1149 2260 4263 6202 7714 8845
1157 2539 4770 6273 7770 9009

DAY - DEER SERIES Dr No:165
1st Prize Rs.100000/- 934399
2nd Prize Rs.7000/- 84316
3rd Prize Rs.3500/-
18597 21342 28701 42404 47674
48457 50110 59134 67827 76631
4th Prize Rs.200/-
0703 1051 3477 3716 4958 5691 6178
6872 7267 8886
5th Prize Rs.100/-
1816 2983 3894 4098 4432 6344 6352
6621 6628 8058
6th Prize Rs.50/-
0017 1250 2674 4216 6692 8144 9327
0220 1330 2864 4444 6899 8177 9482
0251 1347 2935 4446 6932 8194 9489
0265 2043 3057 4460 7008 8256 9546
0280 2107 3082 4830 7056 8328 9566
0570 2128 3139 4842 7058 8582 9570
0595 2139 3217 4986 7161 8632 9673
0640 2144 3262 5308 7273 8674 9791
0654 2160 3442 5386 7422 8703 9830
0738 2198 3778 5422 7442 8827 9834
0793 2204 3878 5472 7474 9068
1003 2365 3906 5662 7500 9143
1067 2458 3911 5969 7649 9145
1073 2555 3966 6003 8088 9222
1212 2657 4170 6366 8133 9264

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:15/12/22

DAY - THANGAM SERIES Dr No:165
1st Prize Rs.100000/- 235756
2nd Prize Rs.7000/- 22734
3rd Prize Rs.3500/-
01147 01603 04356 21162 26461
43330 56811 57029 59807 99108
4th Prize Rs.200/-
0616 0870 1639 2299 2549 3564 3823
4321 4400 6486
5th Prize Rs.100/-
0523 1173 1813 2777 3909 4236 5858
7765 8289 9547
6th Prize Rs.50/-
0168 1635 2879 4141 5977 7644 9104
0230 1665 2906 4205 5980 7657 9237
0231 1829 2912 4242 6376 7977 9430
0309 1872 2995 4253 6394 8015 9453
0586 2156 3038 4308 6719 8035 9543
0694 2181 3044 4384 6735 8398 9677
0730 2339 3089 4399 6844 8466 9696
0789 2416 3271 4455 7024 8546 9709
0815 2439 3289 4751 7228 8560 9820
1053 2448 3407 4880 7405 8602 9973
1183 2514 3454 5065 7443 8828
1227 2600 3674 5104 7456 8859
1302 2622 3676 5545 7555 8879
1410 2690 3742 5771 7564 8954
1454 2710 4096 5963 7621 9012

DAY - VAIRAM SERIES Dr No:24
1st Prize Rs.50000/- 792737
2nd Prize Rs.7000/- 80129
3rd Prize Rs.3500/-
00483 01272 08723 46836 60289
65646 68904 90250 95354 97614
4th Prize Rs.200/-
1375 2033 2285 3224 3376 3512 3929
6030 6529 8609
5th Prize Rs.100/-
0619 2054 3303 3713 4196 4527 6183
6534 6595 8985
6th Prize Rs.50/-
0018 1797 2905 4197 6335 7301 9073
0113 1814 2988 4421 6466 7406 9211
0148 1955 3029 4533 6478 7645 9251
0242 2026 3115 4623 6543 7671 9530
0256 2064 3232 4628 6692 7740 9640
0371 2080 3265 4667 6715 7825 9658
0390 2133 3525 5056 6729 7838 9660
0433 2138 3590 5178 6807 7851 9729
0493 2170 3679 5279 6808 7868 9872
0892 2213 3688 5573 6833 7925 9966
1033 2289 3689 5877 6907 7970
1084 2311 3803 5917 6932 8521
1122 2449 4035 5955 7122 8548
1185 2738 4053 6064 7162 8872
1743 2811 4124 6238 7165 9023

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:15/12/22

DAY - NALLANERAM SERIES Dr No:165
1st Prize Rs.50000/- 245119
2nd Prize Rs.7000/- 87545
3rd Prize Rs.3500/-
12265 15927 16592 16665 29013
52592 56286 60491 61991 75420
4th Prize Rs.200/-
0124 2045 2648 3640 3810 3954 4520
5020 6871 9407
5th Prize Rs.100/-
0992 1069 1271 1516 1872 3863 4867
6061 6704 9805
6th Prize Rs.50/-
0010 2416 3601 4982 6008 7772 8867
0123 2494 3650 4996 6038 7821 9026
0152 2642 3710 5069 6039 7864 9283
0682 2680 3943 5110 6093 8261 9551
0917 3081 4112 5126 6095 8393 9627
0965 3173 4175 5136 6177 8430 9635
1017 3263 4203 5291 6217 8452 9636
1200 3281 4317 5351 6244 8462 9637
1216 3364 4554 5415 6333 8614 9853
1492 3414 4573 5517 6511 8640 9885
1850 3510 4672 5709 7101 8687
2027 3534 4749 5763 7121 8752
2108 3573 4846 5832 7223 8758
2134 3576 4858 5840 7540 8835
2337 3591 4946 5881 7678 8844

DAY - MANI SERIES Dr No:24
1st Prize Rs.50000/- 412971
2nd Prize Rs.7000/- 23289
3rd Prize Rs.3500/-
10989 12973 16801 28807 31053
33382 50678 65794 79916 87283
4th Prize Rs.200/-
1315 3054 4206 4760 5537 6059 6195
6895 7240 7887
5th Prize Rs.100/-
0161 0471 0990 2849 4669 4887 6418
7905 8425 8623
6th Prize Rs.50/-
0041 2062 3808 5824 6935 7754 9196
0075 2256 3846 5829 6967 7891 9278
0090 2606 3860 5958 6976 8029 9285
0116 2848 3956 5974 6981 8103 9314
0117 2914 4287 6067 7011 8148 9363
0320 2930 4420 6103 7127 8322 9391
0332 2990 4539 6208 7261 8475 9558
0456 3014 4756 6213 7279 8492 9594
0590 3053 4888 6255 7350 8667 9746
0968 3247 5160 6265 7381 8668 9954
0978 3280 5278 6534 7445 8750
1300 3323 5305 6717 7547 8800
1401 3354 5347 6730 7737 9088
1812 3475 5448 6882 7740 9096
2056 3698 5702 6916 7748 9169

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:15/12/22

DAY - KUMARAN SERIES Dr No:165
1st Prize Rs.50000/- 857255
2nd Prize Rs.7000/- 36286
3rd Prize Rs.3500/-
06789 08916 15569 23136 33229
38770 49626 49711 54343 56210
4th Prize Rs.200/-
0074 1468 2335 2576 3196 3794 4617
5536 7423 9151
5th Prize Rs.100/-
0120 1997 3134 5639 6843 7099 7512
7539 8821 9602
6th Prize Rs.50/-
0199 2351 3853 5590 6831 7802 8805
0467 2382 3988 5645 6946 7807 8864
0521 2418 4052 5669 6975 7862 9070
0610 2457 4127 5795 7075 7865 9267
0833 2531 4132 5855 7176 7892 9791
0854 2600 4215 5882 7206 7969 9803
1122 2850 4273 6152 7298 8082 9819
1136 2933 4400 6221 7362 8139 9832
1298 2965 4920 6378 7387 8167 9901
1308 3081 4960 6388 7464 8443 9975
1533 3175 5016 6450 7511 8517
1830 3227 5197 6641 7679 8664
1858 3325 5214 6696 7733 8724
2223 3562 5353 6720 7767 8728
2349 3831 5362 6757 7780 8803

DAY - VISHNU SERIES Dr No:165
1st Prize Rs.50000/- 635472
2nd Prize Rs.7000/- 45637
3rd Prize Rs.3500/-
14522 16964 29955 29986 44172
57575 59460 68641 86576 95448
4th Prize Rs.200/-
0046 0723 2651 3622 4242 4596 5298
5390 6717 8204
5th Prize Rs.100/-
0692 2612 3459 5466 5944 6181 6902
6915 7280 8387
6th Prize Rs.50/-
0002 1074 2230 4059 5171 7321 9144
0038 1117 2237 4081 5496 7407 9146
0085 1165 2350 4136 5825 7452 9245
0181 1241 2365 4206 6095 7515 9267
0252 1444 2560 4517 6219 7535 9404
0313 1601 2567 4525 6246 8008 9422
0440 1693 2702 4585 6315 8274 9579
0504 1719 2961 4637 6329 8285 9654
0541 1737 3036 4721 6387 8524 9739
0610 1813 3133 4758 6462 8804 9971
0718 1837 3155 4791 6468 8886
0791 1840 3273 4984 6570 9061
0855 2018 3400 5066 6980 9063
0984 2154 3569 5076 7174 9079
0986 2177 3746 5165 7276 9132

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:15/12/22

SWARNALAXMI SERIES Dr No:165
1st Prize Rs.50000/- 187908
2nd Prize Rs.7000/- 54729
3rd Prize Rs.3500/-
19806 21739 32511 43628 54357
65320 76130 76925 87405 98222
4th Prize Rs.200/-
1054 1302 1861 2038 3205 3790 5680
6873 7609 8754
5th Prize Rs.100/-
0524 1309 1902 2160 4522 4549 7091
7683 8041 8636
6th Prize Rs.50/-
0121 1271 2568 3786 5108 7504 8996
0149 1488 2698 3828 5549 7556 9089
0270 1607 2744 3861 5629 7872 9378
0322 1793 2752 3913 5637 7943 9396
0323 1822 2808 3961 5918 8129 9493
0435 1832 2986 3962 5970 8270 9543
0452 1843 3052 4111 6111 8315 9687
0523 1913 3103 4190 6115 8430 9821
0543 1978 3191 4252 6314 8438 9832
0585 1984 3224 4316 6589 8548 9956
0589 2089 3293 4530 6672 8615
0904 2286 3338 4648 6708 8686
0920 2373 3545 4847 6779 8753
1173 2457 3582 5014 6855 8878
1257 2502 3765 5098 6996 8924

DAY - LION SERIES Dr No:24
1st Prize Rs.50000/- 831775
2nd Prize Rs.7000/- 42814
3rd Prize Rs.3500/-
18274 29418 31142 31915 42334
53728 64593 75191 86560 97268
4th Prize Rs.200/-
3215 3294 4631 4757 6426 6499 7364
8654 9443 9686
5th Prize Rs.100/-
1367 1474 1808 2189 4239 5702 8140
8376 8813 8901
6th Prize Rs.50/-
0113 2719 3781 4363 5729 7640 8850
0129 2722 3917 4502 6035 7694 8900
0323 2730 3972 4634 6076 7876 9003
0652 2739 3981 4673 6120 7954 9166
0839 2760 4017 4734 6192 7988 9220
0867 2866 4114 4809 6708 7994 9288
1167 2892 4126 4826 6717 8276 9449
1175 3095 4140 4968 6737 8312 9901
1235 3098 4161 5051 6792 8331 9965
1440 3188 4213 5112 6882 8354 9972
1471 3280 4281 5116 7298 8553
1737 3444 4303 5208 7356 8571
1769 3452 4306 5583 7503 8694
2186 3467 4308 5594 7508 8741
2312 3547 4330 5655 7518 8771

# రైతు పోరాటాలే

జాతీయ కార్యాలయం ఆవిర్భావం ఢిల్లీలోనే ఉండిపోయిన సిఎం కెసిఆర్ వివిధ జాతీయ అంశాలపై చర్చలు చేస్తున్నారు. మొదటి రోజు జేడీఎస్ నేత కుమారస్వామి, ఎస్పీ అధినేత అఃలేశ్ యాదవ్, వీసీకే పార్టీ అధ్యక్షుడు తిరు మావళవన్, జాతీయ కిసాన్ నేత గుర్నామ్‌సింగ్‌తో సిఎం కెసిఆర్ విడివిడిగా భేట అయ్యారని సమాచారం. తర్వాత రెండో రోజు హరియాణా,పంజాబ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి వచ్చిన నేతలతో పలు అంశాలపై చర్చలు చేశారు. వ్యవసాయ అంశాలపై కేంద్రం మెడలు వంచేందుకు కలిసివచ్చే అన్ని పార్టీలు,సంఘాలతో ఉమ్మడిగా పోరాడేందుకు తాము సిద్ధమని, పార్లమెంట్ లోపల,బయట కూడా పోరాటాలు చేయాలని ఆయన భావిస్తున్నారు. ఇక ధాన్యం సేకరణలో జాతీయ విధానం అవసరమని, దేశ వ్యాప్తంగా సంక్షోభంలో పడిన వ్యవసాయాన్ని రైతులను ఆదుకునేందుకు ప్రత్యామ్నాయ నూతన విధానం కోసం కేంద్రం ఒత్తిడి చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. దేశ వ్యాప్తంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్, రైతుబంధు అమలు, వడ్డీలేని రుణాలు, పంటల బీమా పథకాల అమలు, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు పెట్టవద్దనే అంశాలపై విస్తృతంగా చర్చించేందుకు ఢిల్లీలో ఓ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆయన యోచిస్తున్నట్లు సమాచారం. ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలపై కేంద్రం ఆంక్షలు విధించి,కట్టడి చేయాలని చూడటం, ప్రభుత్వాల్లో చిచ్చుపెట్టి చీలికలు తేవడం ద్వారా ప్రాంతీయ పార్టీల ఉనికిని గందరగోళంలో పడేసే విధానాలను ఎండగట్టాల్సిందేనని ఆయన అభిప్రాయపడుతున్నారు. కేంద్ర సంస్థల దుర్వినియోగంపై ఉమ్మడి పోరాట కార్యాచరణ తీసుకుంటే తప్ప దానిని ఎదుర్కోలేమని భావన వచ్చినట్లు తెలిసింది. ఉత్తరాది రాష్ట్రాల్లో మతపర అంశాలను ఎగదోస్తూ బిజెపి పబ్బం గడుపుకొంటోందన్న అభిప్రాయం వ్యక్తమైనట్లు సమాచారం. అంశాలవారీగా బిజెపి తీరును ఎండగట్టాలని,కార్పొరేట్లకు పెద్దపీట వేసే తీరుపై గళమెత్తితేనే దేశంలో గుణాత్మక మార్పు సంభవిస్తుందని కెసిఆర్ పేర్కొన్నట్లు తెలిసింది. గురువారం ఢిల్లీలో సిఎం కెసిఆర్‌ను ఆయన అధికార నివాసంలో ఏఐఎంఐఎం అధ్యక్షుడు,లోక్‌సభ సభ్యుడు అసదుద్దీన్ ఓవైసి కలిశారు. ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తన కుమార్తె వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానిస్తూ సిఎం కెసిఆర్‌కు వివాహ ఆహ్వాన పత్రికను అందజేశారు.

**మరో మూడు రోజులు ఢిల్లీలోనే...**

సిఎం కెసిఆర్ మరో మూడు రోజుల పాటు ఢిల్లీలోనే ఉంటారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బిఆర్ఎస్ ఆవిర్భావం నేపథ్యంలో జాతీయ స్థాయి అంశాలపై వివిధ పార్టీల నేతలు, మేధావులు,రైతు సంఘాల నేతలతో ఆయన చర్చలు జరపున్నారు. జాతీయ మీడియాను దృష్టిలో పెట్టుకుని మీడియా సమావేశం ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది.పార్టీ ఆవిర్భావం అనంతరం రెండు రోజు కూడా,ఢిల్లీలో బిఆర్ఎస్ అధినేత,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు శుభాకాంక్షల వెల్లువ కొనసాగనుంది. సందర్శకులు ప్రజాప్రతినిధులతో గురువారం రోజంతా సిఎం బిజీబిజీగా గడిపారు. బిఆర్ఎస్ జాతీయ కార్యాలయ ప్రారంభం కోసం తెలంగాణ నుంచి వేలాదిగా తరలివచ్చిన పార్టీ నేతలు,కార్యకర్తలతో పాటు,ఉత్తరాది నుంచి వచ్చిన వందలాది రైతు సంఘాల నేతలు ప్రముఖులతో సిఎం కెసిఆర్ అధికారిక నివాసం తుగ్లక్ రోడ్ పరిసర ప్రాంతాలు జన సందోహంతో కిక్కిరిసి పోయాయి. తనను కలిసి శుభాకాంక్షలు తెలపడానికి వచ్చిన ప్రతి అభిమాని,కార్యకర్తను పేరు పేరునా పలకరించి వారితో కలిసి సిఎం కెసిఆర్ ఫోటో దిగారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్‌గా జాతీయ పార్టీగా అవతరించిన చారిత్రక నేపథ్యంలో తమ అభిమాన నేతను కలిసి శుభాకాంక్షలు తెలిపి ఫోటో దిగి, తమ ఢిల్లీ జ్ఞాపకాలను పదిలంగా దాచుకుని నూతనోత్సాహంతో అభిమానులు తిరుగు ప్రయాణమయ్యారు. కాగా, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలపాలన్న తపనతో రెండు రోజు కూడా బిఆర్ఎస్ నేతలు, శ్రేణులు ఢిల్లీ బాట పట్టారు. రెండు,మూడు రోజులుగా గులాబీ శ్రేణులతో శంషాబాద్ విమానాశ్రయం కిటకటలాడుతోంది.

**కెసిఆర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన అల్లం నారాయణ,అడ్వకేట్ జేఏసీ నేతలు**

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం సందర్భంగా బిఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఢిల్లీలోని అధికార నివాసంలో తెలంగాణ జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు,తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పాలన ఇప్పటికే దేశానికి ఆదర్శంగా నిలిచిందనీ,తెలంగాణతో పాటు దేశ ప్రజల ఆకాంక్షలు ప్రతిఫలించేలా,జాతీయ రాజకీయాలు,పాలనలో గుణాత్మక ప్రత్యామ్నాయం కోసం సిఎం కెసిఆర్ కృషికి తెలంగాణ జర్నలిస్టుల సంపూర్ణ మద్దతు ఉంటుందని అల్లం నారాయణ స్పష్టం చేశారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో నాడు ఉద్యమం కీలక భాగస్వామ్యం పోషించన తెలంగాణ జర్నలిస్టులు,స్వయం పాలన ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకు తెలంగాణ స్వయం పాలనలోని నూతన ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారన్నారు. తెలంగాణ ప్రజా ప్రయోజనాల పరిరక్షణకు,దేశ ఫెడరల్,లౌకికవాద పరిరక్షణకు సిఎం కెసిఆర్ ప్రారంభించిన జాతీయ రాజకీయ ఉద్యమానికి కూడా తమ మద్దతు కొనసాగుతుందని అల్లం నారాయణ స్పష్టం చేశారు. ఇదే సమయంలో తెలంగాణ అడ్వకేట్,ఉమ్మడి హైకోర్టు బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్,తెలంగాణ అడ్వకేట్ జేఏసీ అధ్యక్షుడు రాజేందర్‌రెడ్డి, అడ్వకేట్ జేఏసీ నేత రావుల వెంకట్‌రెడ్డి తదితరులు కూడా కలిసి సిఎం కెసిఆర్‌కు మద్దతు పలికారు.

# చెత్తలో పేలుడు

పేలుడు సంభవించింది. ఈ పేలుడులో చంద్రయ్య, సురేష్‌లు తీవ్రంగా గాయపడ్డారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించటంతో చిక్కడపల్లి ఏసీపీ యాదగిరి, గాంధీనగర్ సీఐ మోహన్‌రావు, ఇతర సిబ్బంది సంఘటనా స్థలానికి చేరకున్నారు. గాయపడిన తండ్రీ కొడుకులను గాంధీ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. చంద్రయ్య ఆరోగ్యం నిలకడగా ఉందని, సురేష్ పరిస్థితి మాత్రం విషమంగా ఉందని సమాచారు. కేసు నమోదు చేసిన పోలీసులు ప్రమాద స్థలంలో పెయింట్ డబ్బాలను స్వాధీనం చేసుకుని, పేలుడికి టర్పెంట్ ఆయిల్ కారణమా లేక మరేదైనా కారణముందా అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు.



రాజస్థాన్‌లో గురువారం భారత్‌జోడోయాత్రలో రాహుల్‌తో కలిసి నడిచిన సిఎం గెహ్లాట్

# కెసిఆర్‌కు ఇక ఇంటిదారి..

విశేష స్పందన లభిస్తుందని అన్నారు.1403 కిలోమీటర్లు పాదయాత్ర పూర్తయిందని,ఇక్కడితో పాదయాత్ర ఆగదని స్పష్టం చేశారు.ప్రజల గోసలు తెలుసుకొని వాటిని తీర్చాడానికే బిజెపి ప్రజా సంగ్రామ యాత్ర చేపట్టిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారాన్ని ప్రజలు చెత్త కుప్పలో వేసే రోజులు దగ్గర పడ్డయని వాఖ్యనించారు.కేసీఆర్ ప్రభుత్వం అవినీతి,అరాచక,ప్రజ వ్యతిరేక విధానాలను రాష్ట్రంలో అవలంబిస్తుందని అగ్రహం వ్యక్తం చేశారు.సభకు వచ్చేటప్పుడు తన పర్యటనను కూడా ఆపే ప్రయత్నం చేశారని ఆరోపించారు.కేంద్రం నుంచి నిధులు మంజూరు చేస్తున్నప్పటికి,రాష్ట్రంలో అభివృద్ధి చేయడం లేదని తెలిపారు.కేంద్రం నుంచి జాతీయ రహదారులకు,జల్ జీవన్ మిషన్ పథకం అమలు చేయాడానికి బారీగా నిధులిచ్చామన్నారు.కేసీఆర్ బిడ్డా కవీత అవినీతిలో కూరుకుపోయిందని అన్నారు.దళితుడిని సీఎం చేస్తానని,కేసీఆర్ ఇచ్చిన హామీని ఎందుకు నిలబెట్టుకోలేదో తెలపాలని డిమాండ్ చేశారు.తెలంగాణ ఆధాయాన్ని,వనరులను కేసీఆర్ లూటీ చేస్తూన్నడని వెల్లడించారు.ఒవైసికి బయపడే,సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచణ దినోత్సవాన్ని జరపడం లేదని విమర్శించారు.నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు,ఉద్యోగభృతి లేదన్నారు.కేజి టూ పీజీ విద్యా అమలు ఏమైంది,డబుల్ బెడ్ రూమ్ ఎందుకు ఇవ్వలేదు,తెలంగాణ ప్రజల ఆకాంక్షలను కేసీఆర్ ఎందుకు నెరవేర్చడం లేదని ప్రశ్నించారు.తెలంగాణలో కేసీఆర్ పాలనను ప్రజలు బొంద పెట్టడం ఖాయమని,రాష్ట్రంలో వచ్చేది బిజెపి ప్రభుత్వమే అని పేర్కొన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేరాలంటే బిజెపి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ అభివృద్ధి కోరుకునే ప్రతీ ఒక్కరు బిజెపితో కలిసి నడవాలని పిలుపునిచ్చారు.బిజెపి చేస్తున్న పాదయాత్రలు రాష్ట్రంలో ప్రతి గడపకు వెళ్లి,ప్రజలకు భరోసా కల్పిస్తున్నాయని స్పష్టం చేశారు.రాబోయే ఎన్నికల్లో తెలంగాణ గడ్డపై కాషాయ జెండా ఎగురవేస్తామని అన్నారు



గురువారం కరీంనగర్‌లో జరిగిన ప్రజాసంగ్రామయాత్ర ముగింపు సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న జెపి నడ్డా, బండి సంజయ్, ఈటల రాజేందర్ తదితరులు

**బిజెపి ప్రభుత్వం రాగానే నిరుపేదలందరికీ ఇళ్లు: బండి సంజయ్**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మాట్లాడుతూ... బిజెపి చేస్తున్న పాదయాత్రల కారణంగానే 8సంవత్సరాలు ఫామ్‌హౌజ్‌లో పడుకున్న ముఖ్యమంత్రి బయటికి వచ్చాడని అన్నారు.కేసిఆర్‌కు మరోసారి అధికారం ఇస్తే,ఇంకో 5లక్షల కోట్ల అప్పు చేస్తాడని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ దుకాణం తెలంగాణలో మూసేసి,కొత్తగా ఢిల్లీలో బిఆర్ఎస్ దుకాణం తెరచారని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ అంటే బంధిపోట్ల రాష్ట్ర సమితీ,బార్ రెస్టారెంట్ సమితీ అని వాఖ్యనించారు.తెలంగాణ తల్లికి ద్రోహం చేసిన మూర్ఖుడు కేసిఆర్ అని,బిఆర్ఎస్ పేరుతో దేశాన్ని దోచుకొని,దాచుకోవాలని చూస్తున్నాడని ఆరోపించారు.దందాలు,కబ్జాల పేరుతో లక్షల కోట్ల రూపాయిలు దండుకున్నాడని,లిక్కర్,స్యాండ్,గ్రానైట్స్,డ్రగ్స్ ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని దందాలు టిఆర్ఎస్ వాళ్లే చేస్తున్నారని విమర్శించారు.కేసిఆర్ పాలనలో ఏ వర్గాలు సంతోషంగా లేవని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇయ్యరు,నోటిఫికేషన్లు లేవు,ప్రభుత్వ ఉద్యోగులకు 1వ తేదిన జీతాలు ఇవ్వలేని పరిస్థితులో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు.2018 ఎన్నికల మ్యాన్‌ఫెస్టోలో చెప్పిన వాగ్దనాలను నెరవేర్చాడంలో ముఖ్యమంత్రి కేసిఆర్ విఫలమయ్యారని పేర్కొన్నారు.5వ విడత ప్రజా సంగ్రామ యాత్ర 18 రోజుల పాటు విజయవంతంగా కొనసాగిందని,ప్రజల నుంచి విశేష స్పందన లభించిందన్నారు.మహిషా (బైంసా)లో ప్రారంభమైన ప్రజా సంగ్రామ పాదయాత్ర కరీంనగర్‌లోని బహిరంగ సభతో ముగిసిందని స్పష్టం చేశారు.కరీంనగర్ ప్రజలు,బిజెపి కార్యకర్తల కృషితోనే ఈ స్థానంలో ఉన్నట్లు ఆయన ప్రకటించారు.కరీంనగర్ గడ్డపై ఎంపిగా లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఏ లక్షంతో బిజెపి అదిష్టానం రాష్ట్ర అధ్యక్షుడుని చేసిందో దానికి అనుగుణంగా పని చేస్తున్నానని పేర్కోన్నారు.ఢిల్లీలో బిఆర్ఎస్ కార్యాలయం ఓపెన్ చేసిన వారికి బిజెపి అంటే ఏమిటో రానున్న రోజుల్లో చూపిస్తామని ఆసక్తికర వాఖ్యలు చేశారు.దేశంలో ధర్మం,న్యాయం కోసం బిజెపి ప్రభుత్వం పనిచేస్తూందని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో రాబోయో రోజుల్లో బిజెపి అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేద ప్రజలందరికి ఇళ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు.గుంట నక్కలు అంత ఏకమైన కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని,ప్రధానమంత్రి నరేంద్రమోడిని కదల్చలేవని స్పష్టం చేశారు.ఈ బహిరంగ సభలో,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ,బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు,ఎమ్మెల్యే ఈటల రాజేందర్,నిజామాబాద్ ఎంపి ధర్మపూరి అరవింద్,అదిలాబాద్ ఎంపి సోయం బాపురావు మాజీ ఎంపి వివేక్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రదీప్ కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీరుద్రమదేవీ,బిజెపి నాయకులు,కార్యకర్తలు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**16-12-2022 శుక్రవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, మార్గశిర మాసం, కృష్ణ పక్షం, కార్తి మూల
అష్టమి రా.09-58; ఉత్తర తె.05-20
వర్జ్యం ఉ.11-29 ల 01-10
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ప్రారంభించిన పనులు వాయిదా.

**వృషభం:** శుభ కార్యాలకు హాజరవుతారు. వృథా ఖర్చులను నియంత్రిస్తారు.

**మిథునం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. మొండి బకాయిలు వసూలవుతాయి.

**కర్కాటకం:** సామాన్యంగా ఉంటుంది. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**సింహం:** ధర్మ రక్షణకై పాటుపడతారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలుసుకుంటారు. విలువైన వస్తువులు కొనుగోలు.

**తుల:** వృద్ధుల ఆరోగ్యం మెరుగవుతుంది. అకారణంగా మనోవేదనకు లోనవుతారు.

**వృశ్చికం:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. సామాన్య ధన లాభం పొందుతారు.

**ధనుస్సు:** బ్యాంకు రుణాలు మంజూరు. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**మకరం:** ఆర్థిక ఇబ్బందులుంటాయి. ప్రభుత్వ సంబంధమైన పనులు వాయిదా.

**కుంభం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మీనం:** చిరకాల కోరిక తీర్చుకుంటారు. కుటుంబంలో మనస్పర్థలకు ఆస్కారం.

**- పాలకుర్తి సంతోష శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నీరవ్‌మోడీకి గడ్డుకాలమే

### భారత్‌కు అప్పగించేందుకు సర్వంసిద్ధం

**లండన్, డిసెంబరు 15:** ఆర్థికనేరగాడిగా ముద్రపడి పరారీలో ఉన్న భారత వజ్రాలవ్యాపారి నీరవ్‌మోడీ భారత్‌కు అప్పగింతపై సుప్రీంకోర్టుకు వెళ్లాలన్న ఆలోచన బెడిసికొట్టింది. మోసం, మనీలాండరింగ్ అభియోగాలపై మోడీని భారత్‌కు అప్పగించాలని భారత ప్రభుత్వం బ్రిటన్‌ప్రభుత్వాన్ని అభ్యర్థించిన సంగతి తెలిసిందే. అక్కడి వెస్ట్‌మినిస్టర్ మేజిస్ట్రేట్‌కోర్టు, హైకోర్టు తర్వాత ఇపుడు సుప్రీంకోర్టుకుసైతం వెళ్లేందుకు నీరవ్‌మోడీ యత్నించారు. 51 ఏళ్ల గుజరాత్ వజ్రాల వ్యాపారి 2018లోనే భారత్‌నుంచి లండన్‌కు పరారయిపోయారు. పంజాబ్‌నేషనల్ బ్యాంకును 11 వేల కోట్ల రూపాయలకు మోసం చేసిన కేసులో ఆయనపై సిబిఐ, ఇడిలు దర్యాప్తు చేస్తున్న సంగతి తెలిసిందే. లండన్ హైకోర్టు తాజాగా ఆయన చేసిన విజ్ఞప్తిని తిరస్కరించింది. దీనితో భారత్‌కు అప్పగింత అత్యంత వేగం అవుతోంది. అలాగే నీరవ్‌మోడీ భారత్‌లో విచారణను ఎదుర్కొనక తప్పేటట్లులేదు. గతనెలలోనే ఆయన చేసిన అప్పీలును హైకోర్టు తిరస్కరించింది. దీనితో ఆయనకు ఇక మరొక ఆప్షన్ అనేది లేకుండాపోయింది. ఒకదశలో యూరోపియన్ మానవహక్కుల కోర్టును ఆశ్రయించేందుకు కూడా యత్నించారు. నీరవ్‌మోడీ మానసిక స్థితిపై తమకు పూర్తి స్థాయి సంతృప్తికరంగా ఉన్నట్లు విశ్వసిస్తున్నామని, ఆత్మహత్య చేసుకుంటారన్న కథనాలు కూడా న్యాయబద్ధం కాదని, ఇవి కేవలం ఆయన అప్పగింతను ఎగవేసేందుకు మాత్రమే చెపుతున్న కారణాలుగా హైకోర్టు వ్యాఖ్యానించింది. గతనెలలో ఆయనకు వ్యతిరేకంగా వచ్చిన తీర్పుపై నీరవ్‌మోడీ వాస్తవానికియుకె సుప్రీంకోర్టుకువెళ్లాల్సి ఉంది. అయితే అందుకు హైకోర్టు అంగీకరించాల్సి ఉంటుంది. ప్రజాప్రయోజనం ఈ వ్యాజ్యంలో ఉంటేనే అప్పీలుకు అంగీకరిస్తుంది.

భారత్‌లో మోడీ సిబిఐ, ఇడి కేసులదర్యాప్తులు ఎదుర్కొనాల్సి ఉంది. బ్యాం కింగ్ వ్యవస్థలోని లొసుగులను ఆసరాగాచేసు కుని ఎల్‌ఒయుల సాయంతో బ్యాంకును వేలాదికోట్లు మోసం చేసాయి. విదేశీ గిడుమతుల చెల్లింపులకు సంబంధించి బ్యాంకులు ఇచ్చే ఎల్వోయుల ఆధారంగానే ప్రభుత్వరంగ బ్యాంకు పంజాబ్‌నేషనల్ బ్యాంకును మోసం చేసారు. బ్యాంకు గ్యారంటీలు మోడీని స్వల్పకాలిక రుణాలు తీసుకునేందుకు తోడ్పాటునిచ్చాయి. భారత బ్యాంకుల విదేశీ శాఖలనుంచి స్వల్పకాలికరు ణాలుతీసుకుని ముడిసరుకు సరఫరాదారులకు చెల్లింపులుచేసే వెసులుబాటు లభించింది. ఆ తర్వాత ఆ సొమ్మును వివిధ రూపాల్లో అంటే డొల్లకంపెనీల సాయంతో తిరిగి ఆయనవద్దకే చేరింది.

# మైనర్లలోనూ పెరిగిపోతున్న లైంగిక హింస

## రాయ్‌పూర్‌లో ఎనిమిదేళ్ల చిన్నారిపై హత్యాచారం

**న్యూరాయ్‌పూర్, డిసెంబరు 15:** రాష్ట్ర రాజధానిలోనే లైంగిక అకృత్యాలు పెరిగి పోతున్నాయి. ఒకే భవనంలో నివసిస్తున్న ఇరుగుపొరుగు వారే ఈ అకృత్యాలకు తెగ బడుతున్నారు. అభంశుభం తెలియని చిన్నారులను సైతం లక్ష్యంగా చేసుకుంటున్నారు. 14 యేళ్ల బాలుడు ఎనిమిదేళ్ల చిన్నారిపై అత్యాచారం చేసినట్లు పోలీసులు తెలిపారు. సీనియర్ పోలీస్ అధికారి ప్రశాంత్‌అగర్వాల్ మాట్లాడుతూ ఎనిమిదేళ్ల బాలిక ఆచూకీ కనిపించడం లేదని ఈ నెల ఏడవ తేదీ తమకు ఫిర్యాదు అందిందని, ఈ ఫిర్యాదుపై దర్యాప్తు ప్రారంభించేందుకు కేసును రిజిస్టరు చేసామని బాలిక ఆచూకీ కోసం అన్వే షిస్తున్నట్లు తెలిపారు. ఐదురోజుల తర్వాత ఒక నిర్మానుష్య ప్రాంతంలో ఒక బాలిక మృతదేహం లభించిందని, ఈ ప్రాంతం ఆ కాలనీకి వెనుక భాగంలోనే ఉందని ఎస్‌హెచ్‌ఒ తెలిపారు. తదుపరి విచారణలో బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇతడు కూడా అదే భవనంలో నివసిస్తున్నట్లు తేలింది. నిందితుడు బాలికపై అత్యాచారంచేసి ఆమెను హత్య చేసినట్లు అంగీకరించాడు. ఈ ఘటనపై బిజెపి మద్దతుదారులు పెద్ద ఎత్తున నిరసనకు దిగారు. ప్రభుత్వం, పోలీసులు వైఫల్యం కనిపిస్తోందంటూ నినాదాలు చేసారు. సీనియర్ బిజెపి నేత సంజయ్ శ్రీవాస్తవ మాట్లాడుతూ ఈ సంఘటనకు ప్రభుత్వం, పోలీసులే బాధ్యులని దుయ్యబట్టారు.


తెలంగాణ ప్రభుత్వం
ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ శాఖ
ఫోన్ నెం.040-27153348 & 27172790

ఇ-టెండరు ప్రకటన నెం.1564/ESI/HL/SNR/స్టోర్స్/2022, తేది: 13.12.2022, రెండు బిడ్ పద్ధతిలో, బయో-మెడికల్ వేస్ట్ మేనేజిమెంట్ డిస్పోజల్ నిమిత్తం సమోదిత మరియు అనుభవం గల లైసెన్స్‌డ్ ఏజెన్సీల నుండి ఈ ఆసుపత్రికి ఇ-టెండర్ కోరబడుతున్నది. ఇ-మెయిల్ @ https://tender.telangana.gov.in పై 15.12.2022 నుండి 05.01.2023 సా.4.00 గం., చివరి తేది, ప్రిబిడ్ సమావేశం 27.12.2022 మ.12.00 గం.వద్ద కార్యాలయంలో జరుగును.

సం/- మెడికల్ సూపరింటెండింగ్ ESI హాస్పిటల్, సనత్‌నగర్, నాచారం-500076
DIPR.No.2683-DP/CL/Advt/1/2022-23, తేది: 15.12.2022



BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II
1st Floor, Triveni Complex, Abids, At: Hyderabad

**O.A. No. 822 of 2022**

Between
HDFC BANK LIMITED ...Applicant
AND
MR. ARJALA SRINIVAS MURTHY ...Defendant(s)

**SUMMONS BY WAY OF PAPER PUBLICATION**

To,
1. **Arjala Srinivas Murthy,** S/o. Gurumurthy Arjala, Age: 35 years, Occ: Private Employee, R/O. Plot No.13-1-88/1/8/A, Mothi Nagar, Erragadda, Hyderabad, Telangana-500018.
**Also At:** Arjala Srinivas Murthy, S/o. Gurumurthy Arjala, Age: 35 years, Occ: Private Employee, C/o. Plot No.13-1-88/1/8/A, Mothi Nagar, Erragadda, Hyderabad, Telangana-500018.
**Also at:** Arjala Srinivas Murthy, S/o. Gurumurthy Arjala, Age: 35 years, Occ: Private Employee, the Skyview Plots: 22-24 30/A, 31-33, Survey No. 83/1, Raidurgam Village, Sherilingampally, Rangareddy, Andhra Pradesh-500081 ....Borrower ...Defendant

Please take the summons in the above **O.A.No.822 of 2022** filed by the Applicant for Recovery of money of **Rs. 21,96,261.87Ps** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" Telugu Daily,** newspaper and posted the matter to **23.01.2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the Original application;
iii) You are restrained from dealing with or disposing of secured assets or such other pending hearing and disposal of the application for attachment of properties;
iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of assets over which security interest in created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
v) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets of other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **23.01.2023 at 10.30 a.m** at Debts Recovery Tribunal–II, 1stfloor, Triveni complex, Abids, Hyderabad – 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take notice that in case of default the Application will be heard and determined in your absence.
Given under my hand and seal of this Tribunal on this day **07th Day of December,2022.**
(By order of the Court)
Asst Registrar
Debts Recovery Tribunal – II, Hyderabad


జనవరి 24 నుంచి 31 వరకు

## జెఇఇ మెయిన్-2023 నోటిఫికేషన్‌ను జారీ చేసిన ఎన్‌టిఎ

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** దేశంలోని ఎన్‌ఐటీలు, ఐఐటీల్లో ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్(జేఈఈ) మెయిన్-2023ని జనవరి 24 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను జనవరి 12 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నట్టు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ) ప్రకటించింది. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఎన్‌టీఏ గురువారం జారీ చేసింది. జేఈఈ మెయిన్-2023ని రెండు సెషన్‌లలో నిర్వహించనున్నారు. మొదటి సెషన్‌ను జనవరిలో రెండో సెషన్‌లో ఏప్రిల్ లో నిర్వహించనున్నారు. అనంతరం జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను నిర్వహిస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 15 నుంచి జనవరి 12 వరకు స్వీకరించనున్నారు. 12 జనవరి వరకు ఫీజు చెల్లించడానికి అవకాశం కల్పించారు. జనవరి రెండో వారంలో పరీక్షలను నిర్వహించే నగరాలను ప్రకటిస్తారు. అడ్మిట్ కార్డులను జనవరి 3వ వారంలో డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పిస్తారు. జేఈఈ మెయిన్-2023ని మొత్తం 13 భాషల్లో నిర్వహించనుంది.


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము
జిల్లా కలెక్టర్ వారి కార్యాలయము, సంగారెడ్డి జిల్లా
లేఖ సంఖ్య జి2/409/2021 తేది:1.12.2022

**ఫారం -VII**
(చట్టం 30/2013 యొక్క సెక్షన్ 19(1) మరియు రూల్ 25 సబ్ రూల్ (1)ను చూడగలరు)
**(డిక్లరేషన్ / రూఢి ప్రకటన)**

ఈ దిగువ చూపబడిన సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, మంగంపేట్ గ్రామంలో గల భూమి మొత్తం విస్తీర్ణం ఎ.4.00 ఏకరముల భూమి సర్వే నెం.55 ప్రజా ప్రయోజనార్థం అనగా పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేయుటకై భూసేకరణ చట్టంలోని 30/2013 ప్రకారం సేకరించుటకు గాను తెలంగాణ ప్రభుత్వం / కలెక్టర్ గారు భావించడం జరిగింది.

తదనుగుణముగా పై ప్రాజెక్టు కోసం కొద్ది హెచ్చు తగ్గులతో సంగారెడ్డి జిల్లా, జిన్నారం మండలం, మంగంపేట్ గ్రామంలోని విస్తీర్ణం ఎ.4.00 ఏకరముల భూమి ఈ దిగువ చూపిన ప్రకారం సేకరించుటకు గాను డిక్లరేషన్ (రూఢి ప్రకటన)ను జారీ చేయనైనది.

గ్రామము: మంగంపేట్ మండలము:జిన్నారం జిల్లా :సంగారెడ్డి

| క్ర. సంఖ్య | సర్వే నెం. | టైటిల్ రకం | భూమి రకం | సేకరించే విస్తీర్ణం (ఎ.గుం) | ప్రయోజనం గల వ్యక్తి పేరు మరియు చిరునామా | హద్దులు: ఉత్తరం | దక్షిణం | తూర్పు | పడమర | [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 55/4/1 | అసైన్డ్ భూమి | మెట్ట | 2.00 | కుమ్మరి దుర్గయ్య తండ్రి శంకరయ్య | [illegible] | సర్వే నెం. 55 | [illegible] | సర్వే నెం. 55 | - | - |
| 2 | 55/4/2 | అసైన్డ్ భూమి | మెట్ట | 2.00 | కుమ్మరి జంగమ్మ భర్త నర్సయ్య | [illegible] | సర్వే నెం. 55 | [illegible] | సర్వే నెం. 55 | - | - |
| మొత్తం విస్తీర్ణం | | | | 4.00 | | | | | | | |

| చెట్లు: రకం | సంఖ్య | కట్టడాలు: విధము | కట్టడము విస్తీర్ణము |
|---|---|---|---|
| - | | -- | |

భూసేకరణ, చట్టంలోని సెక్షన్ 15 (కేంద్ర చట్టం. 30/2013) ప్రకారం సంబంధిత వ్యక్తుల నుండి వచ్చిన అభ్యంతరాలను పరిశీలించిన పిదప ఇట్టి డిక్లరేషన్ (రూఢి ప్రకటన) జారీ చేయనైనది. ఈ భూసేకరణ వల్ల ఎవరూ నిర్వాసితులు కావడం లేదు మరియు రాష్ట్ర ప్రభుత్వ మెమో నెం. No. 449/IP&INF/A2/2021-2, పరిశ్రమలు మరియు వాణిజ్య (ఐపి & ఐఎన్‌ఎఫ్) శాఖ, తేది: 01-12-2021 ప్రకారం సదరు భూసేకరణ సామాజిక ప్రభావిత మదింపు మినహాయింపు క్రిందకు వస్తుంది మరియు ఇట్టి మెమోను తెలంగాణ రాజపత్రము నెం.259, తేదిం 10.12.2021 నందు ప్రచురించనైనది.

భూసేకరణ తలపెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, రాతిపలక మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షంలో వాటిని స్వీకరించడం జరుగుతుంది లేనిచో స్వీకరించబడవు.

భూసేకరణ చేయుచున్న పై భూముల యొక్క ప్లాను భూసేకరణ అధికారి మరియు రాజస్వ మండల అధికారి, సంగారెడ్డి వారి కార్యాలయములో ఏదైనా పని దినము నాడు పని వేళలలో చూసుకోవచ్చును.

సం/- తహశీల్దార్ జిన్నారం మండలం | సం/- రెవెన్యూ డివిజనల్ అధికారి, సంగారెడ్డి | సం/- అదనపు జిల్లా కలెక్టర్ సంగారెడ్డి జిల్లా | సం/- జిల్లా కలెక్టర్ సంగారెడ్డి జిల్లా
DIPR RO.No.997/LA/PP/Agency/Advt1/2022-23



తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
నిట్ నెం.60/2022-23/ABD/BB/NIT/986 తేది: 15.12.2022
1. హైదరాబాదులోని జియాగూడ, చిక్కడపల్లి, బంజారాహిల్స్ మరియు లంగర్‌హౌజ్ ప్రాంతాలలో 02.01.2023న వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని సెక్యూరిటీ గ్రిల్‌తో బ్యారికేడింగ్ ఏర్పాటు మరియు ఇతర ఏర్పాట్లు: ECV రూ. 4,62,875/-. డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 15.12.2022న మ.2.30గం.లు. డౌన్‌లోడ్ ముగింపు తేది: 19.12.2022న మ.2.00గం.లు. బిడ్ తెరచు తేది: 19.12.2022న మ.2.30గం.లు. ఫోన్ నెం. 040-29700814/సెల్ నెం. 94408 18113. తదుపరి వివరములను 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://www.tender.telangana.gov.in పై చూడవచ్చును.
సం/-. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (R&B) అసెంబ్లీ డివిజనుల విభాగము, హైదరాబాద్.
DIPR.No.2675-DP/CL/Advt/1/2022-23 తేదీ: 15.12.2022


# దండకారణ్యంలో మావోయిస్టుల చొరబాట్లకు అడ్డుకట్ట



## ఆలుబాకలోని క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన డిజిపి మహేందర్‌రెడ్డి

## సరిహద్దుల్లో నిరంతర నిఘా, ప్రజల భాగస్వామంతో ముందుకు వెళ్తాం: డిజిపి

**వెంకటాపురం(నూగూరు), డిసెంబరు 15, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆలుబాకలో నూతనంగా నిర్మించిన క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభించడానికి గురువారం దండ కారణ్యంలో డిజిపి మహేందర్‌రెడ్డి పర్యటించారు. ప్రత్యేక చాపర్‌లో ఇక్కడికి చేరుకున్న ఆయన.. మొదటగా ఇక్కడ ఏర్పాటు చేసిన నూతన క్యాంప్ కార్యాలయం ప్రారంభించిన అనంతరం తెలంగాణ, చత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో తెలంగాణ పోలీసులు అనుసరించాల్సిన వ్యూహం పట్ల దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రమంతా మావోయిస్టురహిత రాష్ట్రంగా ఉంచ డానికి తెలంగాణ పోలీస్‌లు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఇందులో భాగంగానే ఆది లాబాద్ నుండి కొత్తగూడెం వరకు రాష్ట్ర సరిహద్దులు మొత్తం అంతా ప్రతి క్షణం నిఘా ఉంచుతూ ఎక్కడ నుంచి మావోయిస్టులు చొరబడకుండా స్థానిక ప్రజలతో మమేకమై భాగస్వామ్య పద్ధతిలో ప్రజల సహకారంతో అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అప్పుడే ఇక్కడ ప్రజల అభివృద్ధి సాధ్యం, దానితోనే వీరి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని అన్నారు. వారి భాగసామ్యంతో ముందుకు వెళ్తున్నామని డిజిపి అన్నారు. ఇందులో భాగంగానే ములుగు జిల్లాలో పర్యటిస్తామని, జిల్లావ్యాప్తంగా పోలీసుల పనితీరు పరిశీలిస్తామని ఇక్కడ పనిజేస్తున్న పోలీసుల పనితీరు పట్ల అయన సంతృప్తి వ్యక్తం చేయడంతోపాటు జిల్లా ఎస్పీ సంగ్రామ్‌సింగ్‌పాటిల్‌ను అయన అభినందించారు. ఇక్కడి పర్యటన అనంతరం అయన నేరుగా ప్రత్యేక చాపర్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంకు చేరుకున్నారు.

### డిజిపి పర్యటన నేపథ్యంలో భారీ బందోబస్తు

దండకారణ్యంలో డిజిపి పర్యటన నేపథ్యంలో జిల్లా పోలీస్ యంత్రాంగం భారీ బందో బస్తు ఏర్పాటు చేసింది. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడంతోపాటు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు. ఈ కార్యక్రమంలో అయనతోపాటు ఎడిజిపిలు (గ్రేహౌండ్స్) శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, ఐజిపిలు ప్రభాకర్‌రెడ్డి, మహేష్ లడ్డా, ఎస్పీ సంగ్రామ్‌సింగ్ పాటిల్, ఎఎస్‌పి అశోక్‌కూమార్, సిఐ శివప్రసాద్, ఎస్సైలు తిరుపతి, ఆర్ అశోక్ పాల్గొన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన
"ఇ" నిట్. నం. 34/E-in-C (R&B), SR&CRN/CRN/2022-23 తేది: 13.12.2022
1. రంగారెడ్డి జిల్లాలో ఒక రోడ్ పనికి మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో రెండు రోడ్ పనులకు (2వ పిలుపు) ఆన్‌లైన్ టెండర్ కోరబడుతున్నవి టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మరియు తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద పొందవచ్చును. చివరి రోజు 27.12.2022 సా. 5.00గం. వరకు.
సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) తరపున స్టేట్స్ రోడ్స్ & CRN.
DIPR.No.2674-DP/CL/Advt/1/2022-23 తేదీ: 15.12.2022


# తెలంగాణలో వంట గది.. మహారాష్ట్రలో బెడ్‌రూం

**సరిహద్దు గ్రామాల్లో విచిత్ర పరిస్థితి**
**రెండు రాష్ట్రాల్లోనూ ఓట్లు**
**తెలంగాణ నుండే ఎక్కువ పథకాలతో లబ్ధి**

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** వివిధ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో వివాదాలు చెలరేగుతున్నాయి. ఇటీవల మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రా మధ్య సరిహద్దు వివాదం తారాస్థాయికి చేరుకోవడంతో చివరకు కేంద్రం జోక్యం చేసుకునే పరిస్థితి వరకూ వచ్చింది. ఇప్పుడు అదే పరిస్థితి తెలంగాణ, మహా రాష్ట్రల మధ్య కూడా వివాదం వచ్చే ప్రమాదం పొంచి ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. సాధారణంగా నివాసం ఏదో ఒక రాష్ట్రంలో ఉండటం సహజం. అలాగే ఇళ్లు కూడా ఒకే రాష్ట్రం పరిధిలో ఉంటాయి. కానీ తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతాల గ్రామాల్లో మాత్రం విచిత్ర పరిస్థితి నెలకొంది. వంట చేసుకునే కిచెన్ రూం తెలంగాణలో ఉంటే, పడుకునే బెడ్ రూం మహారాష్ట్ర పరిధిలోకి రావడం విశేషం. ?ఇలా ఒకే ఇల్లు రెండు రాష్ట్రాల సరిహద్దులోకి రావడంతో అక్కడ నివాసం ఉండే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈవిధంగా దాదాపు 14 గ్రామాల ప్రజలు తమను ఏదో ఒక రాష్ట్రంలో కలపాలని డిమాండ్ చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే తెలంగాణ సరిహద్దు మహారాష్ట్ర జిల్లా చంద్రపూర్‌లోని మారుమూల జివటీ తాసీల్ పరిధిలో ఉన్నాయి. భౌగోళికంగా ఈ గ్రామాలు మహారాష్ట్రలో ఉన్నప్పటికీ అవన్నీ తెలంగాణపైనే ఎక్కువగా ఆధారపడుతున్నాయి. తెలంగాణ రాష్ట్రానికి చెందిన పథకాలు ఈ గ్రామాల్లోనూ వర్తిస్తున్నాయి. ఇక రెండు రాష్ట్రాల ఓటరు జాబితాల్లో సైతం ఈ గ్రామాల ప్రజల పేర్లు ఉన్నాయి. ఇలా రెండు గుర్తింపులతో ఇక్కడి ప్రజలు జీవిస్తున్నారు. ఇక చంద్రపూర్ జిల్లాలోని మహారాజ్‌గూడ గ్రామంలో ఉత్తమ్ పవర్, చందు పవర్ అన్నదమ్ములు. కుటుంబం అంతా ఒకే ఇంట్లో కలిసి నివసిస్తున్నారు. అయితే ఈ ఇళ్లు మాత్రం రెండు రాష్ట్రాల పరిధిలోకి వస్తుండటం గమనార్హం. ఒకే ఇంటిలో వంట గది తెలంగాణలో ఉంటే బెడ్ రూం మాత్రం మహారాష్ట్ర పరిధిలోకి వచ్చింది. మొత్తం 10 గదులు ఉండే ఇంటిలో నాలుగు గదులు తెలంగాణ రాష్ట్రంలో ఉంటే 6 గదులు మహారాష్ట్రలో ఉన్నాయి. 1969లో సరిహద్దు సర్వే చేసినప్పుడు తమ ఇంట్లో సగం మహారాష్ట్రలో, మిగిలిన సగం తెలంగాణలో ఉందని ఉత్తమ్ పవార్ తెలిపారు. రెండు రాష్ట్రాల గ్రామ పంచాయితీలకు పన్నులు చెల్లిస్తున్నామని, అలాగే తెలంగాణ ప్రభుత్వ పథకాల కింద మరిన్ని ప్రయోజనాలను పొందుతున్నట్లు తెలిపారు. ఈవిధంగా ఆయా గ్రామాల ప్రజలు మహారాష్ట్ర కన్నా తెలంగాణ పథకాలే తమకు ఎక్కువగా వరిస్తున్నాయని చెబుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు బంధు, కల్యాణలక్ష్మి తదితర పథకాలతో ఈ గ్రామాల ప్రజలు లబ్ధి పొందుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం నుండే రోడ్లు, భవనాలు, పాఠశాలలను నిర్మించిందని అంటున్నారు ఈ గ్రామాల ప్రజలు తెలంగాణలో చేరేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతూన్నారు. మరోపక్క ఈ సరిహద్దు సమస్యతో గ్రామాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయనే వాదన ఇక్కడి ప్రజల్లో బలంగా ఉంది. ఆయా గ్రామాల అభివృద్ధి మాది కాదంటే మాది కాదని రెండు రాష్ట్రాలకు చెందిన కొందరు ప్రజాప్రతినిధులు తమను పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.

# ఎన్ఇపికి వ్యతిరేకంగా మిలిటెంట్ పోరాటాలు

- మధ్యాహ్న భోజనం అమలు, యుజిసి కొనసాగింపుపై తీర్మానాలను ఆమోదించాం
- ఎస్ఎఫ్ఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ(బీజేపీ) రూపొందించిన జాతీయ విద్యా విధానం (ఎన్ఈపీ)-2020కి వ్యతిరేకంగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) మిలిటెంట్ పోరాటాలు చేయనుందని సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి మయూక్ బిస్వాస్ తెలిపారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో విద్యార్థి సంఘం ఎన్నికలను నిర్వహించడం లేదన్నారు. విద్యార్థి సంఘం ఎన్నికలు లేకపోతే సరైన నాయకులు తయారయ్యే అవకాశం ఉండదన్నారు. సీఏఏకి వ్యతిరేకంగా తీర్మానం చేశామని.. కామన్ యూనివర్సిటీ ఎంట్రన్స్ టెస్ట్(సీయూఈటీ)కి వ్యతిరేకంగా తీర్మానం చేశామని, విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లలో ప్రజాస్వామ్య వాతావరణం ఉండాలని పేర్కొంటూ మరో తీర్మానం, ఒకే భాష అమలుపై, పెరుగుతున్న నిరుద్యోగాన్ని తగ్గించాలని కోరుతూ తీర్మానాలు చేసినట్టు తెలిపారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభల సందర్భంగా ఆయన గుజరాత్ ఎస్ఎఫ్ఐ నాయకురాలు సత్యే షా, జమ్మూ అండ్ కాశ్మీర్ రాష్ట్రానికి చెందిన యూసుఫ్‌తోపాటు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు, హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నేత జాన్ బషీర్‌తో కలిసి గురువారం ఓయూలో మీడియాతో మాట్లాడారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బలవంతంగా జాతీయ విద్యా విధానం-2020 అమలుకు చర్యలు తీసుకుంటుందని మయూక్ విమర్శించారు. ఈ ప్రయత్నాలను విరమించుకోకుంటే దేశ వ్యాప్తంగా మిలిటెంట్ పోరాటాలు తప్పవని హెచ్చరించారు. చాలా రాష్ట్రాల్లో విద్యార్థి సంఘం ఎన్నికలను రద్దు చేశారని.. దీనివల్ల భవిష్యత్‌లో దేశానికి నికార్సైన నాయకత్వం కరువు అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. గుజరాత్ మోడల్ విద్యా విధానం అంటూ ప్రచారం చేస్తూన్నారని.. గుజరాత్ మోడల్ అంటే ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడమేనని.. ఇదే జరిగితే విద్యా వ్యవస్థ ధ్వంసం అయ్యే ప్రమాదం ఉందన్నారు. కేంద్రం రూపొందించిన ఎన్ఈపీ-2020 ద్వారా కార్పొరేట్ శక్తులకు విద్యను అప్పగించడమేనని మండి పడ్డారు. ఎంఫిల్, పీహెచ్‌డీ చేసే మైనారిటీ విద్యార్థులకు ఇచ్చే మౌలానా ఆజాద్ నేషనల్ ఫెలోషిప్(ఎంఏఎన్ఎఫ్)ను రద్దు చేసిందని గుర్తు చేశారు. ఎన్ఈపీతో స్టేట్‌బోర్డులు రద్దు అవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. స్టేట్ బోర్డులు రద్దు అయితే రాష్ట్రాల్లోని విద్యార్థులకు నష్ట జరుగుతుందన్నారు. ఎన్ఈపీ అంటే నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ(ఎన్ఈపీ) కాదని.. నేషనల్ ఎక్స్‌క్లూజీవ్ పాలసీ(జాతీయ తొలగింపు విధానం)గా రూపొందించారని మయూక్ బిస్వాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.




ఎస్ఎఫ్ఐ మహాసభల్లో జాతీయ విద్యా విధానానికి ప్రత్యామ్నాయ విద్యా విధానంపై చర్చించామన్నారు. దానిని ప్రచారంలోకి తీసుకెళ్తామన్నారు. మీడియా సమావేశంలో గుజరాత్ ఎస్ఎఫ్ఐ నాయకురాలు సత్యే షా మాట్లాడుతూ గుజరాత్‌లో గత రెండేళ్లలో 6 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేశారని తెలిపారు. విద్యార్థుల సమస్యలపై పోరాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులపై కేసులు పెడుతున్నారని అన్నారు. గత 4 సంవత్సరాల్లో 13 పర్యాయాలు సీబీఎస్ఈ పేపర్లు తీకయయ్యాయని తెలిపారు. జమ్మూ అండ్ కశ్మీర్ విద్యార్థి నాయకుడు యూసఫ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 370 ఆర్టికిల్ రద్దు తరువాత నియంతృత్వం పెరిగిపోయిందన్నారు. రాష్ట్రంలోని ప్రజలు విద్యార్థులు ప్రజాస్వామ్యంలో ఉన్నట్టుగా లేదని.. జైల్లో ఉన్నట్టుగా ఉందన్నారు. తమ రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు అనుమతి లేదని.. కాబట్టి టాము జమ్మూ అండ్ కశ్మీర్ స్టూడెంట్ ఫెడరేషన్ పేరుతో కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.


BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD

OA No. 767 of 2022
BETWEEN :
Axis Bank Ltd.. ...Applicant
And
Mrs. Gangisetti Sridevi & Ors ...Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
3. **M/s. KSR Properties Private Limited Rep. by its Managing Director Mr. K. Ramana Reddy** Having its office at H. No.16/19, Flat No.301 Mahalaxmi Nivas, Sagar Society, Road No.2, Banjarahills, Hyderabad - 500034 **Also at: M/s. KSR Properties Private Limited** Flat No.401, # 272/3 RT, Padmaja Apt's S. R. Nagar, Hyderabad - 500038 **Also at: KSR Properties Private Limited** # 4/A, 9th Main, Sadashiva Nagar Bangalore - 560080. **(Defendant No.3)**
4. **M/s. K. Ramana Reddy S/o. Not known to the applicant** R/o. H. No.16/19, Flat No.301, Mahalaxmi Nivas, Sagar Society, Road No.2, Banjara hills, Hyderabad - 500034 **(Defendant No.4)**

Please take the summons in the above **O.A. No.767/2022** filed by the applicant for recovery of money of **Rs.47,11,977/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" & "Hindu"** daily newspaper and posted the matter **16/01/2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **16/01/2022 at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence
**Given under my hand and seal of this Tribunal on this day 30th of November,2022.**
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal -II, Hyderabad.



BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II
AT : TRIVENI COMPLEX, 1ST FLOOR, ABIDS, HYDERABAD

OA No. 766 of 2022
BETWEEN :
Axis Bank Ltd.. ...Applicant
And
Mr. Ireni Anil Narsing Rao & Ors.....Defendant/s
SUMMONS BY WAY OF PAPER PUBLICATION

To,
3. **M/s. KSR Properties Private Limited Rep. by its Managing Director Mr. K. Ramana Reddy** Having its office at H. No.16/19, Flat No.301, Mahalaxmi Nivas, Sagar Society, Road No.2, Banjarahills, Hyderabad - 500034. **Also at: M/s. KSR Properties Private Limited, Flat No.401,** # 272/3 RT, Padmaja Apt's S. R. Nagar, Hyderabad - 500038. **Also at: KSR Properties Private Limited,** # 4/A, 9th Main, Sadashiva Nagar, Bangalore - 560080. **(Defendant No.3)**
4. **M/s. K. Ramana Reddy S/o. Not known to the applicant,** R/o. H. No.16/19, Flat No.301, Mahalaxmi Nivas, Sagar Society Road No.2, Banjara hills, Hyderabad - 500034 **(Defendant No.4)**

Please take the summons in the above O.A. No.766/2022 filed by the applicant for recovery of money of **Rs.32,96,387/-** against you. The Hon'ble Tribunal ordered summons to you by way of paper publication in **"VAARTHA" & "Hindu"** daily newspaper and posted the matter **16/01/2023.**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under;
(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest in created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(V) You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are hereby required to show cause on **16/01/2022 at 10.30 a.m.** at Debts Recovery Tribunal - II, 1st Floor, Triveni Complex, Abids, Hyderabad - 500001, in person or by an Advocate duly instructed as to why the relief prayed for should not be granted.
Take Notice that in case of default the Application will be heard and determined in your absence
**Given under my hand and seal of this Tribunal on this day 30th of November,2022.**
(By order of the Court)
Registrar
Debts Recovery Tribunal -II, Hyderabad.



hmda
హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ
4వ అంతస్తు, స్వర్ణజయంతి కమర్షియల్ కాంప్లెక్స్, అమీర్‌పేట, హైదరాబాద్.
HMDA చట్టం 2008 యొక్క విభాగం 15(3) క్రింద బహిరంగ ముసాయిదా ప్రకటన
(Lr.No.MED0060012113354/CLU/Plg/TS-iPASS/HMDA/2022 తేది: 07.12.2022)
HMDA చట్టం 2008 యొక్క విభాగం 15 ఉప-విభాగం (3) ద్వారా సంక్రమించిన అధికారాలను వినియోగించేందుకుగాను, G.O.Ms.No.33, MA & UD తేది:24.01.2013లో ప్రకటింపబడిన మాస్టర్ ప్లాన్ MDP 2031 యందలి భూములకు దిగువ మార్పులు చేసి ఉపయోగానికి ప్రతిపాదింపబడినది. రంగారెడ్డి జిల్లా, కొత్తూరు (మం), కొడిచర్ల (గ్రా)లోని సర్వే నెం.లు 4, 4/1/2 ల యందలి 13192.78 చ.మీ. విస్తీర్ణం గల సైటు ప్రస్తుతం G.O.Ms.No.33, MA & UD తేది: 24.01.2013 యందలి MDP-2031 ద్వారా ఆర్షిత ఉపయోగ జోన్‌గా తెలుపబడినది. దానిని ప్రస్తుతం 'ఆరెంజ్ కేటగిరీ' క్రింద ఒరల్ డిస్టిల్లింగ్ తయారీ యూనిట్‌ను నెలకొల్పేందుకుగాను తయారీ వినియోగ ప్రాంతంగా ప్రతిపాదించబడుచున్నది. దీని యొక్క వివరములు వెబ్‌సైట్లు http://gazette.telangana.gov.in// మరియు http://hmda.gov.in// పై లభ్యంగా గలవు. పై ప్రతిపాదనపై ఏదేని వ్యక్తి లేదా సంస్థ నుండి అభ్యంతరములు/సలహాలు పరిశీలించబడును. వారు అట్టి అభ్యంతరములు/సలహాలను రాతపూర్వకంగా M.C. HMDA వారికి లేదా ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ సచివాలయము, హైదరాబాదు వారికి ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి ఏడు (7) రోజులలోపుగా తెలుపుకొనవచ్చును.
DIPR No.10174-PP/CL/Advt/1/2022-23 తేది: 15.12.2022 సం/- చీఫ్ ప్లానింగ్ అధికారి, ప్లానింగ్, HMDA.



F.No. 17(22)/2022-PL/NGT
భారత ప్రభుత్వం
పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వ శాఖ
పాలసీ మరియు లా డివిజన్
NGT సెల్
లెవెల్ -III- జల్ వింగ్
ఇందిరా పర్యావరణ్ భవన్
జోర్ బాగ్ రోడ్, అలిగంజ్ న్యూఢిల్లీ - 03.

నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ (NGT) లో అయిదు (05) జుడిషియల్ సభ్యుల ఖాళీ పోస్టుల భర్తీ కొరకు పర్యావరణ, అటవీ, మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ దరఖాస్తులు కోరుతోంది.
అర్హతలు, ఆఫీస్ నిబంధనలు, వయో పరిమితి, సర్వీస్ కండిషన్‌లు వగైరాలు మినిస్ట్రీ యొక్క వెబ్ సైటు www.moef.gov.in పై అందుబాటులో ఉన్నాయి.
పైన పేర్కొన్న మినిస్ట్రీ వెబ్ సైటు నుండి దరఖాస్తు ఫారంతో సహా ప్రకటన వివరాలను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.
ప్రచురణ తేదీ 12.01.2023 (అర్ధరాత్రి) నుండి నాలుగు వారాలు మినిస్ట్రీలో దరఖాస్తులు దాఖలు కొరకు చివరి తేదీ అయి ఉన్నది. అన్ని దరఖాస్తులు జతపరిచే పత్రాలతో సహా, సంబంధిత అభ్యర్థులు ఆన్‌లైన్‌లో మాత్రమే policyand-lawmef@gov.in కు ఇ-మెయిల్ ద్వారా పంపవలెను. మంత్రిత్వశాఖ దరఖాస్తుల దాఖలుకు ఏ ఇతర పద్ధతిని పరిగణించదు మరియు గడువు తేదీ మరియు సమయందాటిఅందిన ఏ దరఖాస్తును ప్రక్రియకు అనుమతించదు.
CBC 13101/11/0023/2223



BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD – 2
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD -500001
AT: HYDERABAD

Case No. O. A. / 394 / 2022
**Indusind Bank Limited, Secunderabad Branch**
**Laxmi, 1-8-448, S.P. Road,Begumpet, Secunderabad.**
**Rep. by its Deputy Vice President and Authorized Signatory**
**Devaraj Varadaraj, s/o Devaraj,** ................ **Applicant**
**AND**
**M/s. Coverit Flair & Others** .... **Defendants**
**SUMMONS BY WAY OF SUBSTITUTE SERVICE / PAPER PUBLICATION**
**TO,**
1. **Mr. Awad Bin Hamza,** S/o. Late Abdullah Ahmad Bin Hamza, House No. 12-2-330/B/3, New MCH No. 19, Murad Nagar, Hyderabad-500028 **(Def.No.3)**
2. **Mr. Omar Bin Hamza,** S/o. Late Abdullah Ahmad Bin Hamza, MCH No. 12-2-831/54, APHB No.60-MIGH, Mehdipatnam, Hyderabad-500028**(Def.No.5)**
3. **Mrs. Saleha Sultana,** W/o. Mr. Omar Bin Hamza, MCH No. 12-2-831/54, APHB No.60-MIGH, Mehdipatnam, Hyderabad-500028**(Def.No.7)**
4. **M/s. Coverit More,** Rep by its Partners, Shop No. 21 & 22, APHB Complex, Mojamjahi Market, Hyderabad-500001 **(Def No.8)**
5. **M/s. Coverit,** House No. 12-2-330/B/3, New MCH No. 19, Murad Nagar, Hyderabad-500028 **(Def.No.10)**

Take notice that the above applicant has instituted an application under section 19 of Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of **Rs.1,48,72,159.51/-** together with interest, costs and other reliefs.
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are hereby directed to appear on **25.01.2023 at 10.30 AM** before the Registrar, **Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Palace heights Building, Abids, Hyderabad,** in person or by an Advocate duly instructed as to why the reliefs prayer for should not be granted.
Take notice that in case of default the application will be hear and determined in your absence.
**GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS THE 13th DAY OF DECEMBER 2022.**
**DEBTS RECOVERY TRIBUNAL-II**
**FIRST FLOOR, TRIVENI COMPLEX,**
**PALACE HEIGHTS BUILDING, ABIDS,**
**HYDERABAD-500 001.**



BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL, HYDERABAD – 2
1ST FLOOR, TRIVENI COMPLEX, ABIDS, HYDERABAD -500001
AT: HYDERABAD

Case No. O. A. / 428 / 2022
**Indusind Bank Limited, Secunderabad Branch**
**Laxmi, 1-8-448, S.P. Road,Begumpet, Secunderabad.**
**Rep. by its Deputy Vice President and Authorized Signatory**
**Devaraj Varadaraj, s/o Devaraj,** ................ **Applicant**
**AND**
**M/s. Coverit Enterprises & Others** .... **Defendants**
**SUMMONS BY WAY OF SUBSTITUTE SERVICE / PAPER PUBLICATION**
**TO,**
1. **Mr. Awad Bin Hamza,** S/o. Late Abdullah Ahmad Bin Hamza, House No. 12-2-330/B/3, New MCH No. 19, Murad Nagar, Hyderabad-500028 **(Def.No.3)**
2. **Mr. Omar Bin Hamza,** S/o. Late Abdullah Ahmad Bin Hamza, MCH No. 12-2-831/54, APHB No.60-MIGH, Mehdipatnam, Hyderabad-500028**(Def.No.5)**
3. **Mrs. Saleha Sultana,** W/o. Mr. Omar Bin Hamza, MCH No. 12-2-831/54, APHB No.60-MIGH, Mehdipatnam, Hyderabad-500028**(Def.No.7)**
4. **M/s. Coverit More,** Rep by its Partners, Shop No. 21 & 22, APHB Complex, Mojamjahi Market, Hyderabad-500001 **(Def No.8)**
5. **M/s. Coverit Flair,** Rep by its Proprietor, House No. 20-4-199/2/A, 7Utility Complex, Shah Ali Banda, Hyderabad-500065. **(Def No.9)**
6. **M/s. Coverit,** House No. 12-2-330/B/3, New MCH No. 19, Murad Nagar, Hyderabad-500028 **(Def.No.10)**

Take notice that the above applicant has instituted an application under section 19 of Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for recovery of **Rs.2,32,38,534.49/-** together with interest, costs and other reliefs.
In accordance with sub-section (4) of Section 19 of the Act, you the defendants are directed as under: -
(i) to show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii) you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv) you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of your business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) you shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the Bank or financial institutions holding security interest over such assets.
You are hereby directed to appear on **25.01.2023 at 10.30 AM** before the Registrar, **Debts Recovery Tribunal-II, 1st floor, Triveni Complex, Palace heights Building, Abids, Hyderabad,** in person or by an Advocate duly instructed as to why the reliefs prayer for should not be granted.
Take notice that in case of default the application will be hear and determined in your absence.
**GIVEN UNDER MY HAND AND SEAL OF THIS TRIBUNAL ON THIS THE 13th DAY OF DECEMBER 2022.**
**DEBTS RECOVERY TRIBUNAL-II**
**FIRST FLOOR, TRIVENI COMPLEX,**
**PALACE HEIGHTS BUILDING, ABIDS,**
**HYDERABAD-500 001.**

వార్త

రచయితతో అరగంట సేపు మాట్లాడే అవకాశం గనుక దొరికితే ఆయన రాసిన గ్రంథాన్ని చదవను.

-ఉడ్రోవిల్సన్


# ఆర్థిక నేరాలను అరికట్టలేమా?

కుల,మత, వర్గ, లింగ భేదాలు లేకుండా అందరికి సమానంగా వర్తించే విధంగా శాసనాలతో రాజ్యాంగాన్ని రూపొందించారు మన రాజ్యాంగ నిర్మాతలు. అవి నిష్పక్షపాతంగా అమలు చేస్తారని ఆశించారు. కానీ అవి అమలు చేయాల్సిన కొందరు అధికారులు రాజకీయ ఒత్తిడికిలో లొంగో, లేదా దక్షిణలకు ప్రలోభపడో చట్టాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటారని ఆనాడు వారు ఊహించ లేకపోయారేమోననిపిస్తున్నది. ఫలితంగా వందలాది కరుడుగట్టిన నేరస్తులు ప్రజలను వంచించి కోట్లాది రూపాయలు దోచుకుంటున్న వైట్‌కాలర్ నేరస్తులు తప్పిం చుకోగలుగుతున్నారు. సమర్థవంతంగా దర్యాప్తు జరిపి పటిష్టంగా రికార్డులు తయారు చేసి, అవసరమైన సాక్ష్యాలను కోర్టుముందు నిలబెట్టి నేరాన్ని రుజువు చేయడంలో అధికారులు అంతగా సఫలీకృతం కాలేకపోతున్నారు. మరికొన్ని సందర్భాల్లో అధికారులు సకల అస్త్రాలుపడి కోర్టుల ముందుకు రుజువుకు సర్వం సిద్ధం చేసినప్పుడు ప్రభుత్వమే మోకాలడ్డుతున్నది. ఇలాంటి పాలకుల చర్యల వల్ల సమర్థవంతంగా దర్యాప్తు చేసే అధికారుల్లో నిస్పృహ పెంచుతున్నది. దీనికితోడు అప్పటి పరిస్థితులకు అనుగుణంగా తయారు చేసిన సిఆర్‌పిసి, ఐపిసి నిబంధనలను కాలానుగుణంగా సవరించాలనే పోలీసు అధికారుల వాదన కూడా సమంజసమే. అయితే ఉన్న నిబంధనలను, చట్టాలను ఏమేరకు నిష్పక్షపాతంగా అమలు చేస్తున్నారన్నదే ప్రశ్న. ధనిక, పేద తేడాలు లేకుండా చిత్తశుద్ధితో ఎంతవరకు వ్యవహరిస్తున్నారన్నదే ముఖ్యం. ఏ అండ లేని నిరుపేదలు పోలీసుస్టేషన్‌కు వస్తే ఎలా వ్యవహరిస్తారో ప్రత్యేకంగా చర్చించాల్సిన అవసరం లేదు. దేశంలో అనేక బోగస్ కంపెనీలు పెట్టి లక్షలాదిమంది అమాయకుల కష్టార్జితాన్ని కోట్లలో కొల్లగొట్టి బోర్డులు తిప్పేస్తే జీవితకాలంపాటు సంపాదించుకున్న డబ్బు పోగొట్టుకొని న్యాయం చేసేవారు లేక బాధితుల వేదన అరణ్యరోదనగా మారి కొందరు ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారు. తెలుగురాష్ట్రాలను తీసుకున్నా ఇలామోసం చేసే ఫైనాన్స్, చిట్టీ కంపెనీలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఒకటి, రెండు కోట్లుకాదు.వందల, వేలకోట్లు మోసం చేస్తున్నాయి. ఇందులో రికవరీ మాట ఎలా ఉన్నా నిందితుల్లో పదిశాతం మందిపై కూడా పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలా కన్పించడం లేదు. ఇరవైఐదు లక్షల రూపాయలు మొదలుకొని రెండువేల కోట్ల రూపాయల వరకు మోసం చేసిన కంపెనీల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడంలో నిందితులను పట్టుకొని బాధితులకు న్యాయం చేయడంలో దర్యాప్తు అధికారులు ఆశించిన మేరకు పని చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి.ఇక ప్లాట్ల అమ్మకాల్లో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. ఒకే ప్లాట్‌ను ఇద్దరి, ముగ్గురికి అమ్మడంతోపాటు ఫ్రీలాన్స్ పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేయడం లాంటి మోసాలు భారీగానే జరుగుతున్నాయి.చాలా వరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేకపోతున్నారు. ఏదోరకంగా డబ్బు సంపాదించగలిగితే తమను ఎవరూ ఏమీ చేయలేరనే భావన రోజురోజుకు పెరిగిపోతున్నది. అందుకే ఒకరిని చూసి, ఒకరు పోటీపడి ప్రజలను మోసం చేసి కోటీశ్వరులు అయిపోతున్నారు. కొందరు పోలీసు స్టేషన్‌కు వెళ్లితే న్యాయం సంగతి ఎలావున్నా అసలు కేసు నమోదు చేసుకోవడానికి కూడా అధికారులు ఇష్టపడడం లేదు. మమ్మల్ని అడిగి ఇచ్చావా? ఇచ్చేటప్పుడు తెలివి లేదా? లాభం వస్తే మా వద్దకు వచ్చేవాడివా? అంటూ ప్రశ్నల వర్షంకురిపించి బాధితుడు మళ్లీ పోలీసుస్టేషన్‌కు రాకుండా చేసి పంపుతున్నారు. అంతేకాదు ఇది పూర్తిగా సివిల్ తగాదా అని, జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, కోర్టుకు వెళ్లి కేసు పెట్టి వసూలు చేసుకోమని సలహాలిస్తున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయి. తాజాగా హైదరాబాద్ నగరంలో సాహితీ ఇన్‌ఫ్రాటెక్ వెంచర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో దాదాపు 2500మందిదాకా తొమ్మిది వందల కోట్లకుపైగా వసూలు చేసినట్లు ఆర్థిక నేరాల విభాగం అధికారులు వెల్లడించారు.సంగారెడ్డిజిల్లా హమీర్ పూర్‌గ్రామంలో సాహితీ శరవాని ఎలైట్ పేరుతో ప్రాజెక్టు ప్రారంభిస్తున్నట్లు ప్రకటించారు. ఇరవై మూడు ఎకరాల్లో ముప్పైఎనిమిది అంతస్తులతో పది అపార్ట్‌మెంట్లు నిర్మిస్తున్నట్లు ప్రపంచస్థాయి వసతులతో తక్కువ ధరకే నిర్మిస్తామని ఫ్రీలాన్స్ ఆఫర్ అంటూ పదిహేడువందల మంది దగ్గర ఐదువందల తొమ్మిదికోట్లు వసూలు చేశారు.అప్పటి నుండి వాయిదాలు వేసుకుంటూ వస్తూ బాధితులు సంఘంగా ఏర్పడి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఎండిని అరెస్టుచేసి దర్యాప్తు చేస్తున్నారు.ఇదేకాదు ఇలాంటి కేసులు ఎన్నో ఉన్నాయి. ఇక సైబర్ నేరాలకు అంతేలేకుండాపోతున్నది. పెరిగిన నేరాలతోపాటు పోలీసుల బాధ్యతలు పెరిగిపోయాయనే అనడంలో సందేహం లేదు. ముఖ్యంగా విఐపి బందోబస్తులో అధికసమయం గడుపుతున్నారు. ఆయాప్రాంతాల్లో దోపిడీలు జరుగుతున్నా, అరాచక శక్తులు విజృంభించడంతోపాటు శాంతి భద్రతలు క్షీణించినా పర్వలేదు కానీ ఒక్క విఐపి పర్యటనలో ఏమాత్రం పొరపాటు జరిగినా తమ ఉద్యోగానికి ముప్పుతప్పదన్న భావనతోనే ప్రజాసమస్యలను విస్మరించి నేతల సేవవైపు మొగ్గుచూపుతున్నారు.అందుకే సాధ్యమైనంతవరకు ఇలాంటి ఫిర్యాదులు నమోదు చేసుకోవడానికి ఇష్టపడడం లేదు.వాస్తవంగా చూస్తే ఈ ఫైనాన్స్ కంపెనీలు కానీ, చిట్‌ఫండ్ కంపెనీలు కానీ వేలాది మందిని మోసం చేస్తున్న విషయం, అవి ఆరంభించినప్పటి నుంచే స్థానిక పోలీసులకు తెలియకుండాపోయే అవకాశం లేదు. అప్పుడే సమాచారం సేకరించి ఆ సంస్థలకు అన్ని అనుమతులు ఉన్నాయా? నిర్వాహకుల పూర్వచరిత్ర ఏమిటి? తదితర వివరాలు సేకరించి వారిపై పటిష్టమైన నిఘాపెడితే ఇలాంటి పరిస్థితులు రాకపోవచ్చు.



కలాలు చాలా ప్రమాదకరమైన పరికరాలు. కత్తుల కంటె పదునైనవి. కొరడాలు, కడ్డీల కంటె లోతుగా గాయపరుస్తాయి.


జాన్ టేలర్



యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని, భ్రమల్లో పడిపోతారు.

అరిస్టాటిల్

## ప్రజావాక్కు



### దొంగల భయం

ఈ మధ్య దొంగల బెడద ఎక్కువయింది. రాత్రిళ్లు తాళం వేసి ఉన్నఇళ్లల్లో, దుకాణాల్లో చొరబడుతున్నారు. గ్రామాల్లో కంటె చిన్న పట్టణాల్లో ఇలాంటి దొంగతనాలు జరుగుతున్నాయి. పట్టణాల్లోని అపార్టుమెంట్లలో కూడా తాళం వేసి ఉన్న ప్లాట్లలో తాళాలుపగులగొట్టి దొంగలు దొరికిన కాడికి దోచుకుపోతున్నారు.పోలీసువ్యవస్థను బలోపేతం చేశామని చెప్పుకుంటున్న ప్రభుత్వవర్గాలుదీనికి సమాధానం ఏం చెబుతారు? ముఖ్యంగా దొంగలు తాళంవేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకుంటున్నారు. మహారాష్ట్ర, బీహార్, ఒడిశా తదితర రాష్ట్రాల నుండి మన రాష్ట్రానికి దొంగలు చేరుకుంటున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.మీ బంగారు గొలుసును మీరు జాగ్రత్తగా ఉంచుకునే తెలివి లేకపోతేఎలా? ఇకనైనా పోలీసులు తమ తీరును మార్చుకుని, దొంగతనాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి. అంతేకాకుండా పోలీసులు కూడా గస్తీ తిరగాలి.

-జి.అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### వీడ్కోలు విజయాలు

ఒక ఉద్యోగి సంస్థను వీడిపోయే ముందు సహోద్యోగులు పెద్ద ఎత్తున సభను ఏర్పాటు చేసి ఆ ఉద్యోగిని ఘనంగా సన్మానించి ఇంటికి పంపుతారు.ఒక క్రీడాకారుడు రిటైర్మెంట్‌కి ముందు అంటే చిట్ట చివరి మ్యాచ్‌ను ఎలాగోలా గెలిచితమ సహచర ఆటగాడికి ఆ విజయాన్ని బహుమతిగా ఇవ్వాలనుకుంటారు. రాజకీయాలలోను ఇలా జరుగుతూ ఉంటుంది. గుజరాత్‌లో చివరిసారిగా నరేంద్రమోడీ నాయకత్వంలోని బిజెపికి ఘనవిజయాన్ని అందించాలనుకున్నారుప్రజలు గంపగుత్తగా ఓట్లువేశారు.మోడీమొహాన్ని చూసి ఎందరో అనామకులను గెలిపించారు. 156 మంది ఎమ్మెల్యేలను ఎన్నుకునిబిజెపికి అధికారాన్ని అందించారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### రోస్టర్ పాయింట్ ఆరు

ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో ఆరోవ రోస్టర్ పాయింట్ అంధులకు సంబంధించింది. దీనినిప్రస్తుతం అంధ మహిళలకు కేటాయించడం జరిగింది. ఈ విధానం ద్వారా అంధ మహిళలు లేని చోట అదే విధంగా బ్యాక్‌లాగ్‌లో పెట్టడం జరుగుతుంది. దానిని జనరల్ అంధులకు కేటాయించినట్లయితే న్యాయం జరుగుతుంది. దీనిని అంధపురుషులకు కూడా కేటాయించాలి.ఆరోవ రోస్టర్ మహిళలకు కాకుండా జనరల్ రోస్టర్‌గా మార్చి నిరుద్యోగులకు న్యాయం చేయాలి.

-రాపాక రవీందర్, వరంగల్

### ప్రభుత్వానికి తలవంపులు కాదా?

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద మన రాష్ట్రానికి 182632 ఇళ్లు మంజూరు కాగా, గత ప్రభుత్వం 46721 ఇళ్లు నిర్మించగా, గత మూడు సంవత్సరాల్లో కేవలం ఐదు ఇళ్లు మాత్రమే నిర్మించడం పాలకుల చిత్తశుద్ధికి అద్దంపడుతున్నది. కేంద్రంఇచ్చే నిధులు కూడా సద్వినియోగం చేసుకోకపోతే ఈ ప్రభుత్వం వలన ఇక పేదలకు ఒరిగిందేముంది? కనీసం ఇప్పటి నుంచి అయినానిర్మాణాలను వెంటనే చేపట్టి మంజూరు అయిన గృహాల నిర్మాణం వేగవంతం చేయాలి. అలాగే గత ప్రభుత్వంలో మొదలు పెట్టి 80,90 శాతం నిర్మాణం పూర్తి చేసుకున్న టిడ్కో గృహాలు కూడా వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అందచేయాలి. పేద, మధ్యతరగతి వర్గాలకు గూడు సమకూర్చడంలో ఉదాసీనత తగదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### అపరిశుభ్ర రైల్వేస్టేషన్లు

తెలంగాణ రాష్ట్రంలోని అతిపెద్ద రైల్వేడివిజన్ అయిన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుండి లింగంపల్లి వరకు వెళ్లే ఎంఎంటిఎస్ రైలుమార్గంలోని వివిధ స్టేషన్లో చెత్తాచెదారం టన్నుల కొద్దీ నిల్వఉండిదుర్వాసనను వెదజల్లడంతో ఆ మార్గంగుండా ప్రయాణించే రైలుప్రయాణికులు ముక్కులు మూసుకొని వెళుతున్నారు. ప్రతిరోజు సికింద్రాబాద్ స్టేషన్ నుండి లింగంపల్లి వరకు వెళుతున్న ఎంఎంటిఎస్ రైలు లక్షలాది మందిని తమతమ గమ్యస్థానాలకు చేర్చుతుంది. అందులో భాగంగా సికింద్రాబాద్ స్టేషన్ నుండి లింగం పల్లి వరకు గల వివిధ స్టేషన్లో ట్రాక్ పక్కకు విపరీతంగా చెత్తాచెదారం ప్లాస్టిక్ సంచులు, కాగితాలు వాటర్ బాటిళ్లు గుట్టలుగా పేర్కొని దుర్వాసన వెదజల్లుతుంది. ఇకనైనా అధికారులు స్పందించి ఆ మార్గంలోని స్టేషన్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### నాణ్యతా ప్రమాణాలు పాటించాలి!

నాడు-నేడు కార్యక్రమం కింద నిర్మిస్తున్న కట్టడాలు, పనులు నాసిరకంగా ఉంటున్నాయి.కేంద్రం ఇస్తున్న నిధులతో చేపట్టిన వివిధ పనుల నాణ్యతపై సరైన తనిఖీలు లేకపోవడం, బిల్లులు సకాలంలో చెల్లించకపోవడంతో గుత్తేదారులు నాసిరకం నిర్మాణాలతో సరిపెడుతున్నారు. ఇలాంటి పనుల వలన ఎలాంటి ప్రయోజనం లేకపోగా ప్రజాధనం దుర్వినియోగం అవుతుంది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలి. ప్రజలకు నమ్మకం కలిగించేలా ఉండాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రిజర్వేషన్ల పెంపు రాజ్యాంగ సమ్మతమే

**రాష్ట్ర ప్రభుత్వం గమనించవలసిన అంశమేమంటే రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీలకు ఇతర వర్గాలతో సంబంధం లేకుండా వారి జనాభా నిష్పత్తి ప్రకారం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు కల్పించింది. ఇందులో రాజ్యాంగపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. ఈ విషయం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచడం జరిగింది. కావున కేంద్ర అనుమతి అవసరం లేకుండానే ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగానే ఎస్సీ,ఎస్టీలకు పెరిగిన జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుటకు అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి.**

బైరి వెంకటేశం మోచి

జాతీయ సమైక్యత దినోత్సవం రోజున ముఖ్యమంత్రి గిరిజనుల రిజర్వేషన్‌లను పదిశాతానికి పెంచుతామని, అందుకు వారం రోజుల్లో జీవో కూడా ఇస్తామని, అంతేకాకుండా గిరిజన బంధును కూడా త్వరలోనే ప్రకటిస్తామని, భూమిలేని వారికి భూమిని ఇస్తామని ప్రకటించారు. ఏడేళ్ల క్రితమే గిరిజనులకు పది శాతంరిజర్వేషన్లు కేటాయించాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విధంగానే ప్రస్తుత జనాభా నిష్పత్తి ప్రకారం దళితుల రిజర్వేషన్లను 20శాతానికి పెంచుతూ అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపాలని దళిత సమాజం కోరుకుంటుంది. జనాభా పెరిగినప్పటికీ అందుకు తగిన రిజర్వేషన్ శాతాన్ని పెంచకపోవడం వల్ల దళితులు అందులో ముఖ్యంగా ఉపకులాలు తీవ్రంగా నష్టపోతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న రిజర్వేషన్లు ప్రస్తుతం బిసిలకు 27శాతం, ఎస్సీలకు 15శాతం, ఎస్టీలకు ఆరు శాతం, మైనార్టీలకు నాలుగు శాతం ఈడబ్ల్యుఎస్‌కు పది శాతం మొత్తం 62శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయి. పక్కనే ఉన్న తమిళనాడు రాష్ట్ర రిజర్వేషన్ కోటను తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం ద్వారా 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న సందర్భంలో తెలంగాణ రాష్ట్రం అందుకు మినహాయింపు కాదని ప్రజలు మేధావులు భావిస్తున్నారు. తమిళనాడు రాష్ట్రం చేసిన విధంగా రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో చేర్చాలంటూ రాష్ట్రపతి ఆమోదం కోసం బిల్లును రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపింది. తమిళనాడులో రెండు దశాబ్దాలుగా 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్నారు. ఐదునుంచి ఆరు రాష్ట్రాలు 50 శాతానికిపైగా రిజర్వేషన్లు కల్పిస్తున్నాయి. తెలంగాణకు ఎలా నిరాకరిస్తారు? అంటూ ముఖ్యమంత్రి ప్రశ్నించారు. తమ అభ్యర్థనను కేంద్రం అంగీకరించని పక్షంలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని కూడా ఆయన గతంలో ప్రకటించారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు కల్పించడంలో రాజ్యాంగపరమైన అడ్డంకి లేదని, కొత్త కోటాను 9వ షెడ్యూల్లో చేర్చేందుకు పోరాడతామని స్పష్టం చేశారు. కానీ ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం గమనించవలసిన అంశమేమంటే రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీలకు ఇతర వర్గాలతో సంబంధం లేకుండా వారి జనాభా నిష్పత్తి ప్రకారం పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుకునే అవకాశాన్ని రాష్ట్రాలకు కల్పించింది. ఇందులో రాజ్యాంగపరంగా ఎలాంటి అడ్డంకులు లేవు. ఈ విషయం రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరచడం జరిగింది. కావున కేంద్ర అనుమతి అవసరం లేకుండానే ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న విధంగానే ఎస్సీ,ఎస్టీలకు పెరిగిన జనాభా నిష్పత్తికి అనుగుణంగా రిజర్వేషన్లు పెంచుటకు అసెంబ్లీ తీర్మానం చేసి అమలు చేయాలి. ఎస్సీ,ఎస్టీల రిజర్వేషన్ల శాతాన్ని పెంచుతూ ఓవరాల్‌గా అన్ని వర్గాల రిజర్వేషన్లు కలిపి యాభై శాతం దాటిన పక్షంలో యాభై శాతం దాటకూడదనే నిబంధన రాజ్యాంగంలో ఎక్కడా లేనప్పటికీ ఇందిరాసాహ్నీ కేసులో సుప్రీంకోర్టు పెట్టిన నిబంధన అడ్డు వస్తుంది. కాబట్టి తమిళనాడు తరహాలో ఈ రాష్ట్రంలో అమలు చేయబడే రిజర్వేషన్ల శాతాన్ని తొమ్మిదవ షెడ్యూల్‌లో పొందుపరచాలని కేంద్రంపై ఒత్తిడి చేయవలసిన అవసరం ఉన్నది. మొత్తంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ బద్ధంగా దళితులకు వారి జనాభా నిష్పత్తిప్రకారం రిజర్వేషన్ల శాతాన్ని పెంచి అత్యంత వెనుకబడి, వివక్షకు గురవుతున్న దళితులకు న్యాయం చేయాలి. జనాభా దామాషా ప్రకారం ఎస్సీ ఉప కులాలకు న్యాయం జరిగే విధంగా ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలి.ఈ మధ్యకాలంలోనే కేంద్రప్రభుత్వ పెద్దలు కూడా ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గతంలోనే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని అసెంబ్లీ తీర్మానం చేసికేంద్రానికి పంపిన సందర్భాన్ని గుర్తుచేస్తూ ఇదే అంశంపై గత 2020 సంవత్సరం ఆగస్టు నెలలో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ దావీందర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అరుణ్ మిశ్రా సారథ్యంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం తీర్పునిస్తూ ఎస్సీ రిజర్వేషన్లకు సంబంధించి వర్గీకరణ చేసే అధికారం పార్లమెంటుకు మాత్రమే ఉందని రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం లేదని 2004లో ఇవి చెన్నయ్య వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం తీర్పునివ్వగా



గత సంవత్సరం జస్టిస్ అరుణ్‌మిశ్రా సారథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆనాటి తీర్పును విభేదిస్తూ ఎస్సీలను వర్గీకరించి వారిలో వెనుకపడ్డ కులాల వారికి రిజర్వేషన్లు కల్పించే అధికారం రాష్ట్రాలకు ఉందనే విషయాన్ని తేల్చిచెప్పింది. సమాజంలో సామాజికంగా విద్యావిషయకంగా అత్యంత వెనుకబడ్డ కులాలకు చెందిన వారిని అభివృద్ధి చెందేవిధంగా, ఈ కులాల వారు సమాజంలో సమానస్థాయికి చేరుకునేందుకు భారత రాజ్యాంగం ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన విషయం అందరికీ విదితమే. కానీ స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచిపోయినా ఈ వర్గాల ప్రజలు నేటికి కూడా అసమానతలు ఎదుర్కొంటున్నారు. ఆర్టికల్ 34!(2)లో ఉన్న ఎస్సీకులాలన్నింటికి సమానంగా రిజర్వేషన్ వర్తిస్తుంది. కాబట్టి కొన్నికులాలకు ప్రాధాన్యత ఇచ్చి మిగిలిన వాటిని విస్మరించడం తగదు. తరతరాలుగా ఆ వెనుకబడిన కులాలు ఇలానే వెనుకబాటుతనంతోనే మిగిలిపోవాలా అనే పరిస్థితి ఏర్పడింది. ఈ రిజర్వేషన్ ఫలాలు అందని కులాల వారు నేటికీ నిరుపేదలుగానే ఉన్నారు.రిజర్వేషన్ ఫలాలు నేటికీ కూడా కింది స్థాయి వరకు చేరడం లేదు. ఎస్సీలలోని కొన్ని సంపన్న శ్రేణి కులాలు మొత్తం రిజర్వేషన్లను తామే అనుభవిస్తుండడం వల్ల ఇది తప్పకుండా సామాజిక అసమానతలకు దారితీస్తున్న విషయాన్ని అనేక నివేదికలు తెలియచేస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని అధికరణాలు 14,15,16,338,341,342,342ఎలు ఎంతో ప్రాధాన్యత కలిగినవి. రిజర్వేషన్ల లక్ష్యం అసమానతలు తొలగించడమే. అలాంటిది కల్పించిన రిజర్వేషన్లలోనే అసమానతలు ఏర్పడడం అత్యంత ఆందోళన కలిగిస్తున్న విషయం.ఆకలితో ఉన్న ప్రతి మనిషికి అన్నం పెట్టాల్సిందే అన్నది రాజ్యాంగ అంతిమ లక్ష్యం.కావున ఏకజాతి వారమన్న నెపంతో బలవంతంగా సంపన్న శ్రేణి వారు మాత్రమే రిజర్వేషన్ ఫలాలు పొందడం సరికాదని ఈ సమస్యపై రాజ్యాంగ రక్షకులుగా ఉన్న సుప్రీంకోర్టు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఈ అసమానతలను తొలగించి అందరికళ్లు తుడవాలి. గత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2000 నుండి 2004 సంవత్సరం వరకు అమలు జరిగిన ఎస్సీ వర్గీకరణ వల్ల ఎస్సీలలో ఉన్నకొన్ని కులాలతోపోల్చితే మిగిలిన 57 ఉపకులాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురైన విషయాన్ని అనేక నివేదికలు వెల్లడిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ కులాల జనాభా 63,60,158 లక్షలు ఉన్నారు. ఇందులో ఇతర కులాల వారు కూడా ఉన్నారు. 2014 తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి 2014-15 నుండి 2020-21 సంవత్సరం వరకు తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీకార్పొరేషన్ రుణాలు పొందిన శాతాన్ని గమనిస్తే 34 శాతం జనాభా కలిగిన ఎస్సీ ఉపకులాలు కేవలం 7.4 శాతం రుణాలను మాత్రమే పొందారు.ఎస్సీకులాలలో ఉన్న కొన్ని నిర్దిష్ట కులాలవారు మాత్రమే అధికంగా రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నట్లు అనేక నివేదికలు చెబుతున్నాయి. అస్పృశ్యత వెనుకబాటుతనాల నుండి బయటపడిన కులాలవారు ఇంకా రిజర్వేషన్లు పొందుతున్నారు.మరి మిగిలిన కులాల వారికి రిజర్వేషన్లు ఎలా చేరేది? కులం,వృత్తి, దారిద్ర్యం ఇవన్నీ ఒకదానితో మరొకటి ముడి వేసుకుని ఉన్నవి. రిజర్వేషన్లు అందరికీ చెందాలి. సంఖ్యాపరంగా జీవన స్థితిగతుల ఆధారంగా కులాలను వర్గీకరించాలని అప్పుడే అట్టడుగు కులాలకు న్యాయం జరుగుతుంది. ఆర్టికల్ 16(న), ఆర్టికల్ 342ఎ ప్రకారం వెనుకబడ్డ వర్గాలను ఎబిసిడి వర్గాలుగా విభజించినప్పుడు ఎస్సీ,ఎస్టీలకు మరో పద్ధతి అనుసరించడం సమ్మతికాదని, నిరాదరణకు గురైన వర్గాలను గుర్తించి వారి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకొని అసమానతలు తొలగించే క్షేత్రస్థాయి బాధ్యత ప్రభుత్వానిదే అని, ఇందుకోసం 'పంపిణీ-న్యాయ విధానం' ద్వారా వర్గీకరణ చేయాలని, రిజర్వేషన్ శాతంలోనే కొంత కేటాయించి సమన్యాయం చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని, జాబితాలోని మిగిలిన కులాలకు అన్యాయం జరగకుండా ఎస్సీలవర్గీకరణ జరపవచ్చని ధర్మాసనం తీర్పు ఇచ్చింది.ఇటీవల కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో ఉన్న రాజకీయ సమీకరణాలు దృష్టిలో పెట్టుకుని రాజ్యాంగ సవరణ ద్వారా ఆర్టికల్ 341కు క్లాజ్ 3ను చేర్చుతూ వర్గీకరణ అంశాన్ని రాష్ట్రానికే పరిమితం చేస్తూ అమలు చేస్తామని హామీనివ్వడాన్ని కూడా గమనించాలి. ఒకవైపు సుప్రీంకోర్టుతీర్పు, మరోవైపు కేంద్ర ప్రభుత్వ ప్రకటనను గమనించాల్సిన అవసరం ఉంది.ఒకవేళ కేంద్ర ప్రభుత్వమే పార్లమెంట్‌లో బిల్లుపెట్టి రాజ్యాంగ సవరణ ద్వారా ఎస్సీ వర్గీకరణను అమలు చేసే క్రమంలో ఈరాష్ట్రంలో 22లక్షల జనాభా కలిగిన అత్యంత వెనుకబడిన ఎస్సీ 57ఉపకులాలను దృష్టిలో పెట్టుకుని, అవసరమైతే నిపుణుల కమిటీ వేసి పూర్తి విచారణ జరిపి పైన వివరణలో తెలిపిన విధంగా అన్ని కులాలకు సామాజిక న్యాయం చేయాలి.ఈరాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ జరిగితే ఎస్సీలలో అత్యంత వెనుకబడిన ఉపకులాలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలి. ●

# ప్రజా చైతన్యంతోనే అవినీతికి అంతం

అంబీరు శ్రీకాంత్

జట్‌స్పీడు రైలు, ఐదొందల మైళ్లు, అవినీతి వేగం ముందు అదెంత! అని ఒక కవి అన్నది మన కండ్ల ముందు జరుగుతున్న వాస్తవమే. చేతులు తడపనిదే ఏ ఒక్క ప్రభుత్వ కార్యాలయంలో పనయ్యే పరిస్థితులు లేవు. కరోనా మహమ్మారి వ్యాధిని మించి అవినీతి అనే వ్యాధి విశ్వవ్యాప్తమైందని చెప్పొచ్చు. ఇక సామాన్యుడు స్వతహాగా వెళ్లే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు అయ్యే పరిస్థితులు దరిదాపుల్లో అసలే లేవు అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అంతర్జాతీయ సంస్థ ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ అధ్యయనం ప్రకారం ప్రభుత్వ కార్యాలయాల్లో 75 శాతం ప్రజానీకం డబ్బులు చెల్లించే తమ పనులు చేయించుకుంటున్నారు. మన రాష్ట్రంలో అయితే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి తారాస్థాయికి చేరింది. ప్రతీ రోజు అవినీతి అధికారులు, సిబ్బంది ఎసిబికి పట్టుబడటం షరా మామూలు అయిపోయింది. పతాక శీర్షికల్లో ఇందుకు సంబంధించిన వార్తలు వస్తూనే ఉన్నాయి. అయినప్పటికీ కొందరు అధికారులు లంచాలు తీసుకోవడంలో ఏమాత్రం వెనుకడుగు వేయడం లేదు. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాల్లో అయితే ప్రతీ చిన్న పనికి మామూళ్లు ముట్టచెప్పాల్సిందే. లేదంటే ఆ పనులు ఎక్కడికక్కడ ఆగిపోవడం



ఖాయం అనేది బహిరంగ సత్యం. ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు, అధికారులు అవినీతికి పట్టుబడటం చాలా కాలం నుంచి జరుగుతున్నది. కానీ దేశ భవిష్యత్తును మార్చే విద్యార్థులను తయారు చేసే పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నవారు టీచర్లు అవినీతికి పాల్పడుతూ ఎసిబికి పట్టుబడటం ఇటీవల సంచలనమైంది. తెలంగాణలోని జనగామజిల్లాలో ఒక పాఠశాలలో పిజిటి టీచర్ అదే స్కూల్‌లో పనిచేస్తున్న స్వీపర్ నుంచి రూ.18వేలు లంచం తీసుకోవడం కలకలం రేపింది. ఉపాధ్యాయ వృత్తిలో అవినీతికి అసలు తావులేదని ఇన్నాళ్లు టీచర్లు చెప్పిన మాటలు ఈ ఘటనతో నీటిమూటలయ్యాయి. దేశవ్యాప్తంగా అవినీతికి వ్యతిరేకంగా ఇప్పటికే పలు సంస్థలు కృషిచేస్తున్నాయి. అయినప్పటికీ ప్రజలకు సంపూర్ణస్థాయిలో అవినీతి నిరోధకశాఖ అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. టోల్‌ఫ్రీ నెంబర్ గురించి జనాలలో విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రజల్లో ప్రశ్నించే తత్వాన్ని పెంపొందించాలి. ఫలితంగా ఆటోమెటిక్‌గా అధికారుల్లో జవాబుదారీతనం వచ్చి అవినీతి క్రమంగా తగ్గుముఖం పడుతుంది. లంచం తీసుకోవడంతోపాటు ఇవ్వడం కూడా నేరమేనన్న భావన ప్రజల్లో ప్రబలంగా రావాలి. ప్రజా చైతన్యంతోనే అవినీతి అంతం సాధ్యమవుతుంది. ●

# ప్రజాస్వామ్య పరిపాలనలో ఏదీ జవాబుదారీతనం?

డాక్టర్ ఆర్.ఆదిరెడ్డి

ప్రజాపరిపాలన సమర్థవంతంగా, సార్థకంగా, ఆకాంక్షలు, డిమాండ్లు సాధించే కోణంలో ప్రజలకు దగ్గరగా చేయవలసి ఉంటుంది. అలాంటి పరిపాలనని సుపరిపాలన అని అంటారు.రాజనీతివేత్తల నిర్వచనం ప్రకారం ఉన్న వ్యవస్థ మరింత ఉన్నతంగా తీర్చిదిద్దడానికి అన్ని రంగాలలోనూ అత్యున్నత స్థాయికి చేరుకునే క్రమాన్ని సుపరిపాలన లేదా రాజనీతిజ్ఞుల ఆలోచనకు ప్రతిరూపం అని పరిపాలన విశ్లేషకులు అభిప్రాయపడుతుంటారు. అధికారానికి వచ్చిన ప్రతి పార్టీ కూడా మెరుగైన పరిపాలన అందిస్తానని, రైతే రాజు అని, తాము కేవలం ప్రజాసంపదకు కాపలా ఉండి ప్రజలను ప్రభువులు చేస్తామని మాయమాటలు చెప్పి అధికారానికి వచ్చిన సందర్భాలు అనేకం. అయితే ప్రజలకు వ్యతిరేకంగా చేసిన పరిపాలనను ఎదుర్కొని పోరాడి ఆ పాలకులను మట్టికరిపించిన అనుభవాలు కూడా భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థలో కూడా కొన్నింటిని చూడవచ్చు. కనుక ఏ పార్టీ కూడా ప్రజల ఆకాంక్షలు డిమాండ్ల కనుసన్నల్లోనే పనిచేయాలి. కానీ ఆధిపత్యం అహంకారం, నిరంకుశత్వం పునాదిగా పని చేయడానికి సిద్ధపడితే ప్రజల చేతిలో పరాభావం, శిక్ష తప్పదు అని గ్రహించడం శ్రేయస్కరం. ఎందుకంటే ఇది ప్రజాస్వామ్యం. నేడు కాకపోయినా రేపైనా ప్రజలు తమ హక్కులను గుర్తిస్తారు. అవసరమైన పోరాటాలు చేస్తారు అనేదే ప్రజల విశ్వాసానికి ప్రాతిపదిక. తెలంగాణ రాష్ట్ర సాధనలో తనదైన కోణంలో పనిచేసి సకల జనుల సహకారంతో రాష్ట్రాన్ని సాధించిన టిఆర్‌ఎస్ పార్టీ ప్రజలు వివిధ సందర్భాల్లో తెలంగాణ సెంటిమెంట్‌పైన ఇచ్చిన ఆదరాభిమానాలు మద్దతును సాకుగా తీసుకొని జాతీయస్థాయి రాజకీయాలను నడపడానికి గత రెండు,మూడు మాసాలుగా భారత రాష్ట్ర సమితి పేరుతో కార్యకలాపాలు కొనసాగించడానికి చేస్తున్న ప్రయత్నాలు అందరికి తెలిసినవే. ఏ పార్టీ నాయకత్వంలో ఉన్నా ఎగరాల్సినది జాతీయ జెండానే కదా! టిఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే రైతు ప్రభుత్వం ఏర్పడుతుందని చేసిన ప్రకటనలో దేశానికి ప్రధానిగా రైతు నాయకుడు ఉంటారా? అని సందేహం రాకమానదు. ఇక దేశ పరిపాలనకు సంబంధించిన అనేక అంశాలపైన పాలసీలు ఏర్పాటు చేస్తామని ఎజెండా రూపకల్పన చేసి మరింత మెరుగైన పరిపాలన అందిస్తామని చేసిన సూచన కూడా సందేహాస్పదమే. ఎందుకంటే దేశంలో 300కుపైగా ఉన్నటువంటి ప్రభుత్వరంగ సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభమైనటువంటి ప్రైవేటీకరణ ఇటీవల కాలంలో సుమారుగా 90శాతం ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్‌పరమైనట్లు అనేక మంది మేధావులు చేస్తున్న ప్రకటనలను పరిశీలిస్తే రాబోయే బిఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను తిరిగి పునరుద్ధరించడానికి సిద్ధంగా ఉన్నదా? ఎందుకంటే తెలంగాణ రాష్ట్రంలో ఖాయిలాపడినటువంటి అనేక పరిశ్రమలను తిరిగి తెరవకపోగా ప్రభుత్వరంగంలో పరిశ్రమలు స్థాపించిన దాఖలా అసలే లేదు. ప్రైవేట్ రంగంలో ఐటి పరిశ్రమలను మాత్రమే ప్రోత్సహిస్తూ ప్రభుత్వరంగాన్ని నిర్లక్ష్యం చేసిన విషయం అందరికి తెలిసిందే. కేవలం ఐటి పరిశ్రమలను మాత్రమే నమ్ముకుంటే వ్యవసాయ పారిశ్రామిక రంగాలకు సంబంధించిన అనుబంధ ఉత్పత్తులకు సంబంధించి పరిశ్రమలు కనుక ప్రభుత్వరంగంలో నిర్మించకపోతే ఉపాధిని కోల్పోతాం. ఉత్పత్తులు సరిపోవు.అవసరాల కోసం దిగుమతిపైన ఆధారపడవలసి వస్తుంది. తెలంగాణ ప్రభుత్వం అధికారానికి వచ్చేనాటికి పదివేల కోట్ల ఆదాయం కలిగినటువంటి మద్యం దుకాణాలు అబ్కారిశాఖ ఎనిమిది సంవత్సరాల అనంతరం 30వేల కోట్లకు ఆదాయం చేరుకున్నదే కానీ అంతకుమించిన అనర్థాలు, అత్యాచారాలు, హత్యలు, హింసదోపిడీ, ఆత్మహత్యలు చిన్నాభిన్నమైన కుటుంబాలను చూసినప్పుడు మద్యం వల్ల ఎన్ని కుటుంబాలు విచ్ఛిన్నమైనవో ఆలోచిస్తే తెలంగాణ రాష్ట్రసమితి ప్రభుత్వం ఎవరికి మేలు చేసిందో అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సింగరేణి సంస్థలో 49శాతంగా ఉన్నటువంటి కేంద్ర వాటాను అమ్మివేయడానికి వేలం పాడుతున్న సందర్భంలో ప్రతిపక్షాల నిరసన కంటి తుడుపు మాత్రమే కావడంతో ప్రైవేటీకరణ ప్రక్రియ దేశంలో వేగవంతమై ప్రజలు నష్టపోతున్న విషయం తెలిసినదే. ఇలాంటి ఆగ డాలకు అడ్డుకట్టవేయాలంటే రాబోయే ప్రభుత్వాలు ప్రైవేటీకరణను వ్యతిరేకించే ప్రభుత్వాలు కావాలి. పరిపాలన అంటే కేవలం పెన్షన్లు, ఆడపిల్ల పెళ్లిలకు సహాయం, ఇతర చిన్నాచితక సంక్షేమ పథకాల పేరుతో ప్రజల హక్కులను కొల్లగొట్టి వృత్తుల వారీగా భవనాలు నిర్మించి వృత్తి పనులకు సంబంధించిన పరికరాలు విద్యుత్‌ను ఉచితంగా అందించి ఆ వర్గాలను దగ్గర చేసుకునే ప్రయత్నం చేసినవే తప్ప ప్రజల సమైక్యత కోసం పని చేసిన దాఖలా చాలాతక్కువ. నిరుద్యోగం, పేదరికం, ఆత్మహత్యలు, ఆకలిచావులు వంటి అంశాలపైన సమగ్రమైనటువంటి చర్యలతో నివారించి ఉత్పత్తులను గణనీయంగా పెంచి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచి రాష్ట్రంలోని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయడంలో ప్రభుత్వం చూపిన ఉదాసీన వైఖరితో దేశవ్యాప్తంగా ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం సిద్ధపడుతుందా? ఏటా కోటి ఉద్యోగాలు ఇవ్వడా నికి కేంద్రం హామీఇచ్చి అమలు చేయక తప్పించుకున్న విషయం తెలిసిందే. అలాగేరాష్ట్రంలో ప్రభుత్వ నిబంధనల మేరకే ఒక లక్ష 91వేల ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని బిశ్వాల్ కమిటీ చెప్పినప్పటికీ గత ఎనిమిది సంవత్సరాలలో పోలీసు ఉద్యోగాలు మినహాయిస్తే ఇతర ఉద్యోగాలు ఇవ్వలేదనే విమర్శ ప్రధానంగా ఉన్నది. రాష్ట్రంలో సుమారుగా నాలుగున్నర లక్షల కోట్ల అప్పులు ఉన్నట్లుగా వివిధ నివేదికలు తెలుపుతుంటే కేంద్రప్రభుత్వం కూడా లక్షాయాభైవేల కోట్ల అప్పులతో తెలంగాణ రాష్ట్రంతో పోటీపడుతున్నట్లుగా గమనించవచ్చు. ఇలాంటి పరిస్థితుల్లో దేశాన్ని అప్పుల నుండి విముక్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏరకంగా సాధ్యం చేస్తుంది?రాష్ట్రంలో నిర్మించినటువంటి ప్రాజెక్టులు, కార్యాలయాల భవనాలు, రోడ్లు తదితర నిర్మాణాలలో ముఖ్యంగా కాళేశ్వరం ప్రాజెక్టులోనే 70వేల కోట్ల రూపాయల అవినీతి జరిగిందని విమర్శలు వస్తున్న సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న అన్ని కార్యక్రమాలలో కూడా ప్రభుత్వం కోటానుకోట్ల అవినీతికి పాల్పడిందనే విమర్శలు వస్తున్నాయి. రైతుబంధు విషయంలో భూస్వాములకు వర్తింపచేయడం, దళితబంధు అమలు విషయంలో నిబంధనలు లేకపోవడం వలన కోటాను కోట్ల రూపాయలు ఈ పథకాల కింద సంపన్నుల ఖాతాలోకి చేరుతుంటే ఆ పథకాలు ఏరకంగా పేదవర్గాలకు ప్రయోజనం చేకూరుస్తున్నాయో అర్థం చేసుకోలేని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు దేశవ్యాప్తంగా అమలు చేయడానికి పూనుకోనున్నట్లు ప్రకటించిన వేళ భారతదేశపు అప్పు లక్షాయాభైవేల కోట్ల నుండి మూడు లక్షల కోట్లకు చేరుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. దేశం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో బిఆర్‌ఎస్‌తోసహా ఏ రాజకీయ పార్టీ అయినా కేంద్రంలోపోటీ పడడానికి సిద్ధపడితే స్పష్టమైన హామీ ఇచ్చి ఆచరిస్తేనే ఆ పార్టీలను ప్రజలు ఆదరిస్తారు. లేకుంటే నిరాకరిస్తారు. ●

# కోలార్ గనుల నుంచి 50 మిలియన్ టన్నుల పసిడి వెలికితీత

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** కర్ణాటకలోని బ్రిటిష్ పాలకుల కాలంనుంచి ఉన్న బంగారు గనులనుంచి సుమారుగా 50 మిలియన్ టన్నుల శుద్ధిచేసిన ముడిబంగారాన్ని వెలికితీయాలని కేంద్రం నిర్ణయించింది. కోలార్ ఫీల్డ్స్‌గా చెపుతున్న ఈ గనుల్లో బంగారం నిల్వలు పుష్కలంగా ఉన్నట్లు కేంద్రం భావిస్తోంది.



## మూసివేసిన గనుల్లో అన్వేషణకు కేంద్రం నిర్ణయం

బెంగళూరుకు ఈశాన్యంగా 65 కిలోమీటర్లదూరంలో ఉన్న ఈ కోలార్ బంగారగనులు అత్యంత పురాతనమైన గనులుగా కొనసాగుతున్నాయి. 20 ఏళ్లక్రితం కోలార్ గనులను మూసివేసారు. 2.1 బిలియన్ డాలర్ల విలువైన బంగారం నిల్వలున్నట్లు భారత్‌గుర్తించింది. కొత్త టెక్నాలజీ సాయంతో బంగారం నిల్వలను అన్వేషించి వెలికితీసి వాటిని శుద్ధిచేసేందుకు నిర్ణయించింది. అలాగే శుద్ధిచేసిన ఈ ముడిఖనిజంనుంచి పల్లాడియంను కూడా వెలికితీయాలనినిర్ణయించింది. ఇందుకోసం రానున్న నాలుగైదునెలల్లోనే ప్రభుత్వం బిడ్లను పిలిచేందుకు ప్రతిపాదనలు సిద్ధంచేస్తోంది. కేవలం విదేశీ కంపెనీలకు మాత్రమే టెక్నాలజీ, అనుభవం ఉన్నాయి. బంగారం గనులనుంచి తీసి శుద్ధిచేసే సాంకేతికపరిజ్ఞానం ఒక్క విదేశీ కంపెనీలకే ఉన్నాయి. అయితే విదేశీ కంపెనీలు స్థానిక కంపెనీలతో టైఅప్ పెట్టుకుని లేదా కన్సార్టియంగా కూడా మారవచ్చని గనులశాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ప్రపంచంలో చైనా తర్వాత భారత్ అత్యధికంగా బంగారం వినియోగించేదేశం అని తెలిసిందే. దిగుమతుల్లో కూడా బంగారం భారీ ఎత్తున దిగుమతిచేసుకుంటుంది. భారత్ జులైలో దిగుమతులపై సుంకాన్ని 7.5 నుంచి 12.5శాతానికి పెంచింది. వాణిజ్యలోటును సవరించేందుకు ఈ సుంకాల విధింపును పెంచింది. దీనివల్ల భారత్ రూపాయి చెలామణిపై కూడా ఒత్తిడి తగ్గుతుంది. భారత్‌లో బంగారానికి డిమాండ్ 14శాతం పెరిగింది. సెప్టెంబరు త్రైమాసికంలో 191.7 టన్నుల బంగారం వినియోగంజరిగిందని అంచనా.



# ఈశాన్యంలో కాంగ్రెస్‌కు కష్టమే!

**గువాహతి, డిసెంబరు1 5:** ఈశాన్యంలోని మూడు రాష్ట్రాలకు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఈసారి క్షేత్రస్థాయినుంచి పటిష్టం కావాలిసన అవసరం ఎంతో ఉంది. ఒకప్పుడు ఈప్రాంతం మొత్తం తన గుప్పిటపట్టుకుని రాజ్యమేలిన కాంగ్రెస్‌కు ఇపుడు అత్యంతకష్టకాలం దాపురించింది. గతవైభవం మొత్తం కోల్పోయిన కాంగ్రెస్ ఈశాన్య ప్రాంతంలో బిజెపి హవా పెరిగినప్పటినుంచి క్రమేపీ అడుగంటిపోయింది. 2014నుంచి ఈశాన్యరాష్ట్రాల్లో కాంగ్రెస్ వైభవం తగ్గుతూనే వచ్చింది. నాగాలాండ్, మేఘాలయ, త్రిపురల అసెంబ్లీలకు 60 మంది చొప్పున ఎమ్మెల్యేలుంటారు. ఈ మూడింటికి ఫిబ్రవరిలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇపుడున్న పరిస్థితులను చూస్తే కాంగ్రెస్ పార్టీకి పోరాడే నాయకత్వమే కరువయినట్లుగా ఉంది. పార్టీలోని అనేకమంది సీనియర్లు ఇతర పార్టీలకు వలసలు పోవడంతో కాంగ్రెస్ ప్రకాశం తగ్గిపోయింది. నాగాలాండ్‌లో కనీసం ఒక్కరు కూడా ఎమ్మెల్యేలు లేరు. త్రిపురలో ఒక్కరు, మేఘాలయలో ఐదుగురు మాత్రమే ఉన్నారు. ఇపుడు ఈఐదుగురు ఎమ్మెల్యేలను కూడా పార్టీ కేంద్ర నాయకత్వం సస్పెండ్‌చేసింది. కోన్రాడ్ సంగ్మా ప్రభుత్వానికి మద్దతు తెలపడంతో వారిపై వేటువేసింది. 2018 అసెంబ్లీఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేఘాలయలో ఏకైక అతిపెద్ద పార్టీగా వచ్చింది. అయితే ఎన్‌పిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటుచేసింది. గత ఏడాది 17 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో 12 మంది తృణమూల్‌కాంగ్రెస్‌కు జంప్ అయ్యారు. మాజీ సిఎం ముకుల్ సంగ్మాకూడా వారితోపాటే వెళ్లారు. దీనితో శతాధిక వర్షపార్టీ అత్యంత మైనర్‌గా ఉన్న టిఎంసి పార్టీకి వలసపోయినట్లయింది. అంతేకాకుండా రాత్రికిరాత్రే టిఎంసి మేఘాలయలో ప్రధాన ప్రతిపక్షంగా మారింది. అంతకుముందు టిఎంసికి అక్కడ బేస్‌కూడా లేదు. షిల్లాంగ్ ఎంపి హెచ్ పాలా కాంగ్రెస్‌కు ఏకైక ఎంపిగా ఉన్నారు. సస్పెండ్ అయిన ఐదుగురు కూడా ఇపుడు రానున్న ఎన్నికల్లో ఇతర పార్టీలనుంచి పోటీచేస్తున్నారు. ఇపుడు మేఘాలయలో ఒక్కరు కూడా లేరన్నది నిర్వివాదాంశం. ఇక త్రిపురలో సుదీప్‌రాయ్ బర్మన్ ఒక్కరే కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నారు. బిజెపి టికెట్‌పై గెలిచారు. మంత్రివర్గంలోకూడా చేరారు. అయితే ఆయన అసెంబ్లీ, పార్టీకి కూడా రాజీనామాలుచేసారు. అప్పటి త్రిపుర సిఎం బిప్లబ్‌దేబ్‌కుమార్‌తో వచ్చిన విబేదాలే కారణం. ఆ తర్వాత ఉప ఎన్నికలోల గెలిచి మళ్లీ ఎమ్మెల్యే అయ్యారు. 2018 త్రిపుర ఎన్నికల్లో బిజెపి వెల్లువలా విజయం సాధించింది. కాంగ్రెస్ ఒక్కసీటు కూడా సాధించలేకపోయింది. బిజెపి అక్కడ వేళ్లానుకుని ఉన్న వామపక్ష పార్టీలను కూడా ఓడించింది. నాగాలాండ్ ఎన్నికల్లో కూడా 2018లో కాంగ్రెస్‌కు ఒక్కస్థానం కూడా రాలేదు. మాజీ సిఎం ఎస్‌సి జమీర్ ఆధ్వర్యంలో అనేక పర్యాయాలు గెలిచిన పార్టీ రాష్ట్రంలో ఇపుడు బిజెపి కూటమి ఆవిర్భావంతో మనుగడనే కోల్పోయింది. ఎన్‌డిపి, ఎన్‌పిఎఫ్ ఇతర ఎమ్మెల్యేలు మూడు పార్టీలనుంచి కలిసి ప్రభుత్వం ఏర్పాటుచేసారు. అయినా కూడా పార్టీనాయకులు ఎన్నికల్లో పార్టీ మళ్లీపునరుత్తేజం పొందుతుందన్న ధీమాతో ఉన్నారు. ఒక్క ఎమ్మెల్యే ఉంటే ఏమయింది. బాజ్‌పేయి ప్రధాన మంత్రి అయ్యేనాటికి కేవలం ఇద్దరు ఎంపిలు మాత్రమే ఉన్నారని త్రిపుర కాంగ్రెస్ చీఫ్ బిరాజిత్‌సిన్హా అన్నారు. త్రిపురలో ఇకపై చాలా పరిణామాలుంటాయన్నారు.

ప్రజలు తమకే అధికారం ఇస్తారని ఆయన నమ్మకంగాచెప్పారు. అయితే అంతకు వారం రోజులముందే మాజీ సిఎం పిజూష్ కాంతి బిస్వాస్ ఆధ్వర్యంలో త్రిపుర టిఎంసిలో చేరిపోయారు. ఇక నాగాలాండ్‌పరిస్థితిని చూస్తే అక్కడ ప్రత్యామ్నాయం కాంగ్రెస్ ఒక్కటే. అందువల్లప్రజలు తమకే ఓట్లువేస్తారని కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ కె.థేరీ చెపుతున్నారు.

నాగాల రాజకీయ సమస్య ఇప్పటికీ అపరిష్కృతంగానే ఉన్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వంలో విభజన సమస్యలు ఎదుర్కొంటున్నదని అన్నారు. తూర్పు నాగాలాండ్‌ను ఫ్రాంటియర్ నాగాలాండ్‌గా మార్చాలన్న డిమాండ్‌పై ప్రస్తుత ప్రభుత్వం పనిచేయడం ఆయనకు సుతరాము ఇష్టంలేదు. మొత్తంగా చూస్తే ఈ మూడు రాష్ట్రాల్లో రానున్న ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ పునాదులను పటిష్టంచేసుని క్షేత్రస్థాయినుంచి బలపడాల్సిన అవసరాన్ని నొక్కిచెపుతోంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 197, మృతి ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,75,447

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబర్15: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 197 కేసులు నమోదయ్యాయి. ఇద్దరు మృతి చెందారు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,75,447కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,41,017 మంది కోలుకోగా 3767 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,663కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.80 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,252కి చేరగా, 79,87,650 మంది వరకు కోలుకున్నారు. 1,48,409మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,27,355కి చేరింది. అందులో 67,54,394 మంది కోలుకున్నారు. 71,527మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,71,619కి చేరింది. అందులో 40, 29,910మంది కోలుకున్నారు. 40,307మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35, 94,283కి చేరింది. అందులో 35,56.179 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.



## లాడెన్‌కు ఆశ్రయమిచ్చిన మీరా మాట్లాడేది?

### ఐక్యరాజ్యసమితిలో పాక్‌పై జైశంకర్ తీవ్ర వ్యాఖ్యలు

**ఐక్యరాజ్యసమితి, డిసెంబరు 15:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తిన దాయాది పాకిస్థాన్‌కు భారత్ మరోసారి గట్టిగా బదులిచ్చింది. ఒసామా బిన్ లాడెన్ లాంటి భీకర ఉగ్రవాదికి ఆశ్రయం కల్పించిన దేశానికి పొరుగు దేశ పార్లమెంట్‌పై దాడికి పాల్పడిన వారికి ఐక్యరాజ్యసమితి వంటి ప్రపంచ వేదికపై సుద్దులు చెప్పే అర్హత లేదని స్పష్టం చేసింది. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి చర్చా కార్యక్రమంలో భారత విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్‌జైశంకర్ పాల్గొని ప్రసంగించారు. ఉగ్రవాదానికి ఊతమిచ్చేవారిని రక్షించడానికి అంతర్జాతీయ వేదికలను కొన్ని దేశాలు దుర్వినియోగం చేస్తున్నాయని పరోక్షంగా చైనా, పాకిస్థాన్‌లపై ఘాటు విమర్శలు చేశారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో అంతర్జాతీయ శాంతి భద్రతల నిర్వహణ సంస్కరణలపై చర్చ జరుగుతుండగా పాకిస్థాన్ విదేశాంగ మంత్రి బిలావల్ భుట్టో కశ్మీర్ అంశాన్ని లేవనెత్తారు. దీంతో జైశంకర్ దాయాదికి ధీటుగా బదులిచ్చారు. సమస్యలపై ఉత్తమ పరిష్కారం కోసం శోధిస్తు న్నప్పుడు ఇలాంటి ముప్పులను సాధారణంగా తీసుకోకూడదు అన్నారు.

## వాయువ్య పాకిస్థాన్‌లో బాంబుదాడి

### ఇద్దరు మృతి, 14 మందికి తీవ్రగాయాలు

**పెషావర్, డిసెంబరు 15:** రోడ్డుపక్కనే ఉన్న ఒక బాంబు పేలడంతో ఒక సైనికుడు, అటుగా వెళుతున్న మరొక పౌరుడు మరణించారు. కనీసం 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి వాయవ్యపాకిస్థాన్ సరిహద్దు ప్రాంతంలో ఈసంఘటన జరిగింది. స్థానిక పోలీసు అధికారి ఖలీద్ వాజిర్ మాట్లాడుతూ సెక్యూరిటీ దళాల కాన్వాయ్ లక్ష్యంగా బాంబులు వేయాలన్న కుట్రజరిగిందని, మిరన్‌షా పట్టణం మీదుగా ఖైబర్‌ఫక్తూన్‌క్వా ప్రావిన్స్ వైపు వెళుతుండగా ఈ బాంబుపేలినట్లు చెప్పారు. ఆప్రాంతం ఆఫ్ఘన్‌ఫ్రాంటియర్‌కు సమీపంలోనే ఉంటుంది. ఈ పేలుడు వల్ల సమీపంలోని షాపులు ధ్వంసం అయ్యాయి. గాయపడినవారిలో ఎక్కువ మంది భద్రతా సిబ్బందే ఉన్నారు. ఈపేలుడుకు బాధ్యత వహిస్తూ ఏ ఒక్కసంస్థ కూడా ముందుకు రాలేదు. అయితే ఈపర్వతశ్రేణులు, ఏకాకిగా ఉన్న ఈప్రాంతం ఒకప్పుడు పాకిస్థానీ తాలిబన్‌కు పట్టున్న ప్రాంంగా ఉంది. ఇపుడు అదే తెహ్రీక్‌ఇ తాలిబన్ పాకిస్థాన్ లేదా టిటిపిగా చెపుతున్నారు.

ఈ పార్టీ ఇపుడు పొరుగు ననే ఉన్న ఆఫ్ఘనిస్థాన్ తాలిబన్ల మద్దతుతో కొనసాగుతోంది. స్థానికంగా ఉంటున్న తాలిబన్లు ఇటీవలికాలంలో సెక్యూరిటీ దళాలపై ఏకపక్షంగా కాల్పులు, దాడులుచేస్తున్నారు. నెలరోజులపాటు పాకిస్థాన్ ప్రభుత్వంతో కాల్పుల విరమణ ఒప్పందంచేసుకున్నా ఆ ఒప్పందాన్ని ఉల్లంఘించారు. ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ పాలకులు ఈ ఫ్రాంటియర్ ప్రాంతాలకు రక్షణ కల్పించడంలో విఫలం అవుతున్నారు. అంతేకాకుండా పాకిస్థానీ తాలిబన్ మిలిటెంట్లు, నాయకులకు ఈ సరిహద్దుల్లో స్థావరాలకు అనుమతులివ్వడం, చూసీ చూడనట్లు వ్యవహరించడం వల్లనే ఈపరిస్థితులు ఏర్పడుతున్నట్లు తేలింది.



# గోధ్రా అల్లర్ల కేసులో శిక్షా ఖైదీకి సుప్రీం బెయిల్

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** గోద్రా అల్లర్లు, సబర్మతి ఎక్స్‌ప్రెస్ బోగీల దగ్ధంకేసులో జీవిత ఖైదు శిక్ష అనుభవిస్తున్న ఖైదీకి సుప్రీంకోర్టు గురువారం బెయిల్ మంజూరుచేసింది. గడచిన 17 ఏళ్లుగా ఆయన జైలుశిక్షను అనుభవిస్తున్నారు. చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ పిఎస్ నరసింహాలు న్యాయవాదిచేసిన విజ్ఞప్తిని పరిగణనలోనికి తీసుకన్నారు. నిందితుల్లో ఒకరయిన ఫారూక్‌కు బెయిల్ మంజూరుచేయాలని ఇప్పటికీ ఆయన శిక్షాకాలం పూర్తి అయిందన వాదించారు. గుజరాత్‌ప్రభుత్వం తరపున హాజరయిన సొలిసిటర్‌జనరల్ తుషార్ మెహతా ఈ నేరం అత్యంత హేయకరమైనదని, 59 మంది వారిలో మహిళలు, చిన్నారులు కూడా సజీవంగా దహనం అయ్యారని నిందితులు, దోషుల అప్పీళ్లను సత్వరమే విచారణచేయాలని వాదించారు. ఇదేమీ చిన్నపాటి నేరం కాదని, రాళ్లు రువ్విన నేరరం కిందకు రాదని చెపుతూ ఈ నేరం అత్యంత హేయకరమైనదని, తీవ్రతతో ఉన్నదని అందువల్లనే అప్పీళ్లను విచారించాలని బెయిల్‌ను ఇవ్వకూడదని వాదించారు. నిందితుడు ఇతరులను రెచ్చగొట్టి రాళ్లరువ్వి ప్రయాణీకులను తీవ్రంగా గాయపరిచారని, సాదారణపరిస్థితుల్లో రాళ్లరువ్వడం చిన్ననేరమేనని అయితే ఈకేసులో పరిస్థితి వేరని అన్నారు. అయితే ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా నిందితుడు బెయిల్‌కు అర్హుడేనని ఆయన దరఖాస్తును అనుమతించి బెయిల్ మంజూరుచేస్తున్నట్లు సుప్రీంబెంచ్ చెప్పింది. 2004నుంచి తాను జైలులోనే ఉన్నానని, 17 ఏళ్లపాటు జైలుశిక్షను పూర్తిచేసానని, తన వాదనలు వినిపించాడు. దీనితో బెంచ్ ఆయన వాదనలను అనుమతించి బెయిల్‌మంజూరుచేసింది. అయితే దిగువ విచారణకోర్టు నిబంధనలు షరతులు వర్తిస్తాయని వెల్లడించింది. ఈకేసుకుసంబంధించి ఇతరత్రా ఉన్న పిటిషన్ల వివరాలు తెలియజేయాలని వాటిని కూడా పరిశీలనచేస్తామన్నారు. ఫరూక్‌తోపాటు అనేకమందిపై రాళ్లరువ్వినట్లుగా కేసులునమోదుచేసారు. దగ్ధం అయిన సాబర్మతి ఎక్స్‌ప్రెస్ ప్రయాణీకులపై రాళ్లు రువ్వినట్లు కేసులునమోదయ్యాయి. సబర్మతి ఎక్స్‌ప్రెస్‌లోని ఎస్6 కోచ్ గోద్రాలో 2002 ఫిబ్రవరి 27వ తేదీ దగ్ధం అయింది. ఈకేసులో 59 మంది చనిపోయారు. అంతకుముందు గుజరాత్‌ప్రభుత్వం కొందరు నిందితుల బెయిల్ అభ్యర్థనలను తీవ్రంగా వ్యతిరేకించింది. అంతకుముందు 2017 అక్టోబరులో అహ్మాదాబాద్ హైకోర్టు నిందితులకు జీవితఖైదు, మరణశిక్షలను విధించింది. గోద్రా రైలు దగ్ధంకేసులో మొత్తం 11 మందిని దోషులుగా తేల్చింది. అలాగే 20 మందికి జీవితఖైదు శిక్షను కూడా పక్కనపెట్టింది. ఒకరికి మంజూరయిన తాత్కాలికబెయిల్‌ను 2023 మార్చివరకూ అనుమతించింది.

# ఈశాన్యంలో రాఫెల్ జెట్ యుద్ధ విమానాల విన్యాసాలు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని వాస్తవాధీన రేఖ వెంబడి చైనాతో సరిహద్దుల వ్యవహారంలో తాజాగా ఉద్రిక్తతలు చోటుచేసుకున్న తరుణంలో దేశంలోని ఈశాన్య ప్రాంతాన్నంతటినీ కవర్ చేస్తూ గురువారం భారత వైమానిక దళం పూర్తిస్థాయిలో బలోపేతంగా ఉన్న రాఫెల్ జెట్ యుద్ధవిమానాలతో ప్రధానమైన విన్యాసాలను ప్రారంభించింది. రెండురోజులపాటు జరిగే ఈ యుద్ధవిమానాల విన్యాసాల్లో భాగంగా ఈ ప్రాంతంలో రాఫెల్ యుద్ధవిమానాలతోపాటు ఇతర వైమానిక ఆయుధ సంపత్తిని మోహరించారని, ఈ విన్యాసాలు ఇక్కడి ప్రజలకు చిరపరిచితమేనని ఐఎఎఫ్ తెలిపింది. వైమానిక ఆయుధ సంపత్తిలో భాగంగా చివరి విడత 36 రాఫెల్ జెట్ యుద్ధవిమానాలు వైమానిక దళంలో చేరి మరింత బలోపేతమైందిన ఐఎఎఫ్ సామాజిక మాధ్యమంలో ట్వీట్ చేసింది. హాసీమారాలో గత యేడాది జూలైలో ఈస్ట్రన్ ఏయిర్ కమాండ్‌కు చెందిన 101 స్క్వాడ్రన్‌లోకి రాఫెల్ యుద్ధవిమానాన్ని ఐఎఎఫ్ ప్రవేశపెట్టిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నది. దాదాపు 18 యుద్ధవిమానాలతో కూడిన తొలి రాఫెల్ స్క్వాడ్రన్ అంబాలాలోని వైమానిక స్థావరంలో ఉన్నది. యుద్ధ విమానాల్లో చివరి 36 ఐఎఎఫ్ రాఫెల్ యుద్ధవిమానాలు యుఎఇ వైమానిక దళం ట్యాంకర్ నుంచి వేగవంతమైన మార్గంలో భారత్‌కు చేరుకున్నాయని ఐఎఎఫ్ తెలిపింది. ఫ్రెంచ్‌లో తయారైన యుద్ధ విమానం హాసీమారాలోని రెండో రాఫెల్ స్క్వాడ్రన్‌లో చేరిందని, దాంతో యుద్ధవిమానాల సంఖ్య 18కి చేరిందని ఐఎఎఫ్ వర్గాలు తెలిపాయి. తూర్పు ఎయిర్ కమాండ్ ఆధ్వర్యంలో సుఖోయి-30ఎంకెఐ వంటి యుద్ధవిమానాలతో పాటు రెండో స్క్వాడ్రన్‌కు చెందిన రాఫెల్ జెట్ యుద్ధవిమానాలు కూడా ఈ మెగా వైమానిక విన్యాసాల్లో పాల్గొని మన వైమానిక సత్తా చాటాయి. అయితే వైమానిక విన్యాసాలను ప్రదర్శించే అంశం చాలా ముందుగానే నిర్ణయిందని, అంతేతప్ప తవాంగ్ సెక్టార్ ఇటీవల సంభవించిన పరిణామాలకు ఎటువంటి సంబంధం లేదని ఐఎఎఫ్ అధికారి ఒకరు చెప్పారు. తవాంగ్ సెక్టార్‌లో వాస్తవాధీన రేఖ వెంట భారత్-చైనా దేశాల సైనిక బలగాలు ఘర్షణకు దిగాయని గత సోమవారం భారత సైన్యం పేర్కొన్నది. రెండు దేశాల బలగాలు ఎదురుపడడంతో రెండువైపులా సిబ్బందికి స్వల్ప గాయాలు అయ్యాయని ఇండియన్ ఆర్మీ తెలిపింది. తూర్పు లడఖ్‌లో గత 30 నెలలుగా సరిహద్దుల్లో ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో తాజా రెండువైపులా సైనిక బలగాలు ఘర్షణకు దిగాయి. అయితే.. తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్‌ట్సే వద్ద సరిహద్దు స్థితులను చైనా సైన్యం ఏకపక్షంగా మార్చడానికి సిద్ధపడుతుండగా వారి ప్రయత్నాలను భారతీయ సైనిక దళాల ధైర్యంగా ఎదుర్కొన్నాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ మంగళవారం పార్లమెంట్‌లో స్పష్టం చేసిన విషయం విదితమే. అయితే ఈ పెనుగులాటలో భారత దళాలకు చెందిన సైనికులు మరణించడం కానీ, తీవ్రంగా గాయపడిన ఘటనలు కానీ జరగలేదని ఆయన



## యాసిడ్ దాడి ఫ్లిప్‌కార్ట్, అమెజాన్‌కు నోటీసులు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశ రాజధాని ఢిల్లీలో స్కూల్ విద్యార్థిని బుధవారం జరిగిన యాసిడ్ దాడి ఘటన దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన విషయం విదితమే. ఇద్దరు యువకులు బైక్‌పై వెళ్లి రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థినిపై యాసిడ్ చల్లారు. అయితే ఈ ఘటనతో ప్రమాకరమైన యాసిడ్ అందరికీ ఎంత సులభంగా దొరుకుతుందో మరోసారి బహిర్గతమైంది. యాసిడ్ విక్రయాలపై సుప్రీంకోర్టు నిషేధం విధించినప్పటికీ అది మార్కెట్లో లభిస్తోంది. ఇప్పుడు ఢిల్లీ విద్యార్థినిపై దాడి చేసిన నిందితులు యాసిడ్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు చేశారు. ప్రముఖ ఇ-కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్‌లో ఆర్డర్ పెట్టి ఇంటికి తెప్పించుకున్నారు. దీంతో ఇంత సులభంగా యాసిడ్ ఎలా దొరుకుతుందని ఇ-కామర్స్ సంస్థలు అమెజాన్, ఫ్లిప్‌కార్ట్‌కు ఢిల్లీ మహిళా కమిషన్ నోటీసులు జారీచేసింది. అయితే ఈ సంస్థలు దీనిపై ఇంకా స్పందించాల్సి ఉంది. ఢిల్లీ విద్యార్థినిపై యాసిడ్ దాడి ఘటనకు సంబంధించి ముగ్గురు నింది తులను పోలీసులు 12 గంటల్లోనే అదుపులోకి తీసుకున్నారు. బైక్‌పై వచ్చి దాడి చేసిన సచిన్ అరోరా, హర్షిత్ అగర్వాల్‌తో పాటు వీరికి సాయం చేసిన వీరేందర్ సింగ్‌ను అరెస్టు చేశారు.

## మద్యం తాగితే చస్తారు

### బీహార్ సిఎం

## ఘాటు వ్యాఖ్య



**పాట్నా, డిసెంబరు 15:** బీహార్‌లో కల్తీ మద్యం తాగి 40 మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆ రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్ష బిజెపితో పాటు బాధిత కుటుంబాలు ఆందోళన చేపట్టాయి. వీటిపై తీవ్రంగా స్పందించిన ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ ఎట్టి పరిస్థితుల్లోనూ వారికి పరిహారం ఇచ్చే ప్రస్తే లేదని తేల్చి చెప్పారు. మద్యం తాగితే చస్తారని ఘాటుగా వ్యాఖ్యానించిన ఆయన, ప్రజలు ఈ విషయంపై మరింత అప్రమత్తంగా ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 2016 నుంచి మద్యనిషేధం అమల్లో ఉన్న విషయాన్ని నితీశ్ కుమార్ గుర్తుచేశారు. కల్తీ మద్యం తాగా గతంలోనూ చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలకు పరిహారం ఇవ్వాలని అడుగుతున్నారు. మద్యం తాగినవారు కచ్చితంగా చనిపోతారు. ఇందుకు మన కళ్లముందున్న ఘటనే సాక్ష్యం అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ వ్యాఖ్యానించారు. మద్యపాన నిషేధం అమల్లో లేని సమయంలోనూ కల్తీ మద్యంతో ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కేవలం బీహార్‌లోనే కాకుండా నిషేధం అమల్లో ఉన్న గుజరాత్‌తోపాటు పంజాబ్‌లోనూ ఈ తరహా ఘటనలు జరిగాయన్నారు. బీహార్‌లో మద్యనిషేధ అమలుకు అన్ని రకాలుగా కృషి చేస్తామన్నారు. కాగా బీహార్ అసెంబ్లీలో కల్తీమద్యంపై విపక్ష సభ్యులు ధ్వజమెత్తారు. అసెంబ్లీనుంచి వాకౌట్‌చేసి నిరసనప్రదర్శననిర్వహించారు. నితీష్‌కుమార్ వెంటనే రాజీనామాచేయాలని డిమాండ్‌చేసారు. ఎవరు మద్యం తాగినా చస్తారని బీహార్‌సిఎం వ్యాఖ్యానించారు. హూచ్ దుర్ఘటనలో ఇప్పటివరకూ 26 మంది చనిపోయినట్లు తమకు నివేదిక వచ్చిందని సారన్ జిల్లామేజిస్ట్రేట్ రాజేశ్‌మీనా తెలిపారు. అక్కడి కల్తీమద్యం నిల్వలను తొలగించాలని ఆదేశించామని, మర్హౌరా డిప్యూటి ఎస్‌పి పోలీస్ ఇంద్రీజత్ బైఠాపై చర్యలు తీసుకుంటునానమన్నారు.

## న్యాయమూర్తుల నియామకాల్లో ప్రభుత్వ పాత్ర పరిమితమే



పార్లమెంటులో కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** న్యాయమూర్తుల నియామకాల్లో కొల్లిజియం వ్యవస్థపై కేంద్ర న్యాయశాఖ మంత్రి కిరణ్‌రిజిజు, సుప్రీం కోర్టుమధ్య నలుగు తున్న వివాదంలో కేంద్ర మంత్రిమరోసారి మళ్లీ వ్యాఖ్యలుచేసారు. న్యాయమూర్తుల నియామకాల్లోప్రభుత్వ ప్రమేయం కేవలం పరిమితంగా మాత్రమే ఉంటుందని అన్నారు. కొల్లిజియం వ్యవస్థపై చేసిన విమర్శలనేపథ్యంలోపార్లమెంటులో సభ్యులు పేరుకుని పోతున్న పెండింగ్‌కేసులపై చర్యలేమిటన్న ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. దేశవ్యాప్తంగా ఐదు కోట్లకుపైగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని ఆయన చెపుతూ మూల కారణం న్యాయమూర్తుల నియామకాల తీరుతెన్నులేనని పేర్కొన్నారు. కేసులపెండింగ్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నదని అయితే న్యాయమూర్తుల ఖాళీల భర్తీలోప్రభుత్వానికి పరిమిత పాత్ర మాత్రమే ఉంటుందని అన్నారు. కొల్లిజియం పేర్లను ఎంపికచేస్తుందని, వాటికి ప్రభుత్వానికి నేరుగా న్యాయమూర్తులను నియమించే అధికారం హక్కులు లేవన్నారు. ప్రభుత్వం తరచూ భారత ప్రధాన న్యాయమూర్తి, హైకోర్టుప్రధాన న్యాయమూర్తులకు లేఖలురాసి పేర్లు సిఫారసుచేయాలని కోరతామని, అలాగే మహిళలకు కూడా సరైన ప్రాతినిధ్యం ఇవ్వాలని చెపుతామన్నారు. అయితే ప్రస్తుత వ్యవస్థ పార్లమెంటు లేదా ప్రజల సెంటిమెంట్‌ను ప్రతిబింబించడంలేదని ఆయన అన్నారు. న్యాయవ్యవస్థలో ప్రభుత్వజోక్యం చేసుకుంటున్నదని చెపుతున్నారని, అంతకుమించి తాను చెప్పబోనని అన్నారు.

## ప్రపంచ దేశాల్లో పెరుగుతున్న కరోనా కేసులు

### 65.57 కోట్లకు చేరిన వైరస్ బాధితులు

### 66.65 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, డిసెంబరు 15:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. చిన్న చిన్నదేశాల్లో ఈ వైరస్ పెరుగుదల ఆందోళన రేకెత్తిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా గురువారం నాటికి 65.57 కోట్లమందికి కరోనాసోకి వారిలో 66.65 లక్షలమందిచనిపోయారు. మరో 37,776 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.03 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.88 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.08 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.70 లక్షలమంది చనిపోయారు. మరో 7781 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.46కోట్లకుపైగా నమోదుకాగా మరో 42.36 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.03 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా 15.71 లక్షలమందిచనిపోయారు. మరో 9124 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.53కోట్లకుపైగా నమోదుకాగా మరో 34.38 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 20.27 కోట్లమందికి కరోనాసోకి 15.04 లక్షలమందిచనిపోయారు. మరో 9685 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 19.19 కోట్లకేఉపైగా నమోదుకాగా మరో 92.82 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.59 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.38 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 6.35 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9.92 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,254 మంది చనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,39,700 మంది ఇప్పటికీ విషమపరిస్థితుల్లోనే కొట్టుమిట్టాడుతున్నారు. 19 ద్వీపకల్ప దేశాలపరంగాచూస్తే మొత్తం 1.33 కోట్లమందికి కరోనాసోకి 22,704మంది చనిపోయారు. రికవరీలు 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,48,461 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది.

## నేను బతికే ఉన్నా.. బాలీవుడ్ సీనియర్‌నటి వీణాకపూర్

**ముంబయి, డిసెంబరు 15:** బాలివుడ్ సీనియర్ నటి వీణాకపూర్‌ను ఆమె కుమారుడే హత్యచేసాడని గడచిన కొన్ని రోజులుగా వస్తున్న వార్తలు పుకార్లేనని తేలింది. వీణాకపూర్ తాను బతికే ఉన్నానని చెపుతూ విడియోను విడుదలచేసింది. అంతేకాకుండా ముంబయి పోలీస్ స్టేషన్‌లో ఎవరైతే ఈ పుకార్లను వ్యాపింపచేసారో చర్యలు తీసుకోవాలని ఆమె కుమారుడితో కలిసి వచ్చి ఫిర్యాదులుచేసింది. తనపై వచ్చిన వార్తలన్నీ పుకార్లేనని, వాస్తవానికి వేరొక ప్రాంతంలో తనపేరు ఉన్న మహిలనే హత్యచేసారని, ఆ హత్య జుహులో జరిగిందని, అయితే తాను గోరేగావ్‌లో నివసిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఆమె కుమారుడు అభిషేక్ ఛద్దా ఈ పుకార్లను ఖండించారు. తాను తన తల్లిని హత్య చేసానని అనేక మంది తనకు ఫోన్‌కాల్స్ చేసి దూషించారని, ఇలాంటివి వ్యాపింపచేయవద్దన్నారు.



# రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభ తగ్గుతుంది

● అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ సర్కార్‌పై వ్యతిరేకతతో ఉన్నారు: పిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభ తగ్గుతుందని, అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ సర్కారు పట్ల వ్యతిరేకతతో ఉన్నారని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి మండిపడ్డారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ వార్ రూంపైన దాడి జరిగిన అంశంలో మీడియా స్పందించిన తీరు, ప్రజాస్వామ్య పరిరక్షణకు మీడియా చేసిన కృషికి ధన్యవాదాలు తెలిపారు. వార్‌రూం దాడి విషయంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరు స్పందించిన తీరు, ఉద్యమించిన తీరు అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరు తమపైన జరిగిన దాడిలాగా భావించి పోరాటంలో పాల్గొన్నారన్నారు. అందరికి కాంగ్రెస్ పార్టీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ వార్ రూంపై పోలీసులు దాడి చేసి పార్టీ స్ట్రాటజీని దొంగిలించారన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభ తగ్గుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజలు కెసిఆర్ సర్కార్ పట్ల వ్యతిరేకతతో ఉన్నారన్నారు. కాంగ్రెస్ ప్రజల దగ్గరయ్యేం దుకు చేసుకున్న ప్లానింగ్ పోలీసుల సహాయంతో దొంగిలించారన్నారు. వార్‌రూంలో ఉన్న విలువైన సమాచారాన్ని ఎత్తుకెళ్లారన్నారు. ఆఫీసులో పని చేసే వాళ్లను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అరెస్టు చేసి తీసుకుని వెళ్లారని ఎక్కడికి తీసుకుని వెళ్లారో ఎవరికి తెలియదన్నారు. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా దౌర్జన్యం చేశారన్నారు. కాంగ్రెస్ స్ట్రాటజీ ఎత్తుకెళ్లి ఏదో చేద్దామని బిఆర్ఎస్ అనుకుంటుందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ వ్యూహాలు నిరంతరం చేస్తూనే ఉంటుందని, అందువల్ల వారు దాడులు చేసినా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందన్నారు. ముందుగా ఎఫ్ఐఆర్ ఇవ్వాలని కోరామని, వాటిని పరిశీలించిన తరువాత ఈనెల 19న విచారణకు వస్తామన్నారు. కాంగ్రెస్ నాయకులపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తలపై మేము ఫిర్యాదు చేసినా ఎప్పుడు పట్టించుకోలేదన్నారు. బిఆర్ఎస్ నేతలపై వార్తలు వస్తే మాత్రం సీరియస్‌గా రియాక్టు అయ్యారన్నారు. బిజెపి వాళ్లు కూడా టిఆర్ఎస్‌పైన ఎన్నో పోస్టింగ్‌లు పెట్టారని, వాటిపై స్పందించలేదన్నారు. ఒక్క కాంగ్రెస్‌పైనే ఇలా చేస్తున్నారన్నారు. పోలీసులు కెసిఆర్‌కు ప్రైవేటు సైన్యంలాగా పనిచేస్తున్నా రన్నారు. రాష్ట్రంలో సక్రమమైన పాలన సాగడం లేదన్నారు. కెసిఆర్ ఇచ్చిన ఎన్నికల హామీలు నెరవేరడం లేదన్నారు. అందుకే ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా, కాంగ్రెస్‌పైన దాడులు చేస్తే అది మీకే కష్టం అన్నారు. కాంగ్రెస్ వార్ రూం దాడి తరువాత పరిణామాలపై సమగ్రమైన నివేదిక తయారుచేసి ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేకు నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు రోహిన్‌రెడ్డి, సమీరుల్లాఖాన్‌తో పాటు యూత్ కాంగ్రెస్ నేతలు అనిల్‌యాదవ్, చరణ్, కౌశిక్‌లు పాల్గొన్నారు.



కెప్టెన్ బిషాల్‌పాల్‌కు డిజిఇఎంఇ ట్రోఫీ అందిస్తున్న గవర్నర్ తమిళిసై

## మేధోసంపత్తిని దేశరక్షణ అవసరాలకు వినియోగించండి

గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**హైదరాబాద్ (అల్వాల్), డిసెంబరు 15, ప్రభాతవార్త:** శిక్షణ కాలంలో సాధించిన మేధోసంపత్తిని దేశ రక్షణ అవసరాలకు కోసం వినియోగించాల్సిన అవసరం యువ సైనిక అధికారులపై ఉంటుందని గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ పేర్కొన్నారు. గురువారం ఎంసిఇఎంఇ కళాశాలలో జరిగిన డిగ్రీ ఇంజనీరింగ్ టెక్నికల్ ఎంట్రీ స్కీమ్ కోర్సుల స్నాతకోత్సవానికి గవర్నర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. శిక్షణ కాలంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన అధికారులకు ట్రోఫీలు, ప్రశంసాపత్రాలు ఆమె అందించడం జరిగింది. 36 మంది అధికారులు ఇంజనీరింగ్ పట్టాలు అందుకున్నారు. గవర్నర్ మాట్లాడుతూ భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా సాంకేతికతను అభివృద్ధి పరుచుకోవాలని సూచించారు. దేశంలో లభ్యమయ్యే మౌలిక వసతులను అందిపుచ్చుకోవాలని కోరారు. దేశ రక్షణకు కంకణబద్ధులై పని చేయాలన్నారు. శిక్షణలో ఉత్తముడిగా నిలిచిన కెప్టెన్ బిషాల్‌పాల్‌కు డిజి ఇఎంఇ ట్రోఫీ డిజిఇఎంఇ గోల్డ్‌మెడల్‌ను లెఫ్టినెంట్ కార్తీక్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంసిఇఎం కమాండెంట్ లెఫ్టినెంట్ జనరల్ జెఎస్ సిదానాతోపాటుగా ఇతర సీనియర్ మిలటరీ అధికారులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటీచే సింగరేణికి గోల్డ్‌మెడల్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా మంచిర్యాల రెడ్‌క్రాస్ సొసైటీకి గత ఏడాది సింగరేణి అధునాతన అంబులెన్స్‌ను సమకూర్చింది. దీన్ని పురస్కరించుకుని గురువారం హైదరాబాద్ రాజ్‌భవన్‌లో గవర్నర్ తమిళ సై సౌందరరాజన్ సింగరేణికి గోల్డ్ మెడల్‌ను ప్రదానం చేశారు. దీన్ని సింగరేణి డైరెక్టర్ సత్యనారాయణరావు అందుకున్నారు. మంచిర్యాల పరిసర ప్రాంతాల్లో తలసేమియా తదితర వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయడం కోసం పరిసర ప్రాంతాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహిస్తుంటారు. ఈ విధంగా సేకరించిన రక్తాన్ని బ్లడ్ బ్యాంక్‌కు పంపించడం, రోగులకు అత్యవసర వినియోగం కోసం అవసరమైన అంబులెన్స్‌ను సింగరేణి సమకూర్చింది.

## జ్యోతిలాబ్స్ ట్రాన్స్‌ఫ్లూత్రిన్ పురుగుమందుపై నిషేధం

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** మెస్సర్స్ జ్యోతి లాబ్స్ లిమిటెడ్‌కు చెందిన ట్రాన్స్‌ఫ్లూత్రిన్ ( ట్రేడ్ నేమ్ మాక్సో ఎ (గ్రీన్) క్రిమి సంహారక పురుగు మందుపై తెలంగాణ వ్యవసాయ శాఖ బ్యాన్ విధించింది. బ్యాచ్ నెంబరు జెఎల్‌ఎమ్‌ఎ066 కలిగిన ట్రాన్స్‌ఫ్లూత్రిన్ క్రిమి సంహారక పురుగు మందును కన్పూర్ ప్రాంతీయ పరీక్ష కేంద్రంలో పరీక్షించగా నాసి రకంగా తేలింది. ఈ నేపథ్యంలో ఈ బ్యాచ్ నెంబరు కలిగిన ట్రాన్స్‌ఫ్లూత్రిన్ క్రిమి సంహారక పురుగు మందును నిల్వ చేయడం, విక్రయించడం, వినియోగించడాన్ని నిషేధించినట్లు గురువారం వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు - 4

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. గురువారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 4 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,223 పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 4387 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,81,92,221 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,055 మంది కోలుకోగా (99.50శాతం) గురువారం 9 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 57కు చేరింది. గురువారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో ముగ్గురికి కరోనా పాజిటీవ్ కేసు నమోదైంది.

# లాసెట్ సెకండ్ ఫేజ్‌లో 2,836 మందికి సీట్ల కేటాయింపు

నేటి నుంచి 21 వరకు కాలేజీల్లో చేరాలి
అడ్మిషన్స్ కన్వీనర్ రమేష్‌బాబు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 3 సంవత్సరాలు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన లాసెట్ కౌన్సెలింగ్‌లో భాగంగా రెండోవిడతలో 2,836 మందికి సీట్ల కేటాయించారు. సీట్లు పొందిన అభ్యర్థులు ఈ నెల 16 నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో ఒరిజినల్ సర్టిఫికెట్లతో చేరాల్సి ఉంటుందని లాసెట్ అడ్మిషన్స్ కన్వీనర్ ప్రొఫెసర్ పి రమేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి విడతలో మొత్తం 6,724 సీట్లలో 5,747 మందికి సీట్లను కేటాయించగా.. రెండో విడతలో 3,181 సీట్లలో 2,836 సీట్లను కేటాయించారు.

3సంవత్సరాల కోర్సు, 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సు, ఎల్ఎల్ఎం కోర్సుల్లో కన్వీనర్ కోటాలో మొదటి విడతలో 6,724 సీట్లు ఉండగా.. రెండో విడతలో 3,181 సీట్లు ఉన్నట్టు రమేష్ తెలి పారు. రెండో విడతలో 3,181 కన్వీనర్ కోటా సీట్లలో 2,836 సీట్లను కేటా యించారు. సీట్లు పొందిన విద్యార్థులు ఫీజులను చెల్లించి ఈ నెల 16 నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు. రెండో విడత కౌన్సెలింగ్‌లో 8,987 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా వారిలో 2,836 మందికి సీట్ల కేటాయించినట్లు తెలిపారు. ఫేజ్-1లో 3 సంవత్సరాల లా కోర్సులో 4064 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 3,598 సీట్లను కేటాయించారు. 5 సంవత్స రాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో 1,784 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. 1,440 సీట్లను కేటాయించారు. ఇక ఎల్ఎల్ఎంలో కన్వీనర్ కోటాలో 876 సీట్లు అందుబాటులో ఉంటే వాటిలో 709 సీట్లను కేటాయించారు. మొత్తంగా 6,724 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. అందులో 5,747 సీట్లను కేటాయిం చారు. ఫేజ్-2లో 3 సంవత్సరాల లా కోర్సులో 1,944 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో 1,799 సీట్లను కేటాయించారు. 5 సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ లా కోర్సులో 852 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. 698 సీట్లను కేటాయించారు. ఇక ఎల్ఎల్ఎంలో కన్వీనర్ కోటాలో 385 సీట్లు అందు బాటులో ఉంటే వాటిలో 339 సీట్లను కేటాయించారు. మొత్తంగా 3,181 సీట్లు కన్వీనర్ కోటాలో అందుబాటులో ఉండగా.. అందులో 2,836 సీట్లను కేటాయించారు.

# తెలుగు జీవనశైలికి మార్గదర్శకులు బాపు-రమణలు

● ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ
● వైభవంగా బాపు-రమణ పురస్కారోత్సవం-2022

**హైదరాబాద్ (నాంపల్లి), డిసెంబరు 15, ప్రభాతవార్త:** జీవన విధానానికి సైద్ధాంతిక భూమిక, తాత్వికగాఢత, సామాజిక వేదికకి రంగు రుచి వాసనలిచ్చి మానసిక, సామాజిక ధర్మాల్ని తమ గీతలు, చిత్రాలు, అక్షరాల ద్వారా ఆవిష్కరించిన అద్భుతమైన స్నేహ ద్వయం బాపురమణలని, తెలుగు జీవనశైలికి మార్గదర్శకులు, దీపికలని తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ అన్నారు. బాపు రమణ అకాడమీ హైదరాబాద్, ఆత్రేయపురం సంయుక్త ఆధ్వర్యం లో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలోని డా. నందమూరి తారకరామారావు కళామందిరంలో గురువారం రాత్రి పద్మశ్రీ బాపు జయంతిని పురస్కరించుకొని బాపురమణ పురస్కారోత్స వం-2022, ముళ్ళపూడి వెంకటరమణ రచించిన కథాసంకల నాలు, రామకృష్ణ ఫౌండేషన్ వారి కార్టూన్ల సంకలనం, హాస్యానందం ప్రత్యేక సంచిక ఆవిష్కరణలు వైభవంగా జరిగాయి. సంస్థ కార్యదర్శి, గౌరవాధ్యక్షులు కళామిత్ర వేగిరాజు సుబ్బరాజు, కళారత్న బ్నిం ల నిర్వహణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డా. మామిడి హరికృష్ణ విశిష్ట అతిథులు సినీనటుడు దర్శకుడు తనికెళ్ళ భరణి, నటుడు విజయచందర్, ప్రముఖ వైద్యుడు ఎ.గురువారెడ్డి, ప్రముఖ గాయని సునీత తదితరులతో కలిసి ప్రముఖ కార్టూనిస్టు, క్యారికేచరిస్టు పామర్తి శంకర్‌కు బాపు పురస్కారం; ప్రముఖ రచయిత్రి పొత్తూరి విజయలక్ష్మికి రమణ పురస్కారం; స్నేహబంధానికి అక్షరసాక్ష్యం బాపురమణలను స్మరించుకొంటూ అలాంటి ఆదర్శమిత్రులు హాస్యరచయిత డా. ఎ.గురువారెడ్డి, రచయిత్రి-గాయని డా. ఆర్.భార్గవిలకు మధురస్నేహ పురస్కారంలను ఘనంగా సత్కరించి ప్రదానం చేశారు. అనంతరం ముళ్ళపూడి వెంకటరమణ రచించిన కథాసంకలనాలు సీతాకళ్యాణ్యం, రాధాగోపాలం కథలు ఆవిష్కరించి తొలిప్రతులను ముళ్ళపూడి శ్రీదేవి, ముళ్ళపూడి వరలకు; కార్టూనిస్టు రామకృష్ణ ఫౌండేషన్ సగర్వంగా సమర్పిం చిన మొదటి నవ్వులవిందు రాగతి పండరి కార్టూన్ల సంకలనాన్ని ఆవిష్కరించి తొలిప్రతిని మునగ పాటి సునీతకు అందించి, ప్రముఖ హాస్యరచయిత కోనే నాగవెంకట ఆంజనేయులుపై హాస్యానందం రూపొందించిన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. అనంతరం మామిడి హరికృష్ణ ప్రసంగిస్తూ బాపు రమణ అకాడమీ బాపు జయంతి సందర్భంగా చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటుచేసి వారి పేరిట పురస్కారాలను అర్హులైన వ్యక్తులను ఎంపికచేసి పెద్దల సమక్షంలో సత్కరించడం మహో న్నత సంప్రదాయమని కర్తలు నిర్వాహకులు బ్నిం, వేగిరాజు సుబ్బ రాజును ఎంతగానో అభినం దించారు. బాపు పురస్కార గ్రహీత ప్రఖ్యాత కార్టూనిస్టు, వ్యంగ్య చిత్ర కారుడు, క్యారికేచరిస్టు పి.శంకర్ అద్భుతమైన చిత్రకారుడని, రమణ పురస్కార గ్రహీత పి.విజయలక్ష్మి ప్రేమలేఖ నవలను శ్రీవారి ప్రేమలేఖ పేరున అద్భుత సినీరచన కావించారని, ఆమె రచనలు తెలుగు, యువత జీవనవిధానానికి మేధస్సుకు నిదర్శనంగా నిలుస్తాయని, వీరిరువురికి ప్రతిష్టాత్మక పురస్కారాలు అందించడం హర్షదాయకమని కొనియాడారు. బాపురమణలు సినిమాలో మంచి సామాజిక నియమాలు, విలువలను పరిరక్షించారని, భావితరాలకు శాశ్వతీకరించి, ఒక డాక్యుమెంట్‌చేసి అందించి రేపటి జీవనచిత్రానికి మార్గదర్శిగా నిలిచి దారిదీపాన్ని మనముందు ఆవిష్కరించారని కొనియాడారు. బాపు సినిమాలు భావితరాలకే కాదు 91ఏళ్ల తెలుగు సినిమా ప్రస్తానమున్నంతకాలంలో వచ్చిన 8600 సినిమాల్లో 75కుపై సినిమాలు తీసిన ఆయన ఘనత ఎప్పటికీ తీసిపోనిది, కచ్చితంగా ఒక సిలబస్‌గా, పాఠ్యాంశంగా ఎప్పటికప్పుడు అధ్యయన అంశంగా ఉంటుందని స్పష్టంచేస్తూ పురస్కార గ్రహీతలను ఎంతగానో అభినందించారు. తనికెళ్ళ భరణి మాట్లాడుతూ బాపు నాకు, కవితకు, నాపాటలకు బొమ్మలేశారని అది నా అదృష్టం, పూర్వజన్మ సుకృతమన్నారు. కళకు వారిచ్చే గౌరవం, ప్రేమ మరువలేనిదని, వారితో తన తత్సంబంధాలను నెమరు వేసుకొంటూ, స్నేహానికి పరాకాష్ట బాపురమణలంటూ అభిమానం, అనుభవాలను సభికులతో పంచుకొన్నారు. పురస్కార గ్రహీతలందరినీ అభినందించారు.



బాపు-రమణ పురస్కార గ్రహీతలు పి.శంకర్, పి.విజయలక్ష్మిలతో డా. మామిడి హరికృష్ణ, వి.సుబ్బరాజు, బ్నిం, తనికెళ్ల, విజయకుమార్ తదితరులు

## తాండూర్ కందిపప్పుకు భౌగోళిక గుర్తింపు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణలోని తాండూర్ కంది పప్పుకు జియోగ్రాఫికల్ ఇండికేషన్ (భౌగోళిక గుర్తింపు (జిఐ)) దక్కింది. ఎన్నో ప్రత్యేకతలు కలిగిన తాండూర్ కంది పప్పుకు జీఐ గుర్తింపు ఇస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో కంది పంట దాదాపు 4.10 లక్షల ఎకరాల్లో సాగవుతోంది. ఈ పప్పుపై ఇప్పటికే తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన శాస్త్రవేత్తలు పలు పరిశోధనలు చేశారు. రాష్ట్రంలోని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిధిలోని తాండూర్ కంది పప్పుకు ఒక ప్రత్యేకత ఉంది. కంది పప్పు రకాల్లోనే తాండూర్ కంది పప్పులో ప్రొటీన్స్ వంటి పోషకాలు ఎక్కువగా ఉన్నాయి. ఈ కంది పప్పులో 22 నుండి 24 శాతం వరకూ ప్రొటీన్ ఉన్నట్లు గుర్తింపు ఉంది. మిగిలిన కంది పప్పులతో పోలిస్తే ఈ తాండూర్ కంది పప్పులో మూడింతలు ప్రొటీన్లు ఎక్కువగా ఉన్నాయి. దీంతో పాటు, ఇతర రకాల కన్నా రుచిలో సైతం ఒక ప్రత్యేకతను కలిగి ఉంది. తాండూర్ కంది పప్పుకు భౌగోళిక గుర్తింపు రావడంతో అంతర్జాతీయ ఎగుమతులకు భారీగా పెరిగే అవకాశం ఉందని మార్కెటింగ్ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి.

## చైనా భూఆక్రమణలపై ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదు

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** చైనా భూఆక్రమణలపై ప్రధాని మోడీ పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంతరావు అన్నారు. గురువారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. చైనాకు అడ్డుకట్ట వేయకపోతే దేశానికి ఎంతో నష్టం అన్నారు. ఇది మన దేశ భవిష్యత్తు అందరూ ఆలోచించాలన్నారు. పార్లమెంటులో ఈ అంశాన్ని లేవనెత్తాలని మల్లిఖార్జున ఖర్గే అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయడం మంచి పరిణామం అన్నారు. ఖర్గే తీసుకున్న చొరవ అభినందనీయమన్నారు. బీసీ క్రిమిలేయర్ ఎత్తివేయాలని, కేంద్రంలో బిసిలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి జనగణన జరపాలన్నారు. కెసిఆర్ కుటుంబంపై సోషల్ మీడియాలో వార్తలు వచ్చాయని మా వార్ రూంపై పోలీసులు సీజ్ చేశారు. మరికాంగ్రెస్ నాయకులపై కూడా సోషల్ మీడియాలో వార్తలు వస్తే ఎందుకు పట్టించుకోలేదన్నారు. దేశంలో చాలా మంది జాతీయ పార్టీలు పెట్టారు. కానీ ఎంతవరకు సక్సెస్ అవుతుందనే ముఖ్యమన్నారు. కెసిఆర్ జాతీయ పార్టీ ఎంత వరకు సక్సెస్ అవుతుందనే అనేది చూడాలన్నారు.

## ఎంబిబిఎస్, బిడిఎస్ మేనేజ్‌మెంట్ కోటా సీట్లకు మరోసారి దరఖాస్తులు

రేపు కాకతీయ వర్సిటీ క్యాంపస్‌లోని హెల్ప్‌లైన్ సెంటర్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఎంబిబిఎస్, బిడిఎస్ యాజమాన్య కోటా (మేనేజ్‌మెంట్) సీట్ల భర్తీ కోసం మరోసారి రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తూ కాళోజీ హెల్త్ యూనివర్సిటీ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన ప్రకటనను యూనివర్సిటీ గురువారం జారీ చేసింది. మేనేజ్‌మెంట్ కోటాలో ఎంబిబిఎస్, బిడిఎస్ సీట్లకు ఇప్పటికే మూడు విడతల కౌన్సెలింగ్‌ను యూని వర్సిటీ పూర్తి చేసింది. అయితే విద్యార్థుల తల్లి దండ్రులు మేనేజ్‌మెంట్ కోటాకు మరోసారి అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని ఖాళీ సీట్లకు ఇప్పటికే ఉన్న ప్రవేశాల జీవోను సడలిస్తూ ఈ ఒక్క యేడాది రిజిస్ట్రేషన్‌కు మరో అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కాళోజీ హెల్త్ విశ్వవిద్యాలయం గురువారం మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం రిజిస్ట్రేషన్‌కు ప్రకటన విడుదల చేసింది. అభ్యర్థులు ఈ నెల 17న ఉద యం కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్‌లోని హెల్ప్‌లైన్ సెంటర్‌లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సంబంధిత ధ్రువపత్రాలతో హాజరు కావాల్సి ఉంటుందని యూనివర్సిటీ అధికారులు తెలిపారు. పూర్తి వివరాల కోసం హెల్త్ యూనివర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో చూడాలని ప్రకటనలో పేర్కొన్నారు.



చైర్మన్ హాంసరాజ్ గంగారాంతో ఆర్.కృష్ణయ్య, గుజ్జ కృష్ణ తదితరులు

## జాతీయ బిసి కమిషన్ చైర్మన్‌తో ఎంపి ఆర్.కృష్ణయ్య భేటీ

పలు బిసి డిమాండ్ల అమలుకు ఆదేశాలు ఇవ్వాలని వినతి

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా ఉన్న బిసి డిమాండ్ల పరిష్కా రానికి.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తగుఅదేశాలు ఇవ్వాలని బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపి. ఆర్.కృష్ణయ్య జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హాంసరాజ్ గంగారాం ను విజ్ఞప్తి చేశారు. ఈమేరకు గురువారం ఢిల్లీలోని చైర్మన్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసిలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలల్లో అభివృద్ధికి సంబంధించిన స్కీములు పెట్టాలని, అలాగే దేశంలోని 27రాష్ట్రాల్లో బిసిలకు గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు, ఫీజు రియంబర్స్‌మెంట్ స్కీమ్, స్వయం ఉపాధి పథకాలు, కులవృత్తులకు సబ్సిడీ రుణాలు ఇచ్చేవిధంగా కుల వృత్తులకు కార్పొరేషన్ల ఏర్పాటుకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించాలని కోరినట్లు తెలిపారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లు బిసి రిజర్వేషన్ల అమలులో అక్రమాలకు పాల్పడుతున్నాయని మెరిట్‌లో వచ్చిన వారిని రిజర్వేషన్లలో చూపిస్తు న్నారని, దీనికి అరికట్టడానికి బిసి కమిషన్ తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. అలాగే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల జరిపిన టీచర్ రిక్రూట్ మెంట్‌లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం చేశారని వీటిపై విచారణ జరపాలని కోరామన్నారు. ముఖ్యంగా దేశవ్యాప్తంగా బిసి రిజర్వేషన్లు, సంక్షేమ పథకాల పర్యవేక్షణ, ఉద్యోగ నియామకాలల్లో రిజర్వేషన్లు అమలులో జాతీయ బిసి కమిషన్ చొరవ చూపాలని కోరినట్లు పేర్కొన్నారు. చైర్మన్‌ను కలిసిన వారిలో జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నీలం వెంకటేష్, లాల్‌కృష్ణ, భూపేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

షర్మిల వర్సెస్ ప్రభుత్వమే..

# మాపై కేసులు నమోదు చేయవచ్చు

● వైఎస్సార్‌టిపి లీగల్ సెల్ చైర్మన్ వరప్రసాద్

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** మాకు పాదయాత్రకు కోర్టు అనుమతి ఇచ్చిందని, షర్మిల పాదయాత్ర కోసం మరోసారి హైకోర్టు వెళ్లామని వైఎస్సార్ తెలంగాణ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ వరప్రసాద్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మమ్మల్ని కోర్టుకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారని కోర్టు దృష్టికి తీసుకెళ్లామని వివరించారు. వరంగల్ సిపి అనుమతి ఇచ్చినా, పార్టీ ఆఫీసు నుంచి తమను బయటికి రాకుండా బారికేడ్లు పెట్టి పెట్టి పోలీసులు ఆపేశారని ఆరోపించారు.

షర్మిలను బయటకు రానివ్వడం లేదని మళ్లీ హైకోర్టులో లంచ్ మోషన్ దాఖలు చేశామన్నారు. షర్మిల వల్ల లా అండ్ ఆర్డర్ ప్రాబ్లమ్, ట్రాఫిక్ సమస్య వచ్చిందా ఆయన ప్రశ్నించారు. షర్మిల ఎక్కడికైనా వెళ్లవచ్చు, పోలీసులకు చెప్పాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. పార్టీ ఆఫీసు వద్ద బారికేడ్లు తీసేయాలని కోర్టు ఆదేశించిందని, హైకోర్టు ఆర్డర్ కాపీని పోలీసు అధికారులకు చూపెట్టిన తరువాత రాత్రి బారికేడ్లు తొలగించారని తెలిపారు.

నిబంధనల పేరుతో నోటీసులు పంపారని, 24 గంటలలో సమాధానం ఇవ్వాలని చెప్పారని, మధ్యాహ్నం వివరణ ఇచ్చామని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి ఢిల్లీ వెళ్లి వారం రోజులు కావస్తోందని, ఇంకా వారం వరకు కూడా రాష్ట్రానికి ఆయన రాకపోవచ్చని, అప్పటి వరకు ఎవరినైనా ముఖ్యమంత్రిగా పెట్టారా అని ప్రశ్నించారు. భవిష్యత్తులో షర్మిల వర్సెస్ ప్రభుత్వం అనేదే ఉం టుందని, ఈ నేపథ్యంలో తమపై అనేక కేసులు నమోదు కావచ్చునని, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో పసికందు మృతి

బాధ్యుడైన డాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి
పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**భూపాలపల్లి, డిసెంబరు 15, ప్రభాతవార్త:** పుట్టిన పసికందుకు డాక్టర్లు సరైన వైద్యం అందించనందున మృతి చెందిన సంఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిలో గురువారం జరిగింది. పుట్టిన వెంటనే తమ శిశువు మరణించడాన్ని జీర్ణించుకోలేని తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తంచేసి ఆసుపత్రిలో నిరసన చేపట్టారు. తమ బిడ్డ చనిపోవటానికి డాకర్లు కారణమని ఆరోపిస్తూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిశువు మృతి విషయంలో విచారణ చేపడతామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల సంజీ వయ్య హామీతో తల్లిదండ్రులు నిరసన కార్యక్రమాన్ని విరమించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా బస్వరాజుపల్లికి చెందిన ఈరగాని మమత పురిటి నొప్పులతో బుధవారం రాత్రి మంజూర్‌నగర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. గురువారం తెల్లవారుజామున సాధారణ ప్రసవం చేసిన క్రమంలో శిశువుకు ఊపిరిఆడకపోవటంతో మృతి చెందింది. కాగా శిశువు మృతికి గల కారణాలను ఆసుపత్రి డాకర్లు తల్లిదండ్రులు మమత, తిరుపతికి తెలియజేయకపోగా, మృత శిశువును అలాగే వదిలివెళ్లారు. దాంతో ఆగ్రహం వ్యక్తం చేసిన శిశువు తండ్రి తిరుపతి ఆందోళన చేపట్టారు. డాక్టర్ల నిర్లక్ష్యం వలన తన శిశువు మృతి చెందిందని ఆరోపించారు. ఈ విషయం తెలుసు కున్న పోలీసులు ఆసుపత్రికివెళ్లి సమస్యను అడిగి తెలుసుకున్నారు. నిర్లక్ష్యం గా వ్యవహరించిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. శిశువు మృతి పట్ల స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆకుల సంజీవయ్య ఈ విషయంలో విచారణ చేపట్టి ఈ సంఘటనకు భాద్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# నేటితో ముగియనున్న ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహాసభలు

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** నేటి(శుక్రవారం)తో భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) 17వ జాతీయ మహాసభలు ముగియనున్నాయి. ఈ నెల 13న ప్రారంభమైన మహాసభలు నేడు నూతన కార్యవర్గం ఎంపికతో ముగియనున్నాయి. 17వ జాతీయ మహాసభల సందర్భంగా ఈ నెల 13న హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజాలో విద్యార్థులతో భారీ ర్యాలీ అనంతరం బహిరంగ సభను నిర్వహించి సభలను ప్రారంభించారు. అనంతరం అదే రోజు సాయంత్రం 729 మందితో ప్రతినిధుల సభ ప్రారంభమైంది. గత మూడు రోజులుగా వివిధ తీర్మానాలపై చర్చించిన ప్రతినిధులు భవిష్యత్ కార్యాచరణను సైతం రూపొందించారు. ప్రధానంగా కేంద్రంలోని బీజేపీ రూపొందించిన జాతీయ విద్యా విధానంపై చర్చించిన మహాసభలు.. పేదలను విద్యకు దూరం చేసేదిగా ఉన్న ఎన్ఈపీని వ్యతిరేకించాలని.. దీనికి ప్రత్యామ్నాయంగా ప్రత్యామ్నాయ విద్యా విధానంపై ముసాయిదాను రూపొందించారు. దీనిపై మేధావులు, విద్యావేత్తలు తదితరులతో చర్చించి ప్రత్యామ్నాయ విద్యా విధానంను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానం చేశారు. ఎన్ఈపీని ఉపసంహరించుకోవాలని దేశ వ్యాప్తంగా మిలిటెంట్ ఉద్యమం చేపట్టాలని కూడా తీర్మానం చేసింది ఎస్ఎఫ్ఐ మహాసభ. ఇది కాకుండా దేశంలో చాలా రాష్ట్రాల్లో విద్యార్థి ఎన్నికలు నిర్వహించడం లేదు. విద్యా సంస్థల్లో విద్యార్థి ఎన్నికలను నిర్వహించేలా దేశవ్యాంగా పోరాటాలు చేయాలని తీర్మానించారు.

సిఇసిలో తెలంగాణకు అదనంగా ఒకరికి ఛాన్స్!

### నేడు నూతన కార్యవర్గం ఎన్నిక

మూడు రోజుల చర్చల అనంతరం శుక్రవారం ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యవర్గాన్ని ఎన్నుకోను న్నారు. ఎస్ఎఫ్ఐ జాతీయ కార్యవర్గాన్ని నేషనల్ ఎగ్జికక్యూటీవ్ కౌన్సిల్(సీఈసీ)గా పిలుస్తారు. ప్రస్తుతం సీఈసీ 78 మందితో ఉంది. అందులో తెలంగాణ నుంచి ముగ్గురికి మాత్రమే ప్రస్తుతం అవకాశం కల్పించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న టి నాగరాజు, ఆర్ఎల్ మూర్తి సీఈసీగా కొనసాగుతున్నారు. వారితోపాటు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం నాయకుడు బషీర్ కూడా సీఈసీలో కొనసాగుతున్నారు. అయితే ఈ సారి తెలంగాణకు మహిళా కోటాలో అదనంగా ఒకరిని సీఈసీలోకి తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. హెచ్‌సీయూ నేతను తెలంగాణ కోటాలో కాకుండా ప్రత్యేకంగా చూపుతూ.. తెలంగాణ రాష్ట్రం నుంచి ముగ్గురికి అవకాశం కల్పించనున్నట్టు తెలుస్తోంది. ఇటు తెలంగాణతోపాటు.. అటు ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా సీఈసీలో ముగ్గురు సభ్యులు కొనసాగుతున్నారు. ప్రస్తుతం జాతీయ అధ్యక్షులుగా వీపీ సాను ప్రధాన కార్యదర్శిగా మయూక్ బిస్వాస్ కొనసాగుతున్నారు. వీరిలో ఒకరు మారేన అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది.

## కేరళలో బర్డ్‌ఫ్లూ కలకలం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** కేరళ రాష్ట్రంలో బర్డ్‌ఫ్లూ కలకలం రేపుతోంది. కొట్టాయం జిల్లాలోని అర్పూకర, తలయాజమ్ గ్రామాల్లో బర్డ్‌ఫ్లూ వ్యాప్తి చెందింది. దీంతో ప్రభావిత ప్రాంతాకు ఒక కిలోమీటరు పరిధిలో ఉన్న 8వేల బాతులు, కోళ్లు, ఇతర పెంపుడు పక్షులను చంపాలని అధికారులు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పీకే జయశ్రీ అధ్యక్షతన అత్యవసర సమావేశం నిర్వహించి గ్రామాల్లో క్రిమిసంహారక చర్యలు చేపట్టాలని స్థానిక సంస్థలు, జంతు సంక్షేమ శాఖలను ఆదేశించారు. బర్డ్‌ఫ్లూ కేంద్రంగా ఉన్న 10 కిలోమీటర్ల పరిధిలో మూడు రోజుల పాటు కోడీ, బాతు, పిట్ట, కోడిగుడ్లు, మాంసం అమ్మకాలు, దిగుమతిపై నిషేధం విధిస్తూ జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అర్పూకరలోని డక్‌ఫామ్‌లో, తలయాజమ్‌లోని బ్రాయిలర్ కోళ్ల ఫారమ్‌లో పక్షులు మరణించడంతో వాటి నమూనాలను పరీక్షల కోసం భోపాల్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హై సెక్యూరిటీ యానిమల్ డిసీజెస్ ల్యాబ్‌కు పంపారు. కేరళ జంతు సంరక్షణ శాఖ, స్థానిక సంస్థలు, రెవెన్యూ, పోలీసు, అటవీశాఖ, ఆరోగ్య శాఖ, అగ్నిమాపక శాఖల సమన్వయంతో బర్డ్‌ఫ్లూ నివారణకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# ప్రభుత్వం ఆదుకుంటేనే ఆర్టీసికి మనుగడ

- కార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ కృషి
- యూనియన్‌లు ఉంటేనే సమస్యల పరిష్కారం
- ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రామచంద్రారెడ్డి, ఎం.థామస్‌రెడ్డి

**హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసికార్మికుల ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ ఇక నుంచి కలిసికట్టుగా ముందుకు సాగుతుందని యూనియన్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రామచంద్రారెడ్డి, ఎం.థామస్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆర్టీసికార్మికులకు సంబంధించిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు ప్రభుత్వ పెద్దలతో సంప్రదింపుల జరిపి కార్మికులకు భరోసా కల్పించే విధంగా తమవంతు కృషి చేస్తామని అన్నారు. ఇందులో భాగంగానే ఇక నుంచి టిఎంయూ రెండు యూనియన్‌లు కాదని ఒకే గొడుగు కిందకు వచ్చి కార్మికులంతా ఐక్యంగా సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.
గురువారం సాయంత్రం బాగ్‌లింగంపల్లిలోని విఎస్ యూనియన్ ఆడిటోరియంలో ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ సర్వసభ్య సమావేశం యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.థామస్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కార్మికుల ఆమోదం మేరకు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ముఖ్యసలహాదారులుగా ఎల్.మారయ్య, బి.యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్.కమలాకర్‌గౌడ్, ముఖ్య ఉపాధ్యక్షులుగా పిఎస్.రెడ్డి, ఎం.పి.రెడ్డి, ఎల్.రమేశ్, శ్రీనివాస్ వందేమాతరం, ఉపాధ్యక్షులుగా ఎన్.బాల్‌రెడ్డి, ఎన్.వి.భద్రం, జి.రఘు నందన్, జిపి.సింగ్, జి.అంజయ్య, బి.కొండ య్య, ఎంఆర్‌కె.రావు, ప్రధాన కార్యదర్శిగా ఎం.థామస్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా బి.నరేందర్, జిఎల్.గౌడ్, ఎం.పి.రెడ్డి, శేఖర్, సయీద్, కరుణసాయి, బిడి.రావు, టిఎస్.చారి, ఎ.రామ్‌కిషన్, ఇ.ఈశ్వరయ్యతో పాటు కోశాధికారిగా ఆర్.రాఘవరెడ్డితో పాటు సహాయ కార్యదర్శులు, కార్యనిర్వాహక కార్యదర్శులు, ప్రచార కార్యదర్శులను ఎన్నుకున్నారు. పెండింగ్ సమస్యల పరిష్కారానికి రాష్ట్రముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రులు కెటిఆర్, హరీష్‌రావు, ఆర్టీసి చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, ఎండి విసి.సజ్జన్నార్‌లతో కలిసి సంస్థ పురోభివృద్ధికి తమ వంతు సంపూర్ణ సహకారాన్ని అందిస్తానని అన్నారు. ఆర్టీసి యూనియన్‌లు ఉంటేనే సమస్యల పరిష్కారానికి చొరవ చూపే అవకాశం ఉందని, కాని యూనియన్‌ల ద్వారానే సాధ్యమవుతుందని, ఆర్టీసి యాజమాన్యం కార్మికులను నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సంస్థలో పనిచేస్తున్న 47వేల మంది ఉద్యోగుల అండగా నిలుస్తూ ఉద్యోగులకు, కార్మికులకు ఉద్యోగభద్రత కల్పించడమే లక్ష్యంగా


కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టీసి తెలంగాణ మజ్దూర్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.రామచంద్రారెడ్డి, ఎం.థామస్‌రెడ్డి

ముందుకు సాగుతామన్నారు. టిఎంయు లో అశ్వథామరెడ్డి కోట్ల రూపాయలను అక్రమంగా సొమ్ము చేసుకున్నారని, ఆర్టీసి కార్మికుల నుంచి భవనం నిర్మాణానికి రూ.1.70కోట్ల నిధులను వసూలు చేసి సొమ్ము చేసుకున్నారని, ఇంతవరకు నిర్మాణం అతీగతిలేదని, అశ్వథామరెడ్డిని బహిష్కరించడం జరిగిందన్నారు. సిఎం కెసిఆర్‌కు తమ యూనియన్ అండగా ఉంటుందని, ప్రభుత్వం ఆదుకుంటేనే ఆర్టీసి ఉంటుందని వివరించారు.



## దక్షిణ ఖేర్సన్‌లో కొనసాగుతున్న రష్యా బాంబుదాడులు.. ఇద్దరు పౌరులు మృతి

**కీవ్, డిసెంబరు 15:** ఉక్రెయిన్‌లోని దక్షిణాది నగరమైన ఖేర్సన్‌లో గురువారం రష్యా బలగాలు బాంబుదాడులు జరపగా ఇద్దరు మృత్యువాత పడ్డారని ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. తమ భూభాగాలను కీవ్ సైనికబలగాలు గత నెలలో తిరిగి స్వాధీనం చేసుకున్న తర్వాత ఈ ప్రాంతంపై తాజాగా రష్యా సైనికబలగాలు బాంబుదాడులకు దిగడంతో ఇద్దరు పౌరులు అసువులు బాసారు. నగర కేంద్రంపై శత్రువులు మళ్లీ దాడులకు దిగారు. రష్యా బాంబు దాడులు ఖేర్సన్ ప్రాంతంలోని పరిపాలనా భవనానికి వంద మీటర్ల దూరంలోని జరిగాయని ఉక్రెయిన్ అధ్యక్ష కార్యాలయంలోని డిప్యూటీ హెడ్ కిరిలో త్యామోషెంకో సామాజిక మాధ్యమంలో పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఇద్దరు పౌరులు మృత్యువాత పడినట్లు తమకు సమాచారం అందిందని, ఘటనా స్థలానికి అత్యవసర సేవల బృందం చేరుకుందని ఆయన అన్నారు. ఉక్రెయిన్‌పై ఈ యేడాదిలో ఫిబ్రవరిలో రష్యా దాడి చేసిన కొద్దికాలానికే ఖేర్సన్ ప్రాంతానికి రష్యా సైనిక బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. అయితే యుద్ధానికి ముందు ఈ ప్రాంతంలో దాదాపు మూడు లక్షల మంది జనాభా ఉండేవారు. అయితే ఈ నగరాన్ని గత నెలలో ఉ క్రెయిన్ తిరిగి స్వాధీనం చేసుకున్నది. దీనితో రష్యాకు గణనీయమైన సైనికంగా ఓటమి చెందినట్టయింది. ఖేర్సన్ ప్రాంతం వెంట ప్రవహిస్తున్న డ్నిప్రో నదీ తీరానికి ఎదురుగు ఉన్న రష్యా సైనిక బలగాలు వెనక్కు తగ్గాయి. ఇక అప్పటి నుంచి ఖేర్సన్ నగరంపై మాటిమాటికి బాంబు దాడులు జరిపి ప్రధానమైన మౌలిక సదుపాయాలను ధ్వంసం చేస్తున్నది. దక్షిణ ఖేర్సన్ ప్రాంతమంతటా గత 24 గంటల్లో రష్యా బాంబుల వర్షం కురిపిస్తూనే ఉందని గురువారం టిమోషెంకో తెలిపారు. ఈ బాంబుదాడుల్లో ముగ్గురు మృతి చెందిగా మరో 13 మంది గాయపడ్డారని ఆయన అన్నారు.

## ఎమ్మెల్యేల కొనుగోలు కేసు ఎసిబితోనే దర్యాప్తు చేయాలి కదా

సిఎం ఎవిడెన్స్‌ను చూపి తదుపరి విచారణ చేపడ్తాం

ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు, విచారణ నేటికి వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** ఎమ్మెల్యేలకు ఎరకేసును సిబిఐ లేదా ప్రత్యేక దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలంటూ నిందితులు, బిజెపి దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టు గురువారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా సిఎం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం గురించి బిజెపి తరఫు న్యాయవాది ప్రస్తావిస్తూ అక్కడి వివరాలను కోర్టుకు వివరించారు. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో సిఎం కెసిఆర్ ఇచ్చిన ఎవిడెన్స్‌ను పరిగణలోకి తీసుకుంటామని హైకోర్టు స్పష్టం చేసింది. సిఎం ఇచ్చిన ఎవిడెన్స్‌ను చూపి తదుపరి విచారణ చేపడతామని పేర్కొంది. ఫాంహౌస్ కేసు వీడియోలు, ఆడియోలు దర్యాప్తు దశలో లీక్ అవ్వడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. హైప్రొఫైల్ కేసులో దర్యాప్తు మధ్యలోనే ఆధారాలు ఎలా బయటికి వెళ్లాయని అడిగారు. సిట్ దర్యాప్తు సక్రమంగా లేదని పిటీషనర్లు కోర్టుకు విన్నవించారు. ఈ కేసును లా అండ్ ఆర్డర్ పోలీసులు కాకుండా ఏసీబీతో ఎందుకు విచారణ జరిపించలేదని పిటీషనర్ తరఫున న్యాయవాది వాదించారు. అవినీతి నిరోధక చట్టంలోని సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయని, అలాంటప్పుడు శాంతిభద్రతల విభాగంతో ఎలా దర్యాప్తు చేయిస్తున్నారని వాదించారు. ఆ కేసులను ఏసీబీతోనే విచారణ జరిపించాలన్న నిబంధన ఉందని న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. సెక్షన్ 17బీ ప్రకారం మెట్రోపాలిటన్ నగరాల్లో ఏసీపీ స్థాయి అధికారి పీసీ యాక్ట్ కేసులను విచారించవచ్చని అడ్వొకేట్ జనరల్ కోర్టుకు తెలిపారు. అయితే 2003లో ఏసీపీ పరిధిని ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో జారీ చేసిందని దాని ప్రకారం 2003 నుంచి నమోదైన పీసీ యాక్ట్ కేసులన్నీ ఏసీబీనే విచారించాలని పిటీషనర్లు వాదించారు. కేసు విషయాలు బయటకి పొక్కుతున్నాయని, అందుకే రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌తో కాకుండా సిబిఐతో విచారణ జరిపించాలని పిటీషనర్లు కోర్టును కోరారు. పిటీషనర్ల అభ్యంతరాలన్నీ పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం విచారణ ముగించింది. మధ్యంతర పిటీషన్లలో ఏమైనా అభ్యంతరాలుంటే శుక్రవారం చెప్పాలంటూ పిటీషనర్ల తరపు న్యాయవాదులను ఆదేశిస్తూ తీర్పును వాయిదా వేసింది.

## ఆ శరీర భాగాలు శ్రద్ధా వాకర్‌వే!

డిఎన్‌ఎ నివేదికలో వెల్లడి



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన కాల్‌సెంటర్ ఉద్యోగి శ్రద్ధా వాకర్ హత్య కేసులో కీలక పురోగతి చోటు చేసుకుంది. దేశ రాజధానిలోని మెహ్రౌలీ అటవీ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న శరీర భాగాలు శ్రద్ధా వాకర్‌వేనని నిర్ధారణ అయింది. ఆమె తండ్రి నుంచి సేకరించిన డిఎన్‌ఎ నమూనాతో అవి సరిపోలినట్లు తాజా నివేదికలో వెల్లడైంది. వివిధ ప్రాంతాల్లో లభించిన ఎముకల డిఎన్‌ఎ నివేదిక పోలీసులకు చేరింది. అవి శ్రద్ధా వాకర్ తండ్రి నమూనాతో సరిపోలాయి అని అధికార వర్గాలు వెల్లడించాయి. మరోవైపు శ్రద్ధా వాకర్ హత్య కేసులో వాస్తవాలను ధ్రువీకరించుకునేందుకు ఢిల్లీ పోలీసులు ముమ్మర దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇప్పటికే ఆఫ్తాబ్‌కు పాలిగ్రాఫ్‌తో పాటు నార్కో పరీక్షలు కూడా పూర్తిచేశారు. ఆమె శరీర భాగాలను 35 భాగాలుగా చేసిన పడేసినట్లు అనుమానిస్తుండగా, వాటిలో ఇప్పటివరకు 13 భాగాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు మిగతా వాటికోసం గాలిస్తూనే ఉన్నారు. మరోవైపు తన కుమార్తెను అతి దారుణంగా హత్య చేసిన ఆఫ్తాబ్ పూనావాలాను ఉరితీయాలని శ్రద్ధావాకర్ తండ్రి వికాస్ డిమాండ్ చేస్తున్న సంగతి విదితమే. ఇటీవలే మీడియా ముందుకు వచ్చిన ఆయన మహారాష్ట్ర పోలీసులు సమయానికి స్పందించి ఉంటే తన కుమార్తె బతికేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే ఇప్పుడు ఢిల్లీ పోలీసుల దర్యాప్తు సరైన దిశగానే సాగుతోందన్న ఆయన ఆఫ్తాబ్‌ను ఉరితీయాలని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు.

# మృత్యువును జయించిన రాజు

ఫలించిన అధికారుల కృషి.. సురక్షితంగా బయటపడిన వైనం

పోలీస్ అధికారులను అభినందించిన డిజిపి మహేందర్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** కామారెడ్డి జిల్లాల్లో వేటకు వెళ్లి బండరాళ్ల మధ్య తలకిందులుగా ఇరుక్కుని నరకయాతన అనుభవించిన షాడ రాజు మృత్యువును జయించాడు. పోలీస్, అటవీ, రెవెన్యూ, అగ్నిమాపక, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు తీవ్రంగా శ్రమించి అతడిని రక్షించారు. సుమారు 43 గంటల తర్వాత అధికారుల కృషి ఫలించడంతో రాజును సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. శరీరంపై గాయాలు కావడంతో అతడిని అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. తొలుత రాజును రక్షించేందుకు అతడి స్నేహితుడు అశోక్ యత్నించారు. బండరాళ్ల వద్దకు వెళ్లి అతడిలో మనధైర్యం నింపే ప్రయత్నాలు చేశారు. అశోక్ ద్వారా అధికారులు రాజుకు ద్రవ పదార్థాలను అందించారు. మంగళవారం సాయంత్రం రాజు ఇరుక్కుపోగా... బుధవారం నుంచి అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. గురువారం ఉదయం రెండు జేసీబీలు, ఇతర యంత్రాల సాయంతో బండరాళ్లను తొలగించారు. జిల్లా అదనపు ఎస్పీ అన్యోన్య, ఇన్‌చార్జి తహసీల్దార్ సాయిలు ఎప్పటికప్పుడు సహాయక చర్యలను పర్యవేక్షించారు. రాజును క్షేమంగా బయటకు తీయడంతో కుటుంబ సభ్యులు, బంధువులు ఆనందం వ్యక్తం చేసి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

**వేటకు వెళ్లినందున తొలుత సమాచారం ఇవ్వకుండా..**

రామారెడ్డి మండలం రెడ్డిపేటకు చెందిన షాడ రాజు మంగళవారం సాయంత్రం మిత్రుడు మహేశ్‌తో కలిసి ఘన్‌పూర్ శివారు అడవిలో వేటకు వెళ్లాడు. రాళ్లపై నుంచి వెళ్తుండగా సెల్‌ఫోన్ పడిపోయింది. దాన్ని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తూ తలకిందులుగా రాళ్ల మధ్యలోకి జారి ఇరుక్కుపోయాడు. వెంట వచ్చిన మిత్రుడు బయటకు తీసేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. కాళ్లు, ఒక చేయి మాత్రమే బయటకు కనిపించాయి. వేటకు వెళ్లిన కారణంగా అధికారులకు సమాచారం ఇవ్వకుండా కుటుంబసభ్యులు, మిత్రులు బుధవారం మధ్యాహ్నం వరకు బయటకు తీసేందుకు శ్రమించారు. వీలుకాదని తెలియడంతో పోలీసులకు సమాచారం అందించారు. రాజును బయటకు తీసేందుకు అడిషినల్ ఎస్పీ అన్యోన్య అధ్వర్యంలో యంత్రాలతో బుధవారం రాత్రి కూడా ప్రయత్నాలు కొనసాగించారు. అతడికి ధైర్యం చెబుతూ... నీళ్లు, ఓఆర్ఎస్ తాగించేందుకు ప్రయత్నించారు. రాజుకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కామారెడ్డి జిల్లాలో మంగళవారం వేటకు వెళ్లి బండరాళ్ల మధ్య తలకిందులుగా ఇరుక్కుపోయిన వ్యక్తిని సురక్షితంగా రక్షించడంలో కీలక పాత్ర వహించిన కామారెడ్డి పోలీస్ సూపరింటెండ్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు సంబంధిత పోలీసు అధికారులు, అటవీ, రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులను డిజిపి మహేందర్‌రెడ్డి అభినందించారు.

## 2024 నాటికి క్షయ నిర్మూలన జరగాలి

రెడ్‌క్రాస్ సొసైటీ వార్షిక సమావేశంలో గవర్నర్ తమిళిసై

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** కరోనా సమయంలో ప్రజారోగ్య పరిరక్షణకు రెడ్ క్రాస్ సభ్యులు చేసిన కృషిని మరువలేమని గవర్నర్ తమిళిసై అన్నారు. గురువారం రాజ్‌భవన్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ స్టేట్ బ్రాంచ్ వార్షిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2019-20, 2020-21, 2021-22 సంవత్సరాలకుగానూ అవార్డులను గవర్నర్ ప్రధానం చేశారు. దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా తెలంగాణలో కూడా 2024 నాటికి టీబీ నిర్మూలన జరగాలని గవర్నర్ తెలిపారు. తలసేమియా పేషంట్ల కోసం ఎన్నో వైద్య శిబిరాలను రెడ్ క్రాస్ ఏర్పాటు చేసిందని చెప్పారు. కరోనా సమయంలో తెలంగాణలోని మూడు జిల్లాల్లో గిరిజనుల కోసం పలు కార్యక్రమాలు చేపట్టామన్నారు. గిరిజనులకు న్యూట్రిషన్ ఫుడ్ అందించామని చెప్పారు.

## ఢిల్లీ లిక్కర్ స్కామ్ నిందితులందరికీ సమన్లు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 15:** ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో సిబిఐ దాఖలు చేసిన చార్జిషీట్‌ను ట్రయల్ కోర్టు పరిగణలోకి తీసుకుంది. ఢిల్లీ ప్రభుత్వానికి చెందిన ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులు సహా ఈ కేసులోని మొత్తం ఏడుగురు నిందితులకు కోర్టు సమన్లు జారీ చేసింది. కేసు తదుపరి విచారణను జనవరి 3కు వాయిదా వేసింది. అయితే లిక్కర్ స్కామ్‌పై సమగ్ర దర్యాప్తు తర్వాత నవంబర్ 25న సిబిఐ దాదాపు 10వేల పేజీల చార్జిషీట్‌ను సమర్పించింది. ఇందులోని ఏడుగురు నిందితుల్లో విజయ్‌నాయర్, అభిషేక్ బోయినపల్లి, రామచంద్ర పిళ్లై, మూత గౌతమ్, సమీర్ మహేంద్రు, కుల్దీప్‌సింగ్, నరేందర్ సింగ్ ఉన్నారు. వీరందరూ జనవరి 3న తమ ఎదుట హాజరు కావాలని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు గురువారం ఆదేశించింది. సిబిఐ చార్జ్‌షీట్‌లో ఢిల్లీలో డిప్యూటీ సిఎం మనీశ్ సిసోడియా పేరు లేదు. అయితే ఆయనపై ఇంకా దర్యాప్తు కొనసాగుతోందని సిబిఐ తరఫు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు.

సైరస్ మిస్త్రీ ప్రమాదఘటన నేపథ్యంలో

## వంతెనలపై రెయిలింగ్ స్థానంలోక్రాష్ బారియర్లు



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** మూడు నెలల క్రితం ప్రముఖ పారిశ్రామికవేత్త సైరస్ మిస్త్రీ కారు ప్రమాదంలో అకాల మరణం చెందడం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. కారు అతివేగం, సీటు బెల్టు పెట్టుకోకపోవ దంతోపాటు ప్రమాదం జరిగిన వంతెన వద్ద క్రాష్ బారియర్లు లేకపోవడం కూడా ఈ దుర్ఘటనకు ఓ కారణమని వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే వంతెనల వద్ద వాహనాల భద్రతా ప్రమాణాలపై కేంద్రప్రభుత్వం దృష్టి సారించింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని బ్రిడ్జిలపై రెయిలింగ్స్ తొలగించి వాటి స్థానంలో క్రాష్ బారియర్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. వంతెనలపై రెయిలింగ్స్‌ను తొలగించి క్రాష్ బారియర్లను ఏర్పాటు చేసే అవసరంపై కేంద్ర రోడ్లు, రహదారుల మంత్రిత్వ శాఖ ఇటీవల అన్ని రాష్ట్రాలు, జాతీయ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులకు ఓ సర్క్యులర్ జారీ చేసినట్లు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. వంతెనలపై రాకపోకలు సాగించే వాహనాలకు భద్రత కల్పించేందుకు క్రాష్ బారియర్లను ఏర్పాటు చేయడం అత్యవసరం. అయితే ప్రస్తుతం ఉన్న వంతెనలను వెడల్పు చేయకుండా వాటి రెయిలింగ్స్‌ను మార్చడం నిర్మాణపరంగా సమర్థంగా ఉంటుందా? లేదా? అన్నదే సమస్య. సమస్య. ఈ విషయాన్ని మంత్రిత్వశాఖ పరిశీలిస్తోంది. అయితే రెయిలింగ్స్ స్థానంలో క్రాష్ బారియర్లను ఏర్పాటు చేసేముందు కొన్ని కీలక అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. క్రాష్ బారియర్ల నిలువు పటిష్టత, డిజైన్‌లోడ్, కాంక్రీట్ నాణ్యతను తనిఖీ చేయాలి అని ఆ సర్క్యులర్‌లో పేర్కొన్నారు. ఇక ఫుట్‌పాత్ ఉన్నా లేకపోయినా కొత్తగా నిర్మించే వంతెనలకు క్రాష్ బారియర్లను ఏర్పాటు చేయాలని ఆ సర్క్యులర్‌లో సూచించారు. రెండు లేన్లతో ఉన్న వంతెనలన్నీ వెడల్పు చేసినా చేయకపోయినా లోపలి వైపు క్రాష్ బారియర్లు బయటివైపు పాదచారుల రెయిలింగ్స్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి. ఇక నాలుగు లేన్లతో ఉన్న వంతెనలకైతే రెయిలింగ్స్‌ను తొలగించి వాటి స్థానంలో క్రాష్ బారియర్లను అమర్చాలి అని కేంద్ర మంత్రిత్వశాఖ స్పష్టం చేసినట్లు ఆ సర్క్యులర్‌లో ఉంది. ఈ యేడాది సెప్టెంబరులో టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ కన్నుమూసిన విషయం తెలిసిందే. మహారాష్ట్రలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన దుర్మరణం పాలయ్యారు. అహ్మదాబాద్ నుంచి ముంబయి వెళుతుండగా మహారాష్ట్రలోని పాల్ఘార్ జిల్లాలో సూర్యనది వంతెనపై ఆయన ప్రయాణిస్తున్న కారు రెయిలింగ్‌ను ఢీకొట్టింది. ఈ ఘటనలో మిస్త్రీతో పాటు మరో వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. కారులో మిస్త్రీ వెనుకవైపు కూర్చున్నారు. అతివేగమే ప్రమాదానికి కారణంగా తెలిసింది. ప్రమాద సమయంలో మిస్త్రీ సీటు బెల్టు కూడా పెట్టుకోలేదట. ఇక, ఆ వంతెన గోడ వద్ద క్రాష్ బారియర్లు ఉంటే ప్రమాద తీవ్రత తగ్గేదేమో అనే అభిప్రాయాలు వినిపించాయి.



## సాధారణ కార్మికులకు అమెరికా వీసాలు

**వాషింగ్టన్, డిసెంబరు 15:** నిపుణులు కాని సాధారణ విదేశీ కార్మికులకు అమెరికాలో పని చేయడానికి మొదటిసారి అదనంగా 64,716 తాత్కాలిక వీసాలను మంజూరు చేయనున్నట్లు అమెరికా ప్రకటించింది. ఈ వీసాలను హెచ్ 2 బి వీసాలంటారు. 2023లో అమెరికన్ వ్యాపార సంస్థలకు సాధారణ కూలీలను అందుబాటులో ఉంచడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. అమెరికన్ కార్మికులు చేయడానికి ఇష్టపడని పనులను విదేశీ కూలీలకు అప్పగిస్తారు. హెచ్2 వీసాలను విదేశీ కార్మికులు అమెరికాలో పరిమిత కాలంపాటు వ్యవసాయేతర పనులు, సేవలు అందించడం కోసం ఇస్తారు. సీజనువారి అవసరాల కోసం, ఒకే దఫాలో ముగించే పనుల కోసం ఈ వీసాలు పనికొస్తాయి. కార్మికులకు దీర్ఘకాలం గిరాకీ ఉండే పనులతోపాటు అప్పుడప్పుడూ గిరాకీ ఉండే పనులను కూడా ఈ తాత్కాలిక వీసాలు మంజూరు చేస్తారు. యేడాది పొడవునా విదేశీ వలస కూలీలకు హెచ్2 బి వీసాలు ఇవ్వాలని అమెరికా నిర్ణయించడం ఇదే ప్రథమం. వీటి వల్ల భారతీయులకు పెద్దగా ప్రయోజనం ఉండదని భావిస్తున్నారు. నైపుణ్యాలు గల భారతీయులు హెచ్1 బి వీసాల మీద అమెరికాలో హైటెక్ రంగాల్లో, ఇతర వృత్తుల్లో పనిచేయడానికే ఎక్కువగా ఇష్టపడతారు.

## టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌కు అరుదైన లీడింగ్ మాన్ అవార్డు



**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌కు అరుదైన అవార్డు దక్కింది. స్టైలిష్ స్టార్‌కు జి క్యూ మెన్ మ్యాగజైన్ 2022 ఆఫ్ ది ఇయర్ పురస్కారం లభించింది. స్వయంగా ఈ బృందం హైదరాబాద్‌కు వచ్చి అల్లు అర్జున్‌కు అందచేశారు. లీడింగ్ మాన్ టైటిల్‌తో గౌరవించింది. ఫలక్ నుమా ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును అర్జున్‌కు అందచేశారు. అల్లు అరుజన్ పుష్పతి రైజ్ సినిమా చేసినప్పటి నుండి ఆయన కెరియర్ అనూహ్య మలుపు తిరిగిందనే టాక్ చిత్ర పరిశ్రమలో ఉంది. పుష్ప సినిమా కారణంగా పాన్ ఇండియా హీరోగా బన్నీకి మంచి గుర్తింపు వచ్చింది. ఇక రష్యాలో విడుదలైన పుష్ప సినిమా ఇటీవల ఫిలింఫేర్ సౌత్‌లో పలు పురస్కారాలను అందుకుంది. అర్జున్‌కు ఉత్తమ నటుడిగా అవార్డు కూడా వచ్చింది.

## చైనాతో మనం వాణిజ్యం ఎందుకు మానుకోవడం లేదు?

కేంద్రాన్ని ప్రశ్నించిన ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, డిసెంబరు 15:** అరుణాచల్‌ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్‌లోని యాంగ్ట్సే వద్ద ఇటీవల భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణ నేపథ్యంలో ఢిల్లీ సిఎం అర్వింద్ కేజ్రీవాల్ కీలక వ్యాఖ్యలు చేశారు. చైనాతో భారత్ ఎందుకు వాణిజ్యం మానుకోవడం లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. చైనాతో మనం వాణిజ్యాన్ని ఎందుకు మానుకోవడం లేదు. చైనా నుంచి దిగుమతి అయ్యే చాలా వస్తువులు భారతదేశంలోనే తయారవుతున్నాయి కదా అని పేర్కొన్నారు. చైనాతో వాణిజ్యాన్ని నిలిపివేయడం ద్వారా దుందుడుకుతనంతో మనపైకి వస్తున్న ఆ దేశానికి గుణపాఠం చెప్పడంతో పాటు మనదేశంలో ఉపాధికల్పన కూడా జరుగుతుందన్నారు. డిసెంబరు 9న తవాంగ్‌లో వాస్తవాధీన రేఖ వద్ద చైనాతో చెలరేగిన ఘర్షణలో మనదేశానికి చెందిన ఆరుగురు సైనికులు గాయపడినట్లు వార్తలపై ఇటీవల స్పందించిన కేజ్రీవాల్ చైనా దూకుడును అడ్డుకున్న మన జవాన్లు దేశానికే గర్వకారణమన్నారు. వారి ధైర్యసాహసాలకు వందనాలు తెలిపారు. గాయపడిన వారంతా త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తూ ట్వీట్ చేశారు. చైనా సేనల దూకుడుపై భారత ప్రభుత్వం తీవ్రంగా స్పందిస్తోంది. ఈ ఘటనపై నిన్న కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ పార్లమెంట్‌లో ప్రకటన చేశారు. మనదేశ భూభాగంలోకి చొచ్చుకుని వచ్చేందుకు ప్రయత్నించిన చైనా సేనల్ని భారత్ సైన్యం దీటుగా తిప్పికొట్టిందన్నారు. జూన్ 2020లో తూర్పు లద్దాఖ్‌లోని గల్వాన్ లోయలో భారత్, చైనా బలగాలు తీవ్రస్థాయిలో ఘర్షణపడ్డ తర్వాత ఇరుదేశాల మధ్య మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొనడం ఇదే తొలిసారి. అప్పటి ఘటనలో తెలంగాణకు చెందిన కల్నల్ సంతోష్‌బాబు సహా 20మంది భారత సైనికులు వీరమరణం పొందిన ఘటన యావత్ దేశాన్ని కలచివేసింది. ఆ తర్వాత వివిధ దశల్లో కమాండర్‌స్థాయి చర్చలు జరిగిన తర్వాత యథాతథ స్థితిని కొనసాగించాలన్న నిబంధనపై ఇరుదేశాలు తమ బలగాలను వెనక్కి తీసుకున్నప్పటికీ తాజాగా తవాంగ్ సెక్టార్‌లో మరోసారి ఉద్రిక్త వాతావరణం నెలకొన్న నేపథ్యంలో కేజ్రీవాల్ ఆ దేశంతో వాణిజ్యాన్ని నిలిపివేయడం ద్వారా డ్రాగన్‌కు గట్టి బుద్ధి చెప్పవచ్చని అభిప్రాయపడ్డారు.

# 40 బిసి కులాలను కేంద్ర ఒబిసి జాబితాలో చేర్చాలి

**జాతీయ బిసి కమిషన్‌ను కోరిన తెలంగాణ బిసి కమిషన్ సభ్యులు**

**హైదరాబాద్, డిసెంబరు 15, ప్రభాతవార్త:** తెలంగాణకు చెందిన 40 బీసీ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో కలపాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కె కిషోర్‌గౌడ్, శుభప్రద పటేల్ జాతీయ బీసీ కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. గురువారం ఢిల్లీలోని ఎన్‌సీబీసీ కార్యాలయంలో జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్ హన్స్‌రాజ్ గంగారాం అహీర్‌ను తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కలిసి పలు సమస్యలపై వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. తెలంగాణలోని 40 బీసీ కులాలు కేంద్ర ఓబీసీ జాబితాలో లేకపోవడంతో వారు కేంద్రంలో విద్యాపరంగా, ఉద్యోగపరంగా రిజర్వేషన్ల ఫలాలను కోల్పోతున్నారని బీసీ కమిషన్ సభ్యులు శుభప్రద పటేల్ తెలిపారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు బీసీలుగా గుర్తించిన కులాలను కూడా కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చకపోవడం తీవ్ర అన్యాయమన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా బీసీ కులాలను ఓబీసీ జాబితాలో చేర్చడంలో ముందడుగు పడటం లేదన్నారు.
గత ఏడాది డిసెంబర్‌లో జాతీయ బీసీ కమిషన్ కులాలపై విచారణ చేపట్టారని.. తెలంగాణ ప్రభుత్వం, బీసీ కమిషన్ వెనుకబడిన కులాలపై లోతుగా అధ్యయనం చేసి వారి స్థితిగతులను తెలుసుకొని నివేదికను అందించడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో బీసీ కులాలుగా గుర్తింపు ఉన్న అన్ని కులాలను పరిశీలించి వాటన్నింటిని పరిగణనలోకి తీసుకొని రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తేనే అందరికీ



న్యాయం జరుగుతుందన్నారు. తక్షణమే జాతీయ బీసీ కమిషన్ తెలంగాణలోని 40 బీసీ కులాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అధ్వర్యంలో చేపట్టబోయే జనగణనలో కులగణన చేపట్టాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యులు కిషోర్‌గౌడ్ కోరారు. బీసీ కులాల జనాభా లెక్కలు లేకపోవడంతో రిజర్వేషన్ల శాతం నిర్ణయించడంలో ప్రభుత్వాలు ఇబ్బందులు పడుతున్నాయన్నారు. ఇప్పటికే జనగణనలో కుల ప్రాతిపదికన వివరాలు సేకరించాలంటూ అన్ని రాష్ట్రాల్లోనూ చర్చ జరుగుతోందని కిషోర్ గౌడ్ తెలిపారు. ఏపీ, తెలంగాణ, బీహార్, మహారాష్ట్ర, తమిళనాడు ప్రభుత్వాలు ఈ మేరకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాయని ఆయన గుర్తు చేశారు. కులగణన చేస్తే దేశవ్యాప్తంగా ఉన్న బీసీలకు ఉపయోగపడుతుందని కిషోర్‌గౌడ్ తెలిపారు.

# 17న '18 పేజెస్' ట్రైలర్



జిఎ2 పిక్చర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న చిత్రం 18 పేజెస్..నిఖిల్ సిద్ధా, అనుపమ పరమేశ్వరన్ నటిస్తున్న ఈసినిమాను బన్నీ వాసు నిర్మిస్తున్నారు.. మెగా నిర్మాత అల్లు అరవింద్: సమర్పిస్తున్నారు. ఇటీవలే కార్తికేయ సినిమాతో పాన్ఇండియా హిట్ అందుకున్న నిఖిల్ , అనుపమ జంటగా నటిస్తున్న ఈచిత్రానికి పాన్ఇండియా డైరెక్టర్ సుకుమార్ కథను అందించారు. ఆయన శిష్యుడు సూర్యప్రతాప్ పల్నాటి దర్శకత్వం వహిస్తున్నారు ఇటీవల విడుదలైన టీజర్కుమంచి స్పందన వచ్చింది.. పాటలకు కూడ అనూహ్యస్పందన వచ్చి సినిమాపై అంచనాలు పెంచేశాయి.. ఈ తరుణంలో ఈచిత్రం ట్రైలర్ను ఈనెల 17న విడుదల చేస్తున్నట్టు




న్యూ ఫొటోలుక్ కియారా అద్వాని

# కథే హీరో అనేది నా నమ్మకం

శ్రీసింహా కోడూరి, నేహ సోలంకి జంటగా నటిస్తున్న సినిమా బాగ్ సాలే.. క్రైమ్, కామెడీ జానర్లో తెరకెక్కుతోంది.. ఈచిత్రాన్ని వేదాన్ష్ క్రియేటివ్ వర్క్స్, బిగ్ బెన్, సినీ వ్యాలీ మూవీస్ సినిమా బ్యానర్లపై అర్జున్ దాస్యన్, యష్ రంగినేనితో కలిసి నిర్మిస్తున్నారు కళ్యాణ్ సింగనమల.. ఈచిత్రానికి ప్రణీత్సాయి దర్శకత్వం వహిస్తున్నారు.. అనేక చిత్రాలకు ఫైనాన్షియర్ గా వ్యవహరించిన కళ్యాణ్ సింగనమల బాగ్ సాలే చిత్రంతో నిర్మాతగా తెలుగు పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. త్వరలో ఈసినిమా విడుదలకు సిద్ధమవుతోంది.. సినీ వ్యాలీ మూవీస్ పతాకంపై ఇకపై ఏడాదికి మూడు సినిమాలు నిర్మిస్తానని ఆయన పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. నేను అమెరికాలో స్థిరపడిన ఎన్నారైని.. సినిమాలంటే ఇష్టం గత 12 నుంచి 14 ఏళ్లుగా ఫైనాన్షియర్గా , ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా పలు చిత్రాలకు పనిచేశాను.. అనేక పెద్ద ప్రొడక్షన్ హౌస్లకు వర్క్చేశాన.. మధుర ఎంటర్టైన్మెంట్స్ నిర్మించిన ఫ్యాషన్ డిజైనర్, సన్ ఆఫ్ లేడీస్ టైలర్ , మాయా చిత్రాలకు కోప్రొడ్యూసర్గా వ్యవహరించినట్టు తెలిపారు. బాగ్ సాలే కథ చాలా కొత్తగా అన్పించింది.. క్రైమ్కామెడీ నేపథ్యంలో కథళో సోషియో ఫాంటసీ అంశాలు కలిసి ఉన్నాయి. ఆద్యంతం వినోదాత్మకంగా సాగుతుంది.. ఒక రోలర్ కోస్టర్ రైడ్ లాంటి అనుభూతిని ఇస్తుంది.. ఈసినిమా మన తెలుగు ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని నమ్మాను.. నేను అమెరికాలో ఉన్నా , ఎపుడూ మన ఇండస్ట్రీతో టచ్లోనే ఉన్నాను. ఇక్కడి మూవీస్ ట్రెండ్, ప్రేక్షకుల అభిరుచిని ఇక్కడి మిత్రుల ద్వారా ఎప్పటికపుడు తెలుసుకుంటూనే ఉన్నాను. దర్శకుడు ప్రణీత్సాయి ప్రతిభావంతుడు.. తన తొలిసినిమా సూర్యకాంతం చూశాను. సబ్జెక్టును చాలా బాగా టేకప్ చేశాడు .బాగ్ సాలే కథన మన ఊహకు అందనతం లాగా రాశాడు.. ప్రతి సీన్ కొత్తగా ఉంటుంది.. ఇందులో హీరో సినిమా అంతా పరుగులు పెడుతూనే ఉంటాడు.. ఈ సినిమా ప్రణీత్కు మరింత పేరు తీసుకొస్తుంది.. త్వరలోనే ఈచిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాం.. నా దృష్టిలో కథే సినిమాకు హీరో.. ఇపుడున్న ట్రెండ్ చూస్తుంటే ప్రేక్షకులు క్లియర్గా ఉన్నారు.. వాళ్లకు కథ బాగుంటే చాలు హీరో ఎవరనేది పట్టించుకోవటం లేదు.. ఆ సినిమాను ఆదరిస్తున్నారు.. నిర్మాతగా విభిన్నమైన చిత్రాలు చేయాలనుకుంటున్నాను.. మా సంస్థపై తెలుగు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచే చిత్రాలు నిర్మిస్తాం.. అన్నితరహా మూవీస్ చేఆస్తం.. ప్రసుత్తం మూడు చిత్రాలతోపాటు ఓ వెబ్సిరీస్ నిర్మిస్తున్నాను.



## 'బాగ్సాలే' నిర్మాత కళ్యాణ్ సింగనమల

# 'కొరమీను' నుంచి మెలోడీ సాంగ్



ఆనంద్ రవి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కొరమీను.. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో ఫుల్ బాటిల్ ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై పెళ్లకూరు సమన్య రెడ్డి నిర్మిస్తున్న ఈసినిమా ఈనెల 31న విడుదల కానుంది.. శ్రీపతి కర్రి దర్శక త్వం వహిస్తున్నారు.. జాలరిపేట అనే మత్స్యకారుల కాలనీకి కొత్తగా వచ్చిన పోలీసు మీసాల రాజు ఎవురు తీసేశారనేది ఆసక్తికరమైన అంశంతో ముడి పడిన మూవీ ఇది.. ఓ డ్రైవర్, అహంకారంతో కూడిన, బాగా డబ్బున్న అతని యజమాని , వైజాగ్లో శక్తివంతమైన పోలీసు ఈ మూడు క్యారెక్టర్ల మధ్య నడిచే చిత్రమిది.. ప్రమోషన్స్ కూడ బాగా ఆకట్టుకుం టున్నాయి.. తాజాగా ఈచిత్రం నుంచి మీనాచ్చి, మీనాచ్చి అనే మెలోడీ సాంగ్నుయూనిట్ విడుదల చేసింది.. ఈ పాట అందరినీ ఆకట్టుకుంటోంది..అనంత్ నారాయణన్ ఎజి ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. ఆనంద్ రవికి జోడీగా కిషోరి ధాత్రక్ నటించింది. గంగ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై మహేశ్వర్రెడ్డి తెలుగు రాష్ట్రాల్లో డిసెంబర్ 31న రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# 'శాసన సభ' విలువను పెంచే కథ రాయటం గర్వంగా ఉంది

పొలిటికల్ జర్నలిస్టుగా కెరీర్ను ప్రారంభించిన ఆ తర్వాత సినీ జర్నలిస్టుగా , పీఆర్వోగా శాటిలైట్ కన్సల్టెంట్గా సినీ పరిశ్రమలో అందరికీ సుపరిచితుడు కె.రాఘవేంద్రరెడ్డి.. ఆయన తన అనుభవానికి, ప్రతిభను జోడించి శాసన సభ చిత్రం ద్వారా రచయితగా పరిచయం అవుతున్నారు..



ఇంద్రసేన హీరోగా , వేణు మడికంటి దర్శకత్వంలో సప్పాని బ్రదర్స్ నిర్మించిన పాన్ ఇండియా సినిమాగా ఈచిత్రం తెరకెక్కుతోంది.. ఈనెల 16న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. రాఘవేంద్రరెడ్డితో ఇంటర్వ్యూ విశేషాలు.

**జర్నలిస్టుగా మీకున్న అనుభవంతో శాసనసభ పొలిటికల్ థ్రిల్లర్ కథను తయారు చేశారని అనుకోవచ్చా?**

ఇక ఇపుడు ఈ కథ రాయటానికి కారణం హీరో ఇంద్రసేన.. ఆయన నాకు మంచి స్నేహితుడు. అయన్ని చూస్తే కర్ణాటక హీరోలకు తీసిపోని విధంగా ఉంటారు. ఆయన కోసం రాసిన కథ ఇది.. మొదట్లో అసెంబ్లీ అనే వర్కింగ్ టైటిల్తో ఈసినిమా ప్రారంభించాం.. ఈసినిమా కథ నచ్చి సప్పని బ్రదర్స్ ముందుకు వచ్చారు.. వారివల్ల ప్రొడక్షన్ వాల్యూస్ పెరిగాయి.. నేను ఎంఎ పొలిటికల్ సైన్స్ చదవటం, రాజకీయ జర్నలిస్టుగా ఉన్న అనుభవం కూడ ఈసినిమా కథకు ఉపయోగపడింది.

**ఈచిత్రంలో కమర్షియల్ వాల్యూస్ ఏంమున్నాయి?**

రాజకీయాల్లో జరిగిన సంఘటనలను స్ఫూర్తిగా తీసుకుని శాసన సభ కథను రాశాను.. శాసన సభ అంటే పవిత్ర స్థలం.. దాన్నిదేవాలయంగా భావించాలి.. కానీ నేను శాసన సభ వాల్యూ మసక బారుతున్నట్టు అన్పించింది.. అందుకనే దాని వాల్యూను ఈ తరం వాళ్లకు తెలియజెప్పాలి అనే ఉద్దేశ్యంతో ఈ కథను రాశాను. శాసనసభ వాల్యూను పెంచేవిధంగా కమర్షియాలిటీ యాడ్చేసి ఈచిత్రాన్ని రూపొందించాం.. ఈచిత్రంలో ఏ ఒక్క వ్యక్తులను టార్గెట్ చేయలేదు.. కానీ రాజకీయ వ్యవస్థలో ఉన్న లోటుపాట్లును డిస్కస్ చేశాం. ఓటు విలువ తెలియజెప్పటం కోసం చేసి కథ. అందరికీ బాధ అన్పించే ఓ విషయాన్ని గుర్తుచేస్తున్నాం.

**రాజేంద్రప్రసాద్ పాత్ర ఎలా ఉంటుంది?**

రాజేంద్రప్రసాద్గారి పాత్ర చాలా పవర్ఫుల్గా ఉంటుంది.. నారాయణస్వామిగా ఓటు విలువ చెప్పే పాత్ర ఆయనది.. అందరి హృదయాలను హత్తుకునే విధంగా ఉంటుంది.. ఈచిత్రంలో చెప్పాలనుకున్న దాన్ని నిజాయితీగా చెప్పాం. తప్పకుండా ఈచిత్రం వల్ల ఒకరిద్దరు మారినా మా ప్రయత్నం సక్సెస్ అయినట్టే.. శాసన సభ ఓ బిల్డింగ్ కట్టడం కాదు.. ఇదొక పవిత్రస్థలం అని గుర్తుచేయటం మా సినిమా ముఖ్యఉద్దేశ్యం.. ఈసినిమాలో సమస్యతోపాటు పాటు పరిష్కారం కూడ ఉంటుంది.

**రచయితగా మీ తదుపరి చిత్రాలు?**

మరో పాన్ ఇండియా కథ తయారు చేశాను.. ప్రస్తుతం ఎన్నారై నిర్మాతలు నా కథతో ఓ యాక్షన్ ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ను నిర్మిస్తున్నారు.. సినిమా అంతా విదేశాల్లో షూటింగ్ జరుగుతుంది.. ఇది ఒక సమాజానికి ఉపయోగపడే కథ . ఇప్పటికే మూడు వారాలు కంటిన్యూగా చిత్రీకరణ పూర్తయింది. మరో క్రైమ్ థ్రిల్లర్కు కూడ కథను అందించాను.

# 75 మిలియన్ వ్యూస్..



ట్రెండ్కు అనుగుణంగా ప్రేక్షకుని అభిరుచి మారింది.. ఎంటర్టైన్మెంట్ ప్రపంచం విస్తృతి పెరిగిపోవటంతో రొటీన్ కంటెంట్ను కోరుకో వటం లేదు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఆడియెన్స్కు అలాంటి డిఫరెంట్న కంటెంట్ అందిస్తూ వారి హృదయాల్లో తనదైన స్థానం సంపాదించుకున్న ఓటిటి మాద్యమం జీ5.. తాజాగా మరోచిత్రాన్ని తన జాబితాలో చేర్చుకుంది.. అదే మాచర్ల నియోజక వర్గం.. నితిన్, కృతిశెట్టి హీరోహీరోయిన్లుగా నటించారు.. ఈచిత్రం డిసెంబర్ 9 నుంచి జీ5 ఓటిటిలో ఆడియెన్స్ను అలరిస్తోంది.. ఇప్పటివరకు ఈసినిమాకు 75 మిలియన్స్ వ్యూయింగ్ మినిట్స్ వచ్చింది..ఎం రాజశేఖర్రెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈచిత్రానికి జీ5లో 75 మిలియన్ వ్యూయింగ్ మినిట్స్ రావటంపై టీం సంతోషం వ్యక్తచేసింది.

# 'పులి' ఆచిత్రాల స్థాయిలో ఉంటుంది

సిజు విల్సన్ ప్రధాన పాత్రలో కాయదు లోహర్హీరోయిన్గా తెరకెక్కిన మలయాళ యాక్షన్ పీరియాడిక్ డ్రామా పాథోన్పథం నూట్టండు.. వినయన్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం మలయాళంలో బ్లాక్బస్టర్ హిట్ అందుకుంది. ఈసినిమా తెలుగు హక్కులను ప్రముఖ సీనియర్ నిర్మాత సుధాకర్ బాబు సొంతం చేసుకున్నారు.. ఆల్ ఇండియా ఎంటర్టైన్మెంట్ బ్యానంపై ఈచిత్రాన్ని పులి అనే టైటిల్తో తెలుగులో విడుదల చేస్తున్నారు.. గురువారం ఈచిత్రం టీజర్ను విడుదలచేశారు..హీరో సిజు విల్సన్, హీరోయిన్ కాయాదు లోహర్, దర్శకుడు వినయన్, నిర్మాత సుధాకర్ బాబు, ప్రసాద్ నాయక్, కెఎల్ దామోదర్ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. నిర్మాత సుధాకర్బాబు మాట్లాడుతూ, ఈసినిమాను తెలుగులో విడుదల చేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. సమాజంలో అసమానతలపై పోరాడిన ఓ వీరుడి కథ అన్నారు. అనంతపద్మనాభస్వామి నగలకు సంబంధించిన చరిత్ర కూడ ఇందులో ప్రధాన అంశంగా ఉంటుందన్నారు.. దర్శకుడు అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్తో అద్భుతంగా తెరకెక్కించారన్నారు.. ప్రతిసన్నివేశం క్లైమాక్స్లా ఉంటుందన్నారు.. ప్రతిఫ్రేమ్ రిచ్గా ఉంటుందన్నారు. థియేటర్లో అనుభూతి చెందాల్సిన సినిమా అన్నారు.. ప్రేక్షకులు తప్పకుండా వచ్చి చూస్తారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో ఎస్కెప్రసాద్ నాయక్, హీరో సిజువిల్సన్, కాయాదు లోహర్, కెఎల్ దామోదర్ప్రసాద్, డైరెక్టర్ వినయన్ మాట్లాడారు. ఎస్కె రామచంద్రనాయక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.




# 'కళ్యాణం కమనీయం' సాంగ్

సంతోష్ శోభన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం కళ్యాణం కమనీయం.. ఈ చిత్రంలో కోలీవుడ్ తార ప్రియ భవానీ శంకర్ హీరోయిన్గా నటిసోతనంది.. ఈచిత్రంతో ఆమె టాలీవుడ్లోకి ఎంట్రీ ఇస్తోంది.. ఈచిత్రాన్ని యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తోంది.. పెళ్లి నేపథ్యంతో సాగే ఆహ్లాదకరమైన కథతో నూతన దర్శకుడు అనిల్ కుమార్ ఆళ్ల రూపొందిసుతన్నారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న ఈసినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి ఓమనసా.. అనే లిరికల్ సాంగ్ను విడుదలచేశారు.. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం



అందించారు.. శ్రావణ్ భరధ్వాజ్ కంపోజ్ చేసి పాడారు.. ఓ యువ జంట పెళ్లి సంబంధం కుదిరినప్పటి నుంచి పెళ్లయ్యేదాకా సాగే సందర్భాలన్నీ ఈ పాటలో అందంగా చూపించారు. ఇటీవలే రిలీజైన ఈచిత్రం టైటిల్ మోషన్ పోస్టర్ ఫస్టలుక్కు మంచి స్పందన వచ్చింది.. కంప్లీట్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా రూపొందుతోంది.. పోస్ట్ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి.. జనవరి 14న ఈచిత్రం థియేటర్లలో విడుదల కానుంది .

# ఓటిటిలోకి 'వాళ్లిద్దరి మధ్య'


విరాజ్ అశ్విన్, నేహా కృష్ణ జంటగా నటించిన చిత్రం వాళ్లద్దరి మధ్య.. ఈ చిత్రాన్ని ప్రముఖ దర్శకుడు విఎన్ ఆదిత్య తెరకెక్కించారు.. కాంటెంపరరీ లవ్స్టోరీగా రూపొందిన ఈచిత్రం నేరుగా ఈనెల 16న ఆహా ఓటిటిలో స్ట్రీమింగ్ కానుంది..ఈ చిత్రాన్ని వేదాంశ్ క్రియేషన్స్ వర్క్స్ పతాకంపై అర్జున్ దాస్యన్ నిర్మించారు.. ఫన్ అండ్ రొమాంటిక్ కామెడీగా ఈసినిమా ప్రేక్షకులను



అలరించబోతోంది.. ఆహాలో స్ట్రీమింగ్ అవుతున్న సందర్భంగా హైదరాబాద్లో మీడియాతో యూనిట్ మాట్లాడింది.. విఎన్ ఆదిత్య మాట్లాడుతూ, డబ్బున్నవారి కంటే చదువుకున్న నిర్మాతలు ఇండస్ట్రీకి రావాలన అన్నారు.. అలాంటి నిర్మాత అర్జున్ దాస్యన్ అన్నారు. సినిమా అంటే ప్యాషన్తో ఇంద్రస్టీకి వచ్చారని, నా కెరీర్లో చూసిన బెస్ట్ ప్రొడ్యూసర్ అన్నారు. సహజత్వానికి దగ్గరగా ఉండేప్రేమకథా చిత్రమన్నారు..రెండు షేడ్స్ ఉనన హీరో క్యారెక్టర్లో విరాజ్ అశ్విన్ బాగా నటించాడని అన్నారు. నాయిక, నాయికల మధ్య ప్రదానంగా సాగే చిత్రమన్నారు. నాకు మరొక మంచి సినిమా అవుతుందని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత అర్జున్ దాస్యన్, ఆహా నుంచి శ్రీనివాస్, హీరో విరాజ్ అశ్విన్ తదితరులు ప్రసంగించారు.

# కెఎల్పి మూవీస్ ప్రొడక్షన్ నెం 2

కాయగూరల లక్ష్మీపతి నిర్మాతగా కాయగూరల రాజేశ్వరి సమర్పణలో కెఎల్పి మూవీస్ బ్యానర్పై ప్రొడక్షన్ నెంబర్ 2 చిత్రం అనౌన్స్మెంట్ గురువారం ఫిల్మ్ఛాంబర్లో జరిగింది.. ఈచిత్రానికి జిఎల్బి శ్రీనివాస్ దర్శకత్వం వహించగా, వరికుప్పల యాదగిరి సంగీతం అందిస్తున్నారు.. పోలూరి ఘటికాచలం కథ, మాటలు అందిస్తున్నారు. ఈ బ్యానర్లో ఐక్యూ మొదటి




చిత్రం పూర్తయి తొలి కాపీ రావటంతో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. సీనియర్ హీరో సుమన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.. నిర్మాత లక్ష్మీపతి మాట్లాడుతూ, ఈనెల 19న ఈచిత్రం షూటింగ్ మొదలవుతుందన్నారు. జిఎల్బి శ్రీనివాస్గారికి ధన్యవాదాలు అని, ఐక్యూ కంప్లీట్ చేశామన్నారు.. అందులో ఉన్నవారినే ఈచిత్రంలో కూడ తీసుకోవటం జరిగిందన్నారు. సుమన్ గారు ఈచిత్రానికి చాలా హెల్ప్చేశారన్నారు.. మెడికల్ కాన్సెప్ట్ పై వస్తున్న చిత్రమన్నారు. కార్యక్రమంలో దర్శకుడు జిఎల్బి శ్రీనివాస్, ప్రముఖ నటుడు సుమన్, బాబా, హీరో భూషణ్, హీరోయిన్ అంకిత తదితరులు మాట్లాడారు.


# మధుర భక్తికి ప్రతీక ధనుర్మాసం



నీళాదేవి వక్షః స్థలం మీద నిద్రించుచున్న శ్రీకృష్ణపరమాత్మను శ్రీగోదాదేవి (ఆండాళ్ తల్లి) నిదుర లేపింది. అనగా మేల్కొల్పిందన్నమాట! పారమార్ధిక సంపదతో (108) ఉపనిషత్తుల సారాన్ని తిరుప్పావై పాశు రాలతో నేర్పింది. రోజుకొక్క పాశురం చొప్పున 30 రోజులు 30 పాశురాలను గానం చేసింది. తాను ధరించి భరింపచేసిన పుష్పమాలికతో ఆనందకి ఔశోరుణ్ణి కట్టివేసి భకి తత్వాన్ని అనుభవింపచేసింది. అట ువంటి ఆండాళ్ తల్లికి (గోదాదేవి) నమస్కారములు!

మన భారతదేశం కర్మభూమి, సంస్కృతి, సంప్రదాయాలకు చాలా పెద్దపీట వేసిందనే చెప్పాలి. సనాతన ధర్మాలను పాటించడంలో ఎప్పుడూ కూడా ముందు వరుసలోనే ఉంటుంది భారతదేశం. పెద్దలంతా మనకు వీటిని ఉగ్గుపాలతో అవపోసన పట్టించారు. అందుకే మనమంతా ఎంత ఉన్నత స్థితిలో ఉన్నా మనం మన సంస్కృతీ, సంప్రదాయాలను గౌరవిస్తున్నాం. అందుకే మానసిక ప్రశాంతత కోసం అందరూ కర్మభూమి అయిన భారతదేశం వైపు చూస్తున్నారు. ఇలా ఎన్నో విశిష్టతలు సంతరించుకొని సంప్రదాయ బద్ధంగా జరుపుకునే పండుగ మాసం ధనుర్మాసం. ఈ మాసాన్ని అత్యంత సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటాం. అలాగే మనకున్న 12 మాసాలలో కూడా ప్రతి నెల ఏదో ఒక ప్రాధాన్యతతో కూడుకొని ఉంటుంది. వాటిల్లో ధనుర్మాసానికి చాలా ప్రత్యేకతలు ఉన్నాయి. చక్కని ఆధ్యాత్మికతని సంతరించుకున్న ఈ మాసం శ్రీమహావిష్ణువునకు ఇష్టమైన మాసం.

మనకి రెండు విధాలు అయినటువంటి 'మానాలు' ఉన్నాయి చంద్రుని ఆధారంగా చేసుకునేటువంటి మానం 'చాంద్రమానం'. సూర్యుని



ఆధారంగా చేసుకుని లెక్కించుకొనే మానం 'సూర్యమానం'. సూర్యుడు వేషం, వృషభం, మిధునం, కర్కాటకం, సింహం, కన్య, తుల, వృచ్చికం ఇలా ఒక్కొక్క రాశిలోకి ప్రవేశిస్తాడు. సూర్యుడు మెల్లిమెల్లిగా ప్రవేశిస్తూ 'ధనస్సు' అనే పేరు గల రాశిలోకి ప్రవేశిస్తే దానిని ధనుర్మాసం అంటాము. ఇది చాంద్రమానాన్ని అనుసరించి డిసెంబరు నెల 15 తేదీ లేదా 16వ తేదీ వస్తుంది. ధనుర్మాసం తెలుగు నెలలకి సంబంధించింది. ఈ మాసం ద్రవిడ దేశస్తులకు సంబంధించింది. మనం మన కాలాన్ని చాంద్రమానాన్ని బట్టి అనుసరిస్తే, ద్రవిడులు సౌరమానాన్ని బట్టి అనుసరిస్తారు. ఇది తెలుగు నెలల ప్రకారం మార్గశిర మాసం-పుష్యమాసం మధ్యలో వస్తుంది. ఇది నెల రోజులు పాటు ఉంటుంది. అలాగే మన పెద్దలు ఒక సంవత్సరాని రెండు ఆయనాలుగా విభజించారు. మొదటిది 'ఉత్తరాయణం' రెండవది 'దక్షిణానం' దక్షిణాయనమంటే దేవతలకు రాత్రి, ఉత్తరాయణం అంటే దేవతలకు పగలు. మకర సంక్రాంతి రోజున సూర్యుడు మకర రాశిలో ప్రవేశించడంతో ప్రారంభమవుతుంది. సూర్యుడు నెలకు ఒకసారి చొప్పున 12 నెలలు 12 రాశులలో సంచరిస్తాడు. ఈ విధంగా సూర్యుడు ధనస్సు రాశిలో సంచరించే సమయాన్ని ధనుర్మాసం అని పిలుస్తారు. ఇది దక్షిణాయనంలో చివరి మాసం.

ధనుర్మాసం విశిష్టతల గురించి తెలుసుకుందాం. విల్లి పుత్తూరు అనే గ్రామంలో శ్రీ విష్ణు, చితుల దంపతులు ఉండేవారు. వీరికి పూల తోటలో 'గోదాదేవి' అనే కన్య లభించింది. ఆమెను కుమార్తెగా స్వీకరించి అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. చిన్నతనం నుంచి ఆమెకు అమితమైన భక్తి భావన ఉండేది. సంపూర్ణంగా కర్త, కర్మ, క్రియ సమస్తము శ్రీ రంగనాథుడే అన భావనలో ఉండేది. శ్రీ రంగనాథుడిపై అమితమైన ప్రేమను పెంచుకుంది. తిరుప్పావై వ్రతాని న్న ఆచరించడం మొదలుపెట్టింది. ఇక్కడ 'తిరు' అంటే 'సిరి', 'పావై' అంటే 'వ్రతం' అని అర్థం. శ్రీరంగనాథుణ్ణి ఆరాధించడంలో భాగంగా రోజుకోక గీతం చొప్పున రచించి 30 రోజులు 30 గీతాలు ఆలపించింది. గోదాదేవి ఈ నెలరోజులు సూర్యోదయానికి ముందే నిద్రలేచి శ్రీరంగనాధుని మేల్కొల్పపడానికి అనేక భక్తి గీతాలతో అలరించింది. ఇలా గానం చేసిన వాటినే తమిళ భాషలో, ద్రవిడ భాషలో 'పాసురము' అంటారు. ఈ తిరుప్పావై పరమ పవిత్రమైనటువంటి అద్భుతమైనటువంటి ఒక స్తోత్రము. వీటిల్లో మొదటి ఐదు పాసురాల్లో ఉపోద్ఘాతం, తిరుప్పావై యొక్క ముఖ్య ఉద్దేశాన్ని తెలియజేస్తాయి. తరువాతి పది పాశురాల్లో గోదాదేవి ఆలపించిన గీతాలు చెలికత్తెలతో కలిసి పూలను సేకరిస్తున్న పల్లె వాతావరణాన్ని వర్ణించె అంశాలు అనేకం ఉంటాయి. తదుపరి ఐదు పాశురాల్లో గోదాదేవి తన చెలులతో కలిసి సందర్శించినవి వివరిస్తాయి. చివరి 9 పాసురాలు భగవద్వీభూదిని వర్ణిస్తాయి. ఆఖరిది. 30వది అయిన పాసురంలో తాను శ్రీ విష్ణు చితుల కుమార్తెనని 30 పాశురాలు తానే రచించి గానం చేశానని వివరంగా తెలియజేసింది. ఇలా అందరూ సామూహికంగా కలసి భక్తి ప్రపత్తులతో గానం చేస్తే అందరికీ కోరిన కోరికలు నెరవేరి భగవంతుని కృప తప్పక లభిస్తుంది.

శ్రీ మహావిష్ణువు మధుసూదనడిగా, శ్రీరంగనాథుడిగా పూజలు అందుకుంటున్నాడు. భగవంతుణ్ణే తన భర్తగా చేసుకున్న భక్తురాలి కథ ఈ తిరుప్పావై. ఆ భక్తురాలే ఆండాళ్ తల్లి, ఆమెనే గోదాదేవి అంటారు. ఒకసారి శ్రీ రంగనాథుల వారు విష్ణుచితుల వారికి ధనుర్మాసం చివరి రోజున కలలో కనిపించి నీ కూతురు అసామాన్యమైన భక్తి ప్రపత్తులతో కూడిన లక్ష్మిమాత సమానురాలు. కావున గోదాదేవిని తనకిచ్చి సాలంకృత కన్యాదానం చేయమని వేడుకుంటాడు. ఇలా గోదాదేవి తండ్రి అనుమతితో శ్రీమహావిష్ణువు రంగనాథుని రూపంలో గోదాదేవి అమ్మవారిని వివాహం చేసుకుంటాడు. ఇలా గోదాదేవి ఆచరించిన వ్రతమే ధనుర్మాసం మార్గాళి, కాత్యాయని వ్రతం, శ్రీ వ్రతం.. ఇలా ఎన్నో పేర్లతో పిలుస్తూ ఈ వ్రతాన్ని ఆచరిస్తారు. ఇంకా ఈ ధనుర్మాసం నెలరోజులు తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో కూడా సుప్రభాతానికి బదులు తిరుప్పావై గానం చేస్తారు. ఈ వ్రతాన్ని ఆచరించాలి అనే భక్తులు సూర్యోదయానికి ముందే లేచి అభ్యంగన స్నానమాచరించి పంచామృతాలతో శ్రీమహావిష్ణువును అభిషేకరించి ఆ తర్వాత తులసి దళాలతో పూలతో అష్టోత్తర సహస్రనామాలతో స్వామిని పూజించాలి.

మొదటి 15 రోజులు చక్కెర పొంగలి లేదా పులగం స్వామికి నైవేద్యంగా సమర్పించాలి. ఆ తర్వాత 15 రోజులు దద్ధోజనం సమర్పించాలి. ఇంకా ఈ ధనుర్మాసంలో ఆడపడుచులు అంతా కలసి తెల్లవారేసరికి ముచ్చటైన లోగిళ్లను అందమైన ముగ్గులో అలంకరించి శోభాయమానంగా తీర్చి దిద్దుతారు. ఈ నెలరోజులు కూడా రోజుకో రకమైన సరికొత్త ముగ్గులతో ఇంటి ముంగిట అలంకరిస్తారు. ఆ ముగ్గుపై పసుపు, కుంకుమ, పూలతో అందంగా తీర్చిదిద్దుతారు. అలాగే ఆడపడుచులు అంతా కలిసి తమ కోరికలు తీర్చమంటూ అద్భుతమైన పాటలు కట్టి తమ కుటుంబాన్ని చల్లగా చూడమంటూ వేడుకునే దిశలో భాగంగా ఆవుపేడతో చేసిన గొబ్బెమ్మలను కూడా అందంగా తీర్చిదిద్ది ముగ్గుపై చుట్టూ పెడతారు. చుట్టు పక్కల ఆడపడుచులంతా చేరి ఈ గొబ్బిళ్ళను పూజిస్తూ రకరకాల పాటలు పాడుతుంటారు. 'గొబ్బియల్లో, గొబ్బియల్లో సంక్రాంతి పండుగ వచ్చే గొబ్బియల్లో', గొబ్బియల్లో, గొబ్బియల్లో, దుక్కులు దుక్కులు దున్నారంట, ఏమీ దుక్కులు దున్నారంట', చందమామ, చందమామ ఓ చందమామ గొబ్బియల్లో గొబ్బియల్లో..' అంటూ ఇలా రకరకాల పాటలు పాడుతూ అందరూ ఉత్సాహంగా, ఉల్లాసంగా కోలాటాలు కూడా ఆడుతూ, తాంబూలాలు, తీపి పదార్థాలు ఇచ్చిపుచ్చుకుని చక్కని ఆనందకరమైన వాతావరణంలో ఈ ధనుర్మాసం నెల రోజులు ఎంతో సంబరంగా, అందరూ చక్కగా, సంతోషంగా గడుపుతారు. ఇలా అనేక విశిష్టతలతో కూడిన ఈ ధనుర్మాసంలో గోదాదేవి కల్యాణం, విష్ణుమూర్తి పూజ, సంక్రాంతి సంబరాలు, పంటలు పండించిన ఆనందహేళీ, ముగ్గులు, గొబ్బెమ్మలు, గంగిరెద్దుల విన్యాసాలు.. అన్ని కలగలిసి అందరం సామూహికంగా పంచుకుంటే అష్టైశ్వర్యాలు, ఆయురారోగ్యాలు తప్పక కలుగుతాయని కోరుకుంటూ..

అందరికీ శుభాకాంక్షలు.

- పింగళి భాగ్యలక్ష్మి





## 1వ పాశురం

### తిరుప్పావై

**మార్గత్తి త్తిజ్గళ్ మదినిఱైన్ద నన్నాళాల్**
**నీరాడప్పోదువేర్, పోదుమినోనేరిఱ్రైయార్**
**శీర్మల్గుం ఆయ్ప్పాడి శెల్వచ్చిఱుమీర్గాళ్**
**కూర్వేల్ కొడున్దొలిలర్ నన్దగోపన్ కుమరన్**
**ఏరాన్దకణ్ణి, యశోదై యిళజ్గమ్**
**కార్మేనిచ్చెజ్గణ్, కదిర్ మదియంపోల్ ముగత్తాన్**
**నారాయణనే,నమక్కేపఱై తరువాన్**
**పారోర్ పుగర్ప్త, ప్పడిన్దేలో రెమ్బావాయ్॥**

మార్గశిరమాసమిది, మంచి ముహుర్తమిది. శుక్లపక్షమి చంద్రుడుదయించె శుభముగాను, బల్లెమును చేబూని బహుజాగరూకుడై రక్షించునందుడు, నందగోపాలుని, అందాల కనులున్న అమ్మ యశోదకు, సింహము పిల్లంటి శ్రీకృష్ణుని, సూర్యచంద్రుల వంటి చూపున్న వాని నీలిమేఘము బోలు మేనున్న వాని, దేదీప్యమానమై వెలుగు మోము వాని, "నమో నారాయణా"నీవే మా దిక్కంచు, దీక్షతో సేవించి దీవెనలను పొంద సిరులొలుకు రేపల్లె శ్రీలక్ష్ములారా!

జ్ఞానమనెడు జలముతో స్నానమాడరండి లోకులందరు మెచ్చ, లోకములు మెచ్చ.

**భావము:** మార్గశిరమాసము. వెన్నెలతో నిండిన మంచిరోజు. మార్గశిరస్నానము చేయుగోరు అందమైన ఆభరణములు గల, ఐశ్వర్యము నిండిన వ్రేపల్లెలో నివసించు, సకల సంపదలుగల బాలికలారా, రండు ఎవరిని అర్థించని మనము నారాయణుని అర్థించి 'పర'యను సాధనమును పొందుదము. అదియే మన వ్రతము. ఈ వ్రతము శ్రద్ధతో చేయుదము. అందరు మనలను పొగడుదురు. మన ఇష్టదైవము కృష్ణుడు, నందగోపాలుడు, వేలాయుధముతో యశోదాదేవి బాలసింహము అయిన కృష్ణుడిని కాపాడు తున్నాడు. నల్లని శరీరముగల, సౌందర్యముతో నిండిన కన్నులు గల, సూర్యచంద్రుని ముఖము గల, ఎర్రని నేత్రములు గల, తాపమును పోగొట్టగల, మన ఇష్టదైవము అయిన కృష్ణుడిని ప్రార్థించి 'పర'యను సాధనమును అడుగుదాం రండు అని అండాళ్ తల్లి గోపికలను ఆహ్వానిస్తున్నది.

**ఫలం:** కాలం కలిసిరావటానికి. ❑

### చెలి చిట్కా

స్వీట్‌కార్న్ ఉడికించాక చెంచా నిమ్మరసం వేస్తే గింజలు రంగు కోల్పోకుండా ఉంటాయి. ❑

## కేశాలను సువాసనతో..



శరీరం రోజంతా తాజాగా, పరిమళభరితంగా ఉండేందుకు పర్ఫ్యూమ్ వాడుతాం. చెమటవల్ల శరీరమే కాదు మాడుభాగం దురద పుట్టి, జుట్టంతా చెడు వాసన వస్తుంది. ఇంటివద్ద తయారు చేసుకున్న స్ప్రేతో కేశాలను సువాసనలతో తాజాగా మార్చుకోండిలా...

**కావలసినవి:** సగం కప్పు రోజ్‌వాటర్, కొన్ని చుక్కల వెనీలా ఎక్ట్రాక్ట్ 10-15 చుక్కల జాస్మిన్ నూనె కొన్ని చుక్కలు స్వీట్ ఆరెంజ్‌నూనె.

**తయారీ :** ఒక గిన్నెలో రోజ్ వాటర్, వెనీలా ఎక్ట్రాక్ట్, జాస్మిన్ నూనె, స్వీట్ ఆరెంజ్‌నూనె తీసుకొని బాగా కలపాలి. ఈ ద్రావణాన్ని స్ప్రే బాటిల్‌లో పోయాలి. అంతే హెయిర్ పర్ఫ్యూమ్ రెడీ ఇప్పుడు స్ప్రే బాటిల్‌ను షేక్ చేయాలి. తరువాత ఆ బాటిల్‌ను పొడిప్రదేశంలో ఉంచాలి. - ఈ పర్ఫ్యూమ్‌ను తలస్నానం చేసిన తరువాత లేదా తలంటు చేయకున్నా వెంట్రుకలపై స్ప్రే చేసుకోవచ్చు. జుట్టు తాజాదనం, మెరువు కోల్పోయినట్టు అనిపిస్తే ఈ హెయిర్ పర్ఫ్యూమ్ ఉపయోగించి చూడండి.❑

## అంకెల కేకులు







క్రిస్‌మస్ నెల అంటే కేకులు. మరి ఈ మధ్య కాలంలో ఏ వేడుక వచ్చినా ఓ కేకుతో సెలబ్రేట్ చేసుకోవడం ఆనవాయితీగా మారింది. సందర్భాన్ని బట్టి వివిధ రకాల థీమ్స్‌తో కేకులని చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేవలం అంకెలు ఉండే కేకులు కూడా వస్తున్నాయి. ఈ అంకెలపై పూలు, పండ్లు, బిస్కెట్లని అలంకరించి ఎంత అందంగా తయారుచేస్తున్నారో చూడండి.












## వంట.. కొత్తా ?

చదువులు, ఆపై ఉద్యోగాలంటూ తీరిక లేకుండా గడిపే అమ్మాయిలే ఎక్కువ. ఇష్టంగా, హాబీగా నేర్చుకుంటే సరే! లేదంటే వంట గది పరిచయమయ్యే అవకాశాలు తక్కువ. కొత్తగా నేర్చుకోవాలన్న ఆసక్తి కలిగిందా? ఈ సూత్రాలు మరచిపోవద్దు.



- ప్రారంభిచడమే.. వంట చేసెయ్యాలన్న తొందరొద్దు. ముందు వంటగది తీరు, జాగ్రత్తలు తెలుసుకోండి.ఆపై పిండ్లు, దినుసులు, తాజా వాటిని ఎలా గుర్తించాలో గమనించాలి. ఏ అంశమైనా బేసిక్స్ అని నేర్చుకుంటాం కదా.. ఇవీ అలాంటివే! ఏ చాకులు దేనికి, ఏ గరిటలు ఎందుకు.. ఏ పాత్ర ఎంతమందికి సరిపోతుందన్న విషయాలతోపాటూ ఒకరికి వంట చేయాలంటే ఎంత సరకులు, కూరగాయలు కావాలి? దినుసులేం వాడాలన్నది అర్థం చేసుకోవాలి.
- పరీక్షలు, ఆఫీసులో పని.. ఈ రోజు ఇంత చది వేయాలి, అంత పని పూర్తి చేయాలి అని టార్గెట్లు పెట్టుకుంటాం కదా! వంట విషయంలోనూ పెట్టుకోండి. ఇన్ని రోజుల్లో ఒక వంటకం నేర్చుకోవాలి అని వ్యవధి పెట్టుకున్నారనుకోండి. దాన్ని పూర్తిచేయాలన్న పట్టుదలా వస్తుంది. ఒకదాన్ని ఎవరి సాయం లేకుండా.. పుస్తకం వీడియోలూ చూడకుండా చేయడం వచ్చాకే.. వేరే దానికి వెళ్లండి.
- . కూరలన్నీ దాదాపుగా ఒకేలా చేసేయొచ్చు. తర్వాత ప్రత్యేక రుచులను ఎలా జోడించాలన్నది తెలుస్తుంది. ఇవన్నీ రెసిపీ చూసి చేసేస్తున్నాం కదాని.. పిండివంటలు, కేకులు లాంటివి ప్రయత్నించేస్తాం. మంచిదే! కానీ తేడా కొడితే మాత్రం నిరాశపడొద్దు.
- ఇష్టంగా నేర్చుకున్నది ఏదైనా త్వరగా ఒంటపడుతుంది. అవునా.. వంటా అంతే! ఫలానా వేళల్లోనే నేర్చుకోవాలి అన్న నియమం పెట్టుకోకండి. ఖాళీ ఉన్నంత మాత్రాన ఆసక్తి ఉండాలనేం లేదు. ప్రేమతో వండిన వంటకి ప్రత్యేక రుచి వస్తుందన్న మాట విన్నారా? కాబట్టి, ముందు నేర్చుకోవాలన్న ఆసక్తి తెచ్చుకోండి. ఇష్టమైన వారికోసం ప్రయత్నిస్తున్నారనుకోండి. ఆ ఇష్టం దానిపైకీ మళ్లుతుంది. అలా చేసిన వంటలను లొట్టలేసుకుంటూ తింటారు. ❑

## ఈ పెంకులతో చర్మ సౌందర్యం



వ్యర్థాలు అంటూ వటింట్లో చాలా పదార్థాల్ని పడేస్తుంటాం. కానీ వాటితోనూ బోలెడన్ని ఉపయోగాలున్నాయని తెలుసుకొని ఆశ్చర్యపోతుంటాం. గుడ్డు పెంకులు కూడా అలాంటివే! ఇంటి మొక్కలకు ఎరువుగా, చీడపీడల్ని నివారించడానికి.. ఇలా పలు రకాలుగా ఉపయోగపడే ఇవి చర్మ సౌందర్యాన్ని పెంపొందించడంలోనూ దోహదం చేస్తాయంటూన్నరు నిపుణులు.

**ముఖానికి మెరుపు !** చర్మంపై ఏర్పడే మృతకణాల వల్ల ముఖం అంద విహీనంగా కనిపిస్తుంది. అయితే వాటిని తొలగించి.. వాటి స్థానంలో కొత్త కణాల్ని ఉత్పత్తి చేసే గుణాలు గుడ్డు పెంకుల్లో ఉన్నాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని క్యాల్షియం కొత్త కణాల ఉత్పత్తికి తోడ్పడుతుంది. ఇందుకోసం మనం చేయాల్సిందల్లా.. కొన్ని గుడ్డు పెంకుల్ని తీసుకొని శుభ్రంగా కడగాలి. ఆ తర్వాత వాటిని మెత్తటి పొడిలా చేసుకొని.. ఒక గుడ్డు తెల్లసొనలో వేసి కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి అప్లై చేసుకొని అరగంటయ్యాక కడిగేసుకోవాలి. ఈ ఫేస్‌ప్యాక్ వల్ల ముఖానికి తేమ అందుతుంది. ఇది చర్మానికి ఎక్స్‌ఫోలియేటర్‌గా పనిచేస్తుంది. తద్వారా మృతకణాలు తొలగిపోతయి ముఖం మెరుపును సంతరించుకుంటుంది. ఇలా వారానికి మూడుసార్లు చేస్తే సత్వర ఫలితం ఉంటుంది.

**సున్నితమైన చర్మమా ?** సున్నితమైన చర్మం ఉన్నవారు ఏ వాతావరణాన్నీ తట్టుకోలేరు. ఎండ వేడికి త్వరగా కందిపోవడం, చల్లటి వాతావరణంలో చర్మం పొడిబారిపోవడం, ఎర్రటి దద్దుర్లు.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. ఇలాంటి వారు గుడ్డు పెంకుల్ని ఉపయోగిస్తే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇందుకోసం గుడ్డు పెంకుల్ని బాగా కడిగి పొడి చేసుకోవాలి. ఒక బౌల్ యాపిల్ సిడార్ వెనిగర్ తీసుకొని, ఈ పొడిని అందులో వేసి బాగా కలుపుకొని ఐదు రోజులపాటు నాననివ్వాలి. ఆ తర్వాత ఒక కాటన్ బాల్‌ని ఈ మిశ్రమంలో ముంచి,

పిండి ముఖానికి అప్లై చేసుకోవాలి. 20 నిమిషాల తర్వాత చల్లటి నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా తరచూ చేస్తుంటే ఆయా సమస్యలు తగ్గుముఖం పట్టడం గమనించవచ్చు. మంచి ఫలితాన్నిస్తుంది కదా అని ఏదైనా అతిగా వాడితే అనర్థమే.. అలాగే గుడ్డు పెంకుల్లోని క్యాల్షియం కూడా మోతాదుకు మించితే మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ ప్యాక్‌లో ఎంత వాడాలన్న విషయంలో వ్యక్తిగత సౌందర్య నిపుణుల్ని సంప్రదించడం మంచిది. ❑

## ముగ్గులకు ఆహ్వానం

ముగ్గుల సీజన్ వచ్చేసింది. సంక్రాంతి, న్యూఇయర్ పండుగలకు ముగ్గులతో స్వాగతం పలికేందుకు మహిళలు సిద్ధపడుతున్నారు. ఈ సందర్భంగా చెలి కూడా మీ ముగ్గులను ఆహ్వానిస్తోంది...

- మీరు పంపే ముగ్గులను ఎ4 పేజీలోనే పంపాలి.
- పేపర్‌కు ఒకసైడు మాత్రమే మీ ముగ్గులు ఉండాలి.
- ముగ్గులు ఎన్ని చుక్కలో స్పష్టంగా రాయాలి. ముగ్గుల కలర్ క్వాలిటీ కూడా బాగా వుండాలి.
- ముగ్గులతో పాటు మీ పాస్‌ఫొటోలను పంపాలి.
- మీ అడ్రసును స్పష్టంగా రాయాలి.
- ఈమెయిల్‌లో ముగ్గులను పంపేవారు దయచేసి ఇంటర్నెట్ ముగ్గులనుకాపీచేసి పంపితే వాటిని ప్రచురించం.గ్గులకు ప్రాధాన్యత ఇవ్వబడును.
- గత సంవత్సరం పంపిన ముగ్గులను మళ్లీ పంపవద్దు.



మా చిరునామా: ఎడిటర్, వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్ మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్, హైదరాబాద్- 500080.

మెయిల్: cheli@vaartha.com

# ఏషాప్‌కు వెళ్లినా డబ్బులు తీసుకోలేదు!




## భారత్‌పై విజయం తర్వాత పాక్ కీపర్ మహ్మద్‌రిజ్వాన్

**కరాచి:** పాకిస్థాన్ జట్టులోని కీలక ఆటగాళ్లలో వికెట్‌కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ ఒకడు. మూడు ఫార్మాట్లలోను పాక్‌తరపున ఆడుతున్నరిజ్వాన్ టి20ల్లో నంబర్‌టూ బ్యాటర్‌గా ఉన్నాడు. 2021నుంచి మంచి ఫామ్‌లో ఉన్న రిజ్వాన్ బాబర్ ఆజమ్‌తో కలిసి పాక్‌కు మెరుగైన ఆరంభాలిస్తు న్నాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో భారత్‌పై పది వికెట్ల తేడాతో గెలవడం తన జీవితాన్ని మార్చేసిందనిమహ్మద్ రిజ్వాన్ ఇటీవలే ఒక ఇంట ర్వ్యూలో వెల్లడించాడు. స్కైస్పోర్ట్స్ క్రికెట్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో రిజ్వాన్ మాట్లాడుతూ భారత్‌పై మేం గెలుపొందాం. ఆ సమయంలో నాదృష్టిలో అది మ్యాచ్‌మాత్రమే. మే తేలిగ్గా విజయం సాధించాం. కానీ పాకిస్థాన్ తిరి గొచ్చాక ఆగెలుపు విలువేంటో నాకు తెలిసింది. నేను ఏ షాప్‌కు వెళ్లినా దుకాణదారులు నానుంచి డబ్బులు తీసుకునేవారుకాదు. నువ్వు వెళ్లులే నీదగ్గర డబ్బులు తీసుకోం అనే వాళ్లని రిజ్వాన్ అన్నాడు. నీకు ఏంకావాలన్నా ఫ్రీగా తీసుకో అనేవారని భారత్‌తో మ్యాచ్ తర్వాత అంతటిప్రేమను నేను పాకిస్థాన్‌నుంచి పొందినట్లు రిజ్వాన్ అన్నాడు. గత ఏడాది టి20 ప్రపంచకప్‌లో పాక్ చేతిలో ఓడిన టీమిండియా ఈ ఏడాది గెలిచి లెక్కసరిచేసింది. విరాట్‌కోహ్లి వీరోచిత బ్యాటింగ్‌తో చివరి బంతికి భారత్ విజయం సాధించింది. ఇంగ్లండ్‌తోజరుగుతున్న మూడు టెస్టు సిరీస్‌లో పాక్‌టెస్ట్‌జట్టులో రిజ్వాన్ ఉన్నాడు. రావల్పిండి, ముల్తాన్ టెస్టుల్లో గెలిచిన ఇంగ్లీస్ జట్టు కరాచీ టెస్టు మిగిలి ఉండగానే పాక్‌ను 2:1తేడాతో గెలిచింది.



## మొరాకోను ఓడించి ఫైనల్స్‌కు ఫ్రాన్స్

**దోహా:** ఖతార్‌వేదికగాజరుగుతున్న ఫిఫా ప్రపంచకప్‌లో డిఫెండింగ్ చాంపియన్ ఫ్రాన్స్ ఫైనల్‌కు చేరుకుంది. మొరాకోతో జరిగిన సెమీస్‌లో 2:0తో విజయం సాధించి ట్రోఫీకి అడుగు దూరంలో నిలిచింది. ఈ మ్యాచ్‌లో తొలి నుంచీ ఆధిపత్యం ప్రదర్శించిన ఫ్రాన్స్ ఏదశలోనూ ప్రత్యర్థికి అవకాశం ఇవ్వలేదు. మ్యాచ్ ప్రారం భం అయిన ఐదో నిమిషంలోనే ఫ్రాన్స్ ఆటగాడు థియో హెర్నాం డెజ్ అద్భుత గోల్‌తో కాతా తెరిచాడు. ఆ తర్వాత తొలి అర్థభ ాగంలో మరోగోల్ నమోదుకాలేదు. ఫ్రాన్స్ ఆటగాళ్లు మొరాకో గోల్ పోస్టులపై పలుసార్లు దాడులుచేసినా గోల్స్ సాధించలేకపోయాడు. 79వ నిమిషం వద్ద రాండల్‌కోలో మువాని గోల్‌సాధించడంతో ఫ్రాన్స్ ఆధిక్యం 2:0కి పెరిగింది. మరోవైపు మ్యాచ్‌లోభాగంగా బంతి మొరాకో నియంత్రణలోనే ఉన్నప్పటికీ ఆజట్టు ఆటగాల్లు గోల్‌చేయడంలో విఫలం అయ్యారు. మూడుసార్లు టార్గెట్‌వైపు దూసుకువెళ్లినప్పటికీ గోల్ కొట్టడంలో మాత్రం సఫలం కాలేకపోయారు. గ్రూప్‌స్థాయి నాకౌట్ మ్యాచ్‌ల్లో బెల్జియం, స్పెయిన్, పోర్చుగల్ వంటి బలమైన జట్లను కంగుతినిపించిన మొకారో ఆఫ్రికానుంచి సెమీస్‌చేరిన తొలిజట్టుగా రికార్డులకెక్కింది. కాదా ఆదివారం ఫైనల్స్‌లో అర్జంటీనాతో ఫ్రాన్స్ తలపడుతుంది.

## మళ్లీ సెంచరీ బాదిన ఇషాన్ కిషన్

**ముంబయి:** బంగ్లాదేశ్‌తో జరిగిన మూడో వన్డేలో డబు ల్‌సెంచరీ బాది చెలరేగిన ఇషాన్‌కిషన్ ఇపుడు రంజీలోను కూడా సెంచరీచేసాడు. ఇషాన్ ద్విశతకం సాధించి వారం కూడా కాలేదు. మళ్లీ రంజీట్రోఫీలో సెంచరీ బాదేశాడు. జార్కండ్ కేరళ మధ్య జరుగుతున్న మ్యాచ్‌లో ఇషాన్ 132 పరుగులుచేసాడు. 195 బంతుల్లో 9 ఫోర్లు, ఎనిమిది సిక్స్‌లతో సెంచరీచేసాడు. ఈ క్రమంలోనే రంజీట్రో



ఫీలో తన ఆరోశతకం నమోదుచేసాడు. ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు దిగిన ఇషాన్ మంచి స్కోరును తెచ్చాడు అప్పటికి జార్కండ్ 114/4స్కోఉతో కష్టాల్లో ఉంది. సౌరభ్ తివారి 97 పరుగులతో జట్టుకట్టి స్కోరు బోర్డును ముందుకు కదిలించాడు. వీరిద్దరూ కేరళ బౌలర్లను ధీటుగా ఎదుర్కొని ఐదో వికెట్‌కు 200 పైచిలుకు భాగస్వామ్యం తెచ్చారు. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లో జార్కండ్ 340 పరుగులకు ఆలౌట్ అయింది. నాలుగు రోజుల ఈ మ్యాచ్‌లో మూడోరోజు ఆటముగిసేసమయానికి రెండో ఇన్నింగ్స్‌లో కేరళ ఒక వికెట్‌నష్టానికి 60 పరుగులుచేసింది.






## అమెరికా క్రికెట్ టీమ్‌లో ఐదుగురు భారతీయ యువతులు!

### కెప్టెన్‌గా గీతిక కొడాలి

**న్యూయార్క్:** అమెరికా క్రికెట్‌లో తెలుగమ్మాయిలు సత్తా చాటుతున్నారు. వచ్చేనెలలో దక్షిణాఫ్రికాలో అండర్19 టి20 ప్రపంచకప్ జరుగుతుంది. ఈ క్రమంలో 15 మందితో కూడిన అండర్19 జట్టును అమెరికాక్రికెట్‌బోర్డు ప్రకటించింది. ఈజట్టులో తెలుగు మూలాలున్న అమ్మాయిలు ఐదుగురు ఉన్నారు. అంతేకాకుండా కెప్టెన్‌గా కూడా తెలుగు యువతే ఎంపికయింది. గీతికా కొడాలి అనే అమ్మాయి జట్టుకు నాయకత్వం వహిస్తోంది. ఇక జట్టుకు ఎంపికైన ఇతర అమ్మాయిల్లో లాస్య ముళ్లపూడి, భూమిక భద్రిరాజు, కస్తూరి వేదాంతం, సాయతన్మయి ఇయ్యుని ఉన్నారు. అమెరికా మహిళాక్రికెట్‌లో తెలుగు అమ్మాయిలు సత్తా చాటడంపై హర్షం వ్యక్తం అవుతోంది. 2023 జనవరి 14నుంచి 29వ రకకూ టి20 ప్రపంచకప్ జరుగుతోంది. నిజానికి 2021 లోనే ఈ టోర్నీ జరగాలి. కరోనా కారణంగా జాప్యం జరిగింది. ఈ టోర్నీలో మొత్తం16దేశాలు ఆడుతున్నాయి టీమిండియా టీమ్‌కు షెఫాలీవర్మ కెప్టెన్‌గా వస్తోంది. టీమిండియా మహిళాక్రికెట్‌లో షెఫాలీ ఉన్నప్పటికీ ఆమెకు 19 ఏళ్లు నిండకపోవడంతో అండర్19జట్టుకు నాయకత్వం వహించే ఛాన్స్ దక్కింది. ఇక ఐసిసి తొలి అండర్19 వుమన్ టి20 ప్రపంచకప్ వచ్చే ఏడాదిజనవరి14నుంచి 29వరకూ జరుగుతుంది. జనవరి 27న జరిగే సెమీఫైనల్స్‌కు జేబీమార్క్స్ ఓవల్‌స్టేడియం ఆతిథ్యం ఇస్తుంది. ఆ తర్వాత జనవరి 29న జరిగే ఫైనల్‌మ్యాచ్‌కూడా ఇదే స్టేడియంలో జరుగుతుంది.

## తొలిటెస్ట్‌లో కవ్వించి ఔట్‌చేసిన సిరాజ్

**ఛత్తోగ్రామ్:** బంగ్లాదేశ్‌తోజరుగుతున్న తొలి టెస్టులో భారత బౌలర్లు సత్తా చాటుతున్నారు. తొలి బంతికే వికెట్‌తీసిన మహ్మద్‌సిరాజ్ భారత్‌శిబిరంలో హర్షం రేకెత్తించాడు. కాసేపటికే యాసిర్ ఆలీని ఉమేస్‌యాదవ్ ఔట్‌చేయడంతో బంగ్లాదేశ్ ఐదుపరుగులకే రెండు వికెట్లు కోల్పోయింది. భారత బౌలర్లపై ఎదురుదాడికి దిగిన లిట్టన్‌దాస్ ఉమేశ్ బౌలింగ్‌లో హ్యాట్రిక్‌ఫోర్లు బాదాడు. టీబ్రేక్ సమయానికి బంగ్లా రెండు వికెట్ల నష్టానికి 37 పరుగులుచేసింది.



లిట్టన్‌దాస్, జాకీర్ హసన్‌క్రీజ్‌లో నిలదొక్కుకున్నట్లుగా కనిపించారు. కానీ టీబ్రేక్‌ముగిసాక నాలుగో ఓవర్‌లో లిట్టన్‌దాస్‌ను సిరాజ్ బౌల్డ్‌చేసాడు. కానీ అంతకుముందు లిట్టన్‌ను సిరాజ్ ఏదో అన్నాడు. సిరాజ్ విసిరిన బంతిని లిట్టన్ ఆడలేకపోవడంతో బౌలర్ ఆతడితో ఏదో అన్నాడు. దీనికి సంబంధించి లిట్టన్‌దాస్ నువ్వుచెప్పేది నాకు వినిపించడంలేదంటూ సైగచేసాడు.

తర్వాత బంతికే లిట్టన్‌ను బౌల్డ్‌చేసిన సిరాజ్ పెవియలిన్‌కు చేర్చాడు. వెంటనే సిరాజ్‌తోపాటు ఫస్ట్‌స్లిప్‌లో ఉన్నా విరాట్‌కోహ్లీ సంబరాలుచేసుకున్నారు. లిట్టన్‌దాస్ ఔట్ కావడంతో స్టేడియంలోని ప్రేక్షకులు సైలెంట్ అయిపోవడంతో ఏం వినిపించడంలేదంటూ కోహ్లి సైగచేసాడు. సిరాజ్‌కూడా మాజీ కెప్టెన్‌ను అనుకరించాడు. లిట్టన్‌దాస్‌ను ఔట్‌చేసిన కాసేపటికే జాకీర్ హసన్‌ను సైతం సిరాజ్ పెవిలియన్‌కు పంపించాడు. డ్రింక్స్‌బ్రేక్‌తర్వాత రెండో బంతికే బంగ్లా కెప్టెన్ షకీబ్ అల్‌హసన్‌ను కుల్దీప్ యాదవ్ ఔట్‌చేసాడు. స్లిప్‌లో ఉన్న విరాట్‌కు క్యాచ్ ఇచ్చిన షకీబ్ పెవిలియన్‌చేరాడు. దీంతో బంగ్లాదేశ్ 75 పరుగులకే ఐదు వికెట్లు నష్టపోయింది.

## మరోసారి టెస్లా షేర్లు విక్రయించిన మస్క్

**వాషింగ్టన్, డిసెంబరు 15:** ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మరోసారి భారీ ఎత్తున టెస్లా షేర్లను విక్రయించారు. అమెరికా స్టాక్ మార్కెట్ నియంత్రణా సంస్థ యుఎస్ సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ కమిషన్ వివరాల ప్రకారం మస్క్ 22 మిలియన్ల షేర్లను విక్రయించారు. వీటి విలువ 3.58 బిలియన్ డాలర్లు. సోమ, మంగళ, బుధ వారాల్లో ఆయన వీటిని అమ్మకానికి ఉంచారు. తాజా విక్రయానికి కారణం ఏంటనేది మాత్రం మస్క్ వెల్లడించలేదు. ఈ యేడాది ఏప్రిల్‌లో ఆయన 44 బిలియన్ డాలర్లకు ట్విటర్‌ను సొంతం చేసుకున్న విషయం విదితమే. అప్పటి నుంచి 23 బిలియన్ డాలర్లు విలువ చేసే టెస్లా షేర్లను విక్రయించారు. ఈ యేడాది మొత్తం చూస్తే 40 బిలియన్ డాలర్లు విలువైన షేర్లను అమ్మారు. అయినప్పటికీ ఆ సంస్థలో ఇప్పటికీ 13.4 శాతం వాటాతో మస్క్ అతిపెద్ద వాటాదారుగా ఉన్నట్లు ప్రముఖ ఆర్థిక సంస్థ రిఫినిటివ్ వెల్లడించింది. టెస్లా విద్యుత్తు కార్లతో పాటు బ్యాటరీలు, సౌర ఫలకలు తయారీ వ్యాపారంలో ఉంది. ట్విట్టర్‌ను కొనుగోలు చేయబోతున్నానని ఏప్రిల్‌లో మస్క్ ప్రకటించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఈ కంపెనీ స్టాక్ విలువ సగానికి పైగా పడిపోయింది. దీంతో మస్క్ సంపద కూడా అదే సాయిలో కలిగిపోతూ వచ్చింది. ఫోర్బ్స్ రియల్ టైం బిలియనీర్స్ సూచీలో ప్రస్తుతం ఆయన 174 బిలియన్ డాలర్లతో ద్వితీయ స్థానంలో కొనసాగుతున్నారు. ఫ్రాన్స్‌కు చెందిన బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఇటీవలే మస్క్‌ను అధిగమించి అగ్రస్థానానికి చేరారు. మస్క్ ట్విట్టర్‌ను కొనుగోలు చేసిన విధానం చాలా గందరగోళంగా సాగిన విషయం విదితమే. దానికి కావాల్సిన నిధుల్లో కొంత భాగాన్ని ఆయన సొంతంగా సమకూర్చుకోవడం కూడా టెస్లా షేర్ల విక్రయానికి ఒక కారణమని నిపుణులు చెబుతున్నారు. పైగా ట్విట్టర్‌ను కొనుగోలుచేసినప్పటి నుంచి ఆయన తన సమయంలో ఎక్కువ భాగాన్ని దాని కోసమే వెచ్చిస్తున్నారన్న ఆందోళన వాటా దారుల్లో నెలకొంది.




## 6 రాష్ట్రాల్లో పెట్రోల్ ధరలెక్కువ: కేంద్రం

న్యూఢిల్లీ, డిసెంబరు 15: దేశంలో బిజెపియేతర పార్టీలు పాలిస్తున్న ఆరు రాష్ట్రాల్లో పెట్రో ఉత్పత్తులపై వ్యాట్ తగ్గిం చలేదని కేంద్రం తెలిపింది. దీంతో ఆయా రాష్ట్రాల్లో పెట్రోల్, డీజిల్ ధర లు అధికంగా ఉన్నాయని పేర్కొంది. పశ్చిమ బెంగాల్, తమిళ నాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేరళ, ఝార్ఖండ్‌లో వ్యాట్ తగ్గించలేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ గురువారం లోక్‌సభలో వెల్లడించారు. కేంద్ర ప్రభు త్వం పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించినట్లు హర్దీప్ సింగ్ గుర్తుచేశారు. దీనికి కొనసాగింపుగా కొన్ని రాష్ట్రాలు ప్రజ లపై భారం తగ్గించడం కోసం వ్యాట్ కూడా తగ్గించాయని తెలిపారు. లోక్‌సభలో మంత్రి ఈ ప్రకటన చేస్తుండగా ప్రతిపక్ష పార్టీల సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం చౌకగా పెట్రోల్ లభిస్తున్న దేశాల జాబితాలో భారత్ ఒకటని మంత్రి తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు భారీగా పెరగడం వల్ల దేశీయ ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు రూ.27,276 కోట్ల నష్టాన్ని చవిచూసి నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో తమ తమ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాట్‌ను తగ్గించేందుకు ఒప్పించాలని ప్రతిపక్ష పార్టీల లోక్‌సభ సభ్యులను హార్దీప్ సింగ్ కోరారు. భారత చమురు అవసరాల్లో 85శాతానికిపైగా దిగుమతి చేసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లోని ధరలకు అనుగుణంగానే దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు ఉంటాయని పేర్కొన్నారు. అలాగే వినియోగదారులకు విక్రయించే ధరలో చమురు కొనుగోలు ఖర్చు, మారకపు రేటు, రవాణా వ్యయం, రిఫైనరీ మార్జిన్, డీలర్ కమిషన్, కేంద్ర ప్రభుత్వ పన్నులు, రాష్ట్ర ప్రభుత్వ వ్యాట్ వంటివన్నీ భాగమై ఉంటాయన్నారు. 2020 నవంబరు నుంచి 2022 నవంబరు మధ్య భారత్ కొనుగోలు చేసిన చమురు ధర సగటున 102 శాతం పెరిగినట్లు హార్దీప్ సింగ్ తెలిపారు. అదే సమయంలో దేశీయంగా పెట్రోల్ రిటైల్ ధర 18.95 శాతం, డీజిల్ ధర 26.5 శాతం మాత్రమే పెరి గిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ యేడాది ఏప్రిల్ 6 నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ సంస్థలు పెట్రోల్, డీజిల్ ధరల్ని సవరించలేదని హార్దీప్ సింగ్ లోక్‌సభకు తెలిపారు. ఫలితంగా ఈ ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో కంపెనీలు రూ.27,276 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు వెల్లడించారు. అంతర్జాతీయంగా పెరుగుతున్న చమురు ధరల ప్రభావం సామాన్యులపై ఉండొద్దనే కేంద్ర ప్రభుత్వం రెండు సార్లు ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించిందని అన్నారు.



## దిగివస్తున్న వంట నూనె ధరలు!

**ముంబై, డిసెంబరు 15:** ఈ మధ్యకాలంలో ఆయిల్ ధరలు కాస్త తగ్గాయి. సోయాబీన్, వేరుశెనగ, ముడి పామాయిల్, శుద్ధి చేసిన నూనె, నూనె గింజల ధరలు ఢిల్లీ మార్కెట్లో పెరిగాయి. దేశీయ నూనెల కంటే దిగుమతి చేసుకున్న నూనెల ధర తక్కువగా ఉంటుంది. క్రషింగ్, ఇతర ఖర్చుల కారణంగా దేశీయంగా చమురు ధర ఎక్కువగా ఉందని నిపుణులు చెబుతున్నారు. విదేశీ మార్కెట్లయిన మలేషియా ఎక్ఛేంజ్ ఒకటిన్నర శాతం పెరిగింది. చికాగో ఎక్ఛేంజ్ ప్రస్తుతం 0.75శాతం తగ్గింది. అయితే నవంబరు నెలలో దేశీయ నూనెలు, నూనెగింజలు మార్కెట్లోకి వచ్చాయి. ప్రభుత్వం కూడా ఎక్కువగా ఎడిబుల్ ఆయిల్‌ను దిగుమతిచేస్తోందని దీంతో ధరలు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. దిగుమతి చేసుకున్న సన్‌ఫ్లవర్, సోయాబీన్ రిఫైన్డ్ ఆయిల్ హోల్‌సేల్ ధర లీటరుకు దాదాపు రూ.110కి లభిస్తుందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇతర ఖర్చుల తర్వాత, ఈ రెండు నూనెల రిటైల్ విక్రయ ధర లీటరు రూ.130-135 మించదు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం చర్యలు తీసుకుంటే ధరలు తగ్గే అవకాశం ఉంది. దేశంలో అవసరాలను తీర్చేందుకు 60శాతం వరకు ముడి నూనెను దిగుమతి చేసుకుంటున్నాం.



## పదేళ్లలో 17 బిలియన్ డాలర్లకు టర్నోవర్!

**ముంబై, డిసెంబర్ 15:** దేశీయ వజ్రాల పరిశ్రమ 2030 నాటికి 17 బిలియర్ డాలర్లకు చేర వచ్చని అంచనాలు ఉన్నా యని డైమండ్ మైనింగ్ దిగ్గజం డీబీర్స్ ఇండియా మార్కెటింగ్ డైరెక్టర్ తొరాంజ్ మోహతా తెలిపారు. ప్రస్తుతం ఇది 7 బిలియన్ డాలర్ల స్థాయిలో ఉందని వివరించారు. అమెరికా, చైనా తర్వాత మూడో అతిపెద్ద మార్కెట్‌గా ఉన్న భారత్ ఇప్పుడిప్పుడే గణనీయంగా వృద్ధి చెందుతోం దని ఆమె తెలి పారు. మెచ్యూరిటీ ని బట్టి చూస్తే జపాన్ పూర్తిస్థాయిని దాటేసింది. అమెరికా ప్రస్తుతం దగ్గర్లో ఉంది. చైనా వృద్ధి దశలోనూ, భారత్ వర్ధమాన స్థాయిలోనూ ఉంది అని మెహతా వివరించారు. మధ్యప్రాచ్యం, యూరప్ మొద లైన ప్రాంతాల మార్కెట్ వాటా సుమారు చెరో 7శాతం స్థాయి లో ఉన్నాయని పేర్కొన్నారు. సూరత్‌లోని డీబీర్స్ అధునాతన ఇన్‌స్టి ట్యూట్ ఆఫ్ డైమండ్స్ సందర్శన సందర్భంగా ఆమె ఈ విషయాలు తెలి పారు. భారత ఎకా నమీ వేగంగా వృద్ధి చెందు తోంది. మధ్యతరగతి జనాభా పెరగనుంది. డైమండ్స్ కొను గోలుచేసే సంపన్న వర్గాల సంఖ్య మరింత ఎక్కువగా 25 శాతం మేర పెరగవచ్చని అంచనా. అలాగేవయస్సు రీత్యా చూస్తే కూడా వజ్రాలవైపు మొగ్గు చూపే యువత సంఖ్య కూడా పెరుగుతోంది. ఇవన్నీ కూడా రాబోయే దశాబ్దకాలంలో దేశీయంగా పరి శ్రమ వృద్ధికి తోడ్పడనున్నాయి అని మెహతా వివరించారు. ఫరెవర్ మార్క్ అనే తమ బ్రాండ్ విషయానికొస్తే అమ్మకాల పరంగా భారత్‌అతిపెద్ద మార్కెట్‌గా ఉంటోందని ఆమె అన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, డిసెంబరు 15:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురు వారం భారీగా క్షీణించాయి. అమెరికాలో వడ్డీరేట్ల పెంపు, అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు దేశీయ మార్కెట్లను దిగజార్చాయి. అయితే ఉదయం సెన్సెక్స్ 62,530.07 పాయింట్ల వద్ద లాభాలతో ప్రారంభమై చివరికి 878.88 పాయిట్లు క్షీణించి 61,799.03 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 18,614.40 పాయింట్ల వద్ద ప్రారంభమై చివరికి 245.40 పాయింట్లు నష్టపోయి 18,414.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.72 వద్ద నిలిచింది. సన్‌ఫార్మా, ఎన్‌టిపిసి మాత్రమే లాభాల్లో ముగిసాయి. టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి, ఐటిసి, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టాటా స్టీల్, టిసిఎస్, నెస్లే ఇండియా, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు క్షీణించాయి. వరుసగా నాలుగు సమావేశాల్లో 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీరేట్లు పెంచిన అమెరికా ఫెడరల్ రిజర్వ్ తాజాగా మరో అరశాతం మేర పెంచింది. ద్రవ్యోల్బణం 7.1శాతానికి పరిమితం కావడంతో కీలక రేట్లపెంపులో వేగాన్ని తగ్గించింది. అయితే 2023 ఆఖరుకు మరో 0.75శాతం వడ్డీ పెంపు ఉండొచ్చన్న ఫెడ్ సంకేతాలు మార్కెట్లను కలవరపర్చాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.